RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

12 నవంబర్ 2024 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:138

## ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందిపెట్టే వారిపై ఎస్మా : రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఇబ్బందిపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.అటువంటి వ్యాపారులపై అవసరమైతే ఎస్సెన్సియల్ సర్వీసెస్ మెయింటెనెన్స్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు దృష్టికి రావటంతో స్పందించిన ముఖ్యమంత్రి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు.

రైతులు పండించిన పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో మోసాలకు పాల్పడటం, రైతులను గందరగోళానికి గురి చేయటం, రైతులను వేధించటం లాంటి సంఘటనలపై కఠినంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

రాష్ట్రమంతటా ధాన్యం కొనుగోళ్లు సాఫీగా జరిగేలా అన్ని జిల్లాల కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా ఇబ్బందులుంటే వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించారు.

## మౌలానా అబుల్ కలాం సేవలు మారువలేనివి.. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్.



ప్రముఖ స్వతంత్ర సమర యోధులు బహుముఖ ప్రజ్ఞా శాలి, కవి దేశానికి తొలి విద్యా శాఖ మంత్రిగా పని చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు ఈ దేశం ఎన్నటికి మరిచిపోదని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఒక ప్రకటన లో తెలిపారు. మౌలానా ఆజాద్ గారి జయంతి సందర్భంగా ఆయన నివాళులు అర్పిస్తూ ఒక ప్రకటన చేశారు. మౌలానా జయంతి సందర్భంగా దేశంవిద్య దినోత్సవం గా జరుపుకోవడంగొప్ప విషయం అన్నారు.

### గత ప్రభుత్వంలో పని తక్కువ... పబ్లిసిటీ ఎక్కువ: మంత్రి నారా లోకేశ్

గత ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలు తీసుకుందని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో పని తక్కువ... పబ్లిసిటీ ఎక్కువ అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ తో పాటు రూ.6,500 కోట్ల బకాయిలు పెండింగ్ లో పెట్టారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తగ్గారని నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేస్తామని చెప్పారు. కేజీ టు పీజీ విద్యా విధానంతో ఏపీ విద్యా రంగాన్ని కొత్త పుంతలు తొక్కిస్తామని అన్నారు. ఐదేళ్లలో ఏపీ విద్యా వ్యవస్థను నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతామని వివరించారు.

## కాలుష్య నియంత్రణపై త్వరలోనే సమగ్రమైన విధానం ప్రకటిస్తాం : రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి కాపాడే ప్రయత్నాల్లో భాగంగా కాలుష్య నియంత్రణపై త్వరలోనే సమగ్రమైన విధానం ప్రకటిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. కాలుష్య నియంత్రణలో భాగంగా ఓఆర్ఆర్ పరిధిలో కొత్తగా 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెట్టనున్నట్టు తెలిపారు.

నగరంలోని రవాణా శాఖ కమిషనర్ కార్యాలయానికి వచ్చిన తొలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కొత్తగా ఎంపికైన అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్లకు(ఏఎంవిఐ) నియామక పత్రాలను అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.




ఈ సందర్భంగా గడిచిన పది నెలల్లో ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలను విడమరిచి చెప్పారు.

నగరంలో కాలుష్యం తగ్గించడం, మూసీ పునరుజ్జీవం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్ ఆటోలను అందుబాటులోకి తీసుకురానున్నాం.

రవాణా శాఖలో లైసెన్స్, రిజిస్ట్రేషన్ వంటి సేవలు అందించడంలో ప్రజలతో గౌరవప్రదంగా వ్యవహరించాలి.

తెలంగాణలో గడిచిన పదేళ్లలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఒక్కో చిక్కుముడి విప్పుతూ పది నెలల్లో 50 వేల వరకు ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాం.

ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించిన సమయంలో తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూసిన సందర్భం తనకు అత్యంత సంతృప్తిని కలిగించిన సందర్భం.



ఇప్పుడు ఉద్యోగాలకు ఎంపికైన యువతీ యువకులు గ్రామాల్లో విద్యార్థులు, నిరుద్యోగులతో మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేలా ప్రోత్సహించాలి.

గంజాయి, డ్రగ్స్ రాష్ట్రంలోకి రాకుండా ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది. గృహ ప్రవేశాల్లాంటి శుభ సందర్భాల్లో మత్తు పదార్థాలు తీసుకుని బుకాయించే సంస్కృతి రానీయొద్దు.

10 నెలల్లో 18 వేల కోట్ల రూపాయలతో 22 లక్షలకు పైగా రైతులకు రుణమాఫీ చేశాం.

బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం వల్ల 1.05 లక్షల మంది మహిళలు ప్రయోజనం పొందారు. నష్టాల్లో కూరుకుపోయిన ఆర్టీసీ ఇప్పుడు లాభాల బాటలో పయనిస్తోంది.

200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకుంటున్న 49.90 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చాం.

ఆడబిడ్డలకు రూ. 500 కే వంటగ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం.

రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందుకోగలుగుతున్నారు.

ఎన్ని అడ్డంకులు సృష్టించినా 563 పోస్టులకు గ్రూప్ I పరీక్షలు నిర్వహించాం.

తెలంగాణ పునర్నిర్మాణంలో భాగంగా ఇలాంటివెన్నో చేశామని ముఖ్యమంత్రివివరించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు రవాణా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అక్రమాలకు అడ్డాగా.. అన్నారం ఇసుక ర్యాంప్ .

**టి జి పి సి బి, ఈ సి ఇతర అనుమతులు గడువు(19.09.2024) ముగిసినా కానరాని అధికారులు.**

**సమ్మక్క సారక్క ట్రైబల్ ఇసుక క్వారీ పరస్పర సహకారం సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో అక్రమాలు గోదారమ్మ గుండెల్లో జెసిబి మిషినర్లతో చీలికలు .**

**ఎన్ జి టి నిబంధనలను ఉల్లంగిస్తున్నా.. పట్టించుకోని అధికారులు .**

**అన్నారం ఇసుక ర్యాంప్ స్టాక్ యార్డ్ కు తరలించిన ఇసుకను తక్షణమే సీజ్ చెయ్యాలని .**

**మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి కి వినతిపత్రం అందజేసిన - ఆదివాసీ సేన .**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, నవంబర్ 11 (ప్రజాబలం):ు-మణుగూరు మండలం, అన్నారం గ్రామంలో సహకార సంఘం వారు అక్రమంగా అనేక విధాలుగా చట్టాలను ఉల్లంఘిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టి జి పి సి బి) ఇచ్చిన ఈ సి ఇతర అనుమతులు తేది.(19.09.2024) తో ముగిసినప్పటికి నిబంధనలకు విరుద్దంగా అక్రమంగా గోదావరి నదిలో పెద్ద జె సి బి లు, లారిల సహాయంతో ఇసుకను ఒడ్డుకు తరలిస్తున్నారు. వాస్తవంగా ఈసీ నిబంధనలు, ఎన్ జి టి నిబంధనలను ప్రకారం నదిలో నుండి ఇసుకను ఎటువంటి భారి యంత్రాలను వాడకుండా ట్రాక్టర్ల ద్వారా మనుషులతో లోడ్ చేపించి ఒడ్డుకు చేర్చవలెను, కాని వారు అవేమి పట్టించుకోకుండా నిబందనలకు విరుద్దంగా వ్యవహరిస్తూ చట్టాలను, ఇతర నియమ నిబందనలను ఉల్లగిస్తున్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టి జి పి సి బి) ఇచ్చిన ఈ సి, ఇతర అనుమతుల ప్రకారం వారు కేవలం పగలు మాత్రమె ఇసుకను ఎటువంటి భారి యంత్రాలను వాడకుండా ట్రాక్టర్ల ద్వారా మనుషులతో లోడ్ చేపించి ఒడ్డుకు చేర్చవలెను. కాని నిబంధనలను ఉల్లంగిస్తూ రాత్రి సమయంలో పెద్ద జె సి బి లు, లారిలతో ఇసుకను ఒడ్డుకు తరలిస్తున్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టి జి పి సి బి) ఇచ్చిన ఈసీ, ఇతర అనుమతులు తేది.(19.09.2024) తో ముగిసినప్పటికి, అక్రమంగా ఎన్ జి టి, టి ఎస్ పి సి బి నిబందనలను ఉల్లంఘించి అనుమతులు లేకుండా అక్రమంగా భారి యంత్రాలతో తవ్వకాలను జరుపుతున్న అన్నారం ఇసుక ర్యాంప్ లో తక్షణమే ఇసుక తవ్వకాలను నిలిపివేసే విదంగా ఆదేశాలను జారి చేస్తూ, ఇట్టి అన్నారం ఇసుక ర్యాంప్ స్టాక్ యార్డ్ కు తరలించిన ఇసుకను తక్షణమే సీజ్ చేసి, ఈ యొక్క అన్నారం ఇసుక క్వారికి ఎటువంటి ఎక్స్టెన్షన్ అనుమతులు మంజూరు చేయకుండా తగిన చర్యలను తీసుకొనగలరని మణుగూరు ఆదివాసీ సేన డిమాండ్ చేస్తూ.. స్థానిక ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసీ సేన మండల అధ్యక్షుడు సోడె రవి కుమార్ దొర, ఇర్ప రవి కుమార్ దొర, గనిబోయిన ముత్తయ్య, పూనెం నాగరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాబలం

12 నవంబర్ 2024 మంగళవారం

# స్వార్థమే పరమార్థం... కుటుంబ వ్యవస్థ అస్తవ్యస్తం

కుటుంబం అనగా ఒకే గృహంలో నివసించే కొంత మంది మానవుల సమూహం. వీరు సాధారణంగా పుట్టుకతో లేదా వివాహముతో సంబంధమున్నవారు. సమాజంలో వివిధ మతపరమైన వివాహ చట్టాలు కుటుంబ వ్యవస్థను గుర్తించాయి. “రక్త సంబంధము, సహచరత్వము, ఒకే నివాసం అంశాల విషయంలో కుటుంబ నైతిక, సామాజిక సూత్రాలు కుటుంబ సమైక్యత, సంఘటితం గురించి ప్రజలందరికీ అవగాహన కలిగించడం, జాతీయ అంతర్జా తీయ స్థాయిలో సుస్థిర కుటుంబాలకు దోహదం చేయడం, నైపుణ్యాన్నీ, అనుభవాలను, సామాజిక విలువలను పరస్పరం పంచుకుంటూ కుటుంబ సమస్యల విషయంలో సరైన సమాచారాన్ని, సహకారాన్ని అందించడం, కుటుంబాలలో నెలకొన్న విభేదాలను తొలగించి ఆయా కుటుంబాలలో సుఖశాంతులు నెలకొల్పడం వంటి లక్ష్యాలతో నవంబర్ 12ను జాతీయ కుటుంబ సౌహార్ద్ర దినోత్సవంగా జరుపు కుంటారు. భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు, నాగరికత పురోగతికి మూలమైనది ఉమ్మడి కుటుంబ వ్యవస్థ. నాగరికత విస్తరణకు పూర్వమే మనదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉందని వివిధ గ్రంథాలలో పొందు పరచబడి ఉంది. నాగరి ప్రపంచంలోనూ మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ మూడుపువ్వులు ఆరు కాయలుగా వర్థిల్లింది. ప్రాచీన కాలం నుండి ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదలతో తూల తూగాయ నడంలో సందేహం లేదు. ఒక కుటుంబంలో తాత మొదలు వారి పిల్లలు వారి పిల్లలు ఇలా మూడు నుంచి నాలుగు తరాలు ఉమ్మడి అనే గొడుగు కింద ఒదిగి పోయేవి. ఇంటి లోని పెద్దకు అందరూ గౌరవం ఇవ్వాల్సిందే. ఆయన మాటే వేదవాక్కు. అందరిదీ ఉమ్మడి వ్యవసాయమే. సమష్టి సంపదనే, సమష్టి భోజనాలే ఉండే వంటే ఆత్మీయత అనురాగం, ఉట్టి పడేలా చేసేవి. తల్లిదండ్రులు, అత్త మామలు, అక్క చెల్లెళు, అన్నదమ్ములు, బావా మరదళ్లు, బంధు మిత్రులు, తాతలు, బామ్మలు, మనవలు, మనవ రాండ్రతో కళకళలాడే ఉమ్మడి కుటుంబాలు సిరి సంపదల నిలయాలు. పిల్లలు చిన్న వయస్సులో ఉన్నపుడు తల్లిదండ్రుల చెంతనే ఉంటారు. వారు పెద్దవారై పెళ్ళిళ్ళు అయిపోతే ఎవరి కుటుంబాలు వారివే. అంటే ఒక కుటుంబం నుంచి మరిన్ని కుటుంబాలు ఉదయిస్తాయి. ఒక కుటుంబం మరెన్ని కుటుంబాలను సృష్టించినప్పటికీ వంశవృక్షపు వేళ్ల మూలాలు మాత్రం మొదటి కుటుంబంను అల్లుకునే ఉంటాయి. అందుకే సంవత్సరంలో ఒక రోజైనా అందరూ కలుసు కోవాలని సరదాగా గడపాలని కోరుకోవడం అత్యంత సహజం. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుక రించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. విదేశీ పాలకుల పాలనలో ఉమ్మడి కుటుంబాలుగా చెలామణి అయిన ఎన్నో కుటుంబాలు నవనాగరిక ప్రపంచంలో విచ్ఛిన్న మయ్యాయి. ఆధునికత పెరగడం, నాగరికత పురోభివృద్ధి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వెరసి ఉమ్మడి వ్యవస్థ మీదా తీవ్ర ప్రభావాన్ని చూపింది. నవ నాగరిక ప్రపంచంలో రెండు కుటుంబాలు కాదు కదా రెండు మనసులు కూడా కలసి జీవించ లేని పరిస్థితి నెలకొంది. ఆధునిక యుగంలో ఒకే ఇంట్లో ఉన్నప్పటికీ ఒకరినొకరు పలుకరించుకునే సమయం చిక్కని కుటుంబాలు ఎన్నో. కేవలం ఫోన్ లోనో, మొబైల్ లోనో యోగ క్షేమాలు కనుక్కునే కుటుంబాలు కూడా లేకపోలేదు. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాలకు మనదేశం పుట్టి ల్లు. ఇప్పుడు ఆ సంస్కృతి భూతద్దం పెట్టి వెతికినా దొరకదంటే అతిశయోక్తి కాదు. అనేక కుటుం బాలు వ్యక్తిగత కారణాలతో విచ్ఛిన్నం కావడం మనం రోజూ చూస్తూ ఉన్నదే. అయినప్పటికీ మన దేశంలో అనేక కుటుంబాల మధ్య కనిపించే అన్యోన్యతా భావం మరే దేశంలోనూ కనిపించదు. డబ్బు సంపాదన కోసం కనీసం భార్యభర్తలు కూడా ఒక చోట కూర్చుని ఒకరినొకరు పలక రించుకునే సమయం చిక్కడం లేదంటే కుటుంబాలు ఎంతగా విచ్ఛిన్న మయ్యాయో అర్థం చేసు కోవచ్చు. ఉమ్మడి కుటుంబాలలో కలిసి మెలిసి మనగలిగే మనస్తత్వాలు లోపించి పెళ్లయిన మరు నాడే వేరు కాపురాలు పెట్టుకుని జంటలుగా ఒంటరై పోతున్నారు. దీంతో సలహాలిచ్చే పెద్ద దిక్కులు లేకపోవడం, ఆపదలో ఆదుకునే ఆత్మీ యులు దూరం కావడం, కనీసం మనసు లోని బాధలను పంచుకునే బంధువులు కరువవ్వడం నేటి సమాజంలో మనకు నిత్యం కనిపించే దృశ్యం. కుటుంబ దౌర్జన్యం చట్టం 498-ఎను దుర్వినియోగం చేయడం ద్వారా కొందరు భార్యలు, భర్తలతో పాటు వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులపై తప్పుడు కేసులు బనాయించి వారిని వేధింపులకు గురి చేస్తున్నారు. బోగస్ వరకట్న కేసులు బనాయించడం ద్వారా దేశవ్యాప్తంగా 57 వేల మంది పురుషులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పురుషులు వివాహం చేసుకోవడానికి వెనుకంజ వేసే పరిస్థితి వస్తుంది. భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న విభేదాలు న్యాయస్థానం వెలుపలనే పరిష్కరించు కోవడం సముచితంగా ఉంటుందని నవంబరు 12 ను జాతీయ కుటుంబ సౌహార్ద్ర దినోత్సవంగా జరుపు కోవాలని నిర్ణయించారు.

# సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము

## కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్



**ప్రజాబలం కొల్చారం మండలం )కొల్చారం ప్రతినిధి** మెదక్ జిల్లా కుల్చారం మండల కేంద్రంలో రైతు గర్జన ధర్నాలో మాజీ మంత్రి హరీష్ రావు గారు స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లు సి ఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ గౌడ్ తెలిపారు

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం లో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర స్వపరిపాలన లో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఎంత మందికి కల్పించారని ప్రశ్నించారు. నిధులు నీళ్లు నియమాకాలపై మొదలైన ఉద్యమాన్ని తన స్వప్రయోజనాల కోసం అమాయకమైన తెలంగాణ ప్రజలను ఉద్యమం లో ఉసిగొల్పి వారి బలిదానాలపై పునాదులు వేసుకొని 9 ఏళ్ళు రాజ్యమేలిన మీరు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని ఆరోపించారు. ఏనాడు నిధుల, నిరుద్యోగుల తెలంగాణ పునర్నిర్మాణం కోసం గాని ఆలోచించకుండా తన కుటుంబ భోగభాగ్యాల కోసం పదవుల కోసం ఆరాటపడ్డ చరిత్ర మీ బీఆర్ఎస్ చరిత్ర మీరా మా ప్రభుత్వం పై బురద చల్లేది.

తెలంగాణ తల్లి సోనియమ్మ తెలంగాణ ఇవ్వకుంటే ఈరోజు ఇప్పటివరకు అనుభవించిన మీ పదవులు గాని హోదాలు గాని ఆస్తులు గాని ఎక్కడివని నేను ప్రశ్నిస్తున్నా. ఖబర్దార్ హరీష్ రావు జిల్లా ఇంచార్జి మంత్రి గా ఉండి నర్సాపూర్ అసెంబ్లీ కి ఒరగా బెట్టిందేమిలేదని విమర్శించారు. నీ ముసలి కన్నీరుకి ఏ రైతు గాని ఏ నిరుద్యోగు గాని ఏ తెలంగాణ మేధావులు కానీ తెలంగాణ అభిమానులు కానీ ఎప్పుడూ కూడా నమ్మరని తెలిపారు.

బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మీ కేసీఆర్ నాయకత్వాన్ని నమ్ముకుని మిమ్మల్ని గెలిపించిన తొమ్మిదేళ్ల అధికారమిచ్చిన ప్రజలకు మీరు ఏం చేసావని మేము అడుగుతున్నాం.

ఇదే కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో చిన్న ఘనపుర్ ఆయకట్టు కు 100 కోట్లు వెచ్చించి తెలంగాణ లోనే ప్రసిద్ధిగాంచిన ఏడుపాయల వనదుర్గా మాతకు వంద కోట్ల నిధులు ఇస్తామని చెప్పిన అ వంద కోట్ల రూపాయలు ఏమైయ్యాయని అడుగుతూన్నాం. అట్టి నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారో చెప్పవలసిందిగా కోరుతున్నాం.

మీరు కొల్చారం వచ్చి ఉన్నయి లేనట్లు లేనిది ఉన్నట్లు ఎన్నో కట్టు కథలు అల్లి ప్రజలను మభ్యపెట్టడానికి ఎన్నో మాయమాటలు చెప్పి మీ కార్యక్రమాన్ని కొనసాగించారు.

ఒకటి మాత్రం గుర్తు పెట్టుకో ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ మంత్రి హోదాలో కొల్చారం మండలంలో తెలంగాణ ఉద్యమం సమయంలో ఎక్కడికక్కడ పోలీసులను అడ్డు పెట్టి ఉద్యమ నాయకులను ఉద్యమం చేసే ప్రజలను ఉద్యోగులను అరెస్టు చేసి నిర్బంధం పెట్టి రచ్చబండ కార్యక్రమం నిర్వహించిన సంగతి మీకు గుర్తు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇదే సునీత లక్ష్మారెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ నుంచి మూడుసార్లు ఎమ్మెల్యే మంత్రి హోదాలో ఉండి. స్థానికంగా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఉద్యమ నాయకులను తాలూకా నాయకులను అందరినీ పక్కనపెట్టి మీ ప్రజల కోసమే అంటూ అభివృద్ధి కోసం మాయ మాటలు చెప్పి పార్టీ మారి టిఆర్ఎస్ పార్టీలో చేరి ఈరోజు ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకొని ఎమ్మెల్యే అయి ముందుగా ఉన్న ఉద్యమ నాయకులను విస్మరించడం ఎంత వరకు సబబని నేను మిమ్మల్ని అడుగుతున్నాను.

మలిదశ ఉద్యమంలో కొల్చారం మండలంలో ఎంతో మంది మేధావులు నాయకులు ఉద్యోగస్తులు ఉద్యమంలో పాల్గొన్నారు.

అలాంటి వ్యక్తులు మీ ఈరోజు చేపట్టిన రైతు దీక్షలో ధర్నాలు ఉన్నారని మిమ్ములను అడుగుతున్నా.

మీ 10 ఏళ్ల అధికారంలో ఉండి కొల్చారం మండలానికి ఒరగబెట్టిందేం లేదు ఒక డబుల్ బెడ్ రూమ్ ఇచ్చింది లేదు

ఒక దళితునికి దళిత బంద్ ఇచ్చింది లేదు

మండల కేంద్రానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి పరిచింది కూడా లేదు.

దయచేసి మీ కళ్ళబోతుల్ని మాటలు మాట్లాడడం మానేసుకొని..

కొల్చారం అభివృద్ధికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే గారికి సూచన చేయడం జరుగుతుంది.

అధికారంలో ఉన్న లేకున్నా ఒకే నినాదం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుంది. ఈరోజు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కొల్చారం మండలం పై ప్రత్యేక దృష్టిసారించి గడిచిన ఎనిమిది నెలల కాలంలో స్థానిక నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖ గారి ఆధ్వర్యంలో

రెండు కోట్ల రూపాయల వరకులను కూడా నిధులు తెచ్చి పలు గ్రామాల్లో అభివృద్ధికి సహకరించింది కాంగ్రెస్ పార్టీ..

కొంతమంది స్థానిక నాయకులు కనీసం వాళ్ళు గ్రామాల్లో వార్డ్ మెంబర్ స్థాయి కూడా గానులు ఈరోజు మా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై లేనిపోని ఆరోపణ చేయడం జరుగుతుంది. వారికి ఒకటే సూచన చేస్తున్న దమ్ము ధైర్యం ఉంటే మీరు మీ గ్రామాలలో మీ స్థానిక నాయకత్వాన్ని బలపరుచుకావాలని. ముఖ్యమంత్రి స్థాయిపై విమర్శలు చేసే నైతే మీకు లేదు.

లేనిపోని ఆరోపణ చేసి ఉన్నది లేనట్లు నేను ఉన్నట్టుంటే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని. గౌరవ ముఖ్యమంత్రి గారు గడిచిన 8 నెలల కాలంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరచి దిశగా ముందుకు సాగుతున్న తరుణంలో గ్యారెంటీ లపై ప్రజలకు అబద్దాలు చెప్పడం మీకు న్యాయం కాదని తెలియజేస్తూ.

గత తొమ్మిదేళ్ల అధికారంలో కాలంలోవుంది మీరు రెండుసార్లు రుణమాఫీని గద్దినెక్కారు డబుల్ బెడ్ రూమ్ అని గదే నెక్కారు. నర్సాపూర్ నియోజకవర్గంలో నైనా కొల్చారం మండలం లోనైనా ఎక్కడైనా డబుల్ డబుల్ బెడ్ రూమ్. ఇచ్చినట్టు మరొక రైతుకు 100% రుణమాఫీ చేసినట్టు నిరూపిస్తారా మీరు..

ఈరోజు స్థానిక ఎమ్మెల్యే గారికి ఒకటే సూచన చేయదలుచుకున్నాము గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా మంత్రి హోదాలో పనిచేసి ఈరోజు నిజమైన తెలంగాణ ఉద్యమ నాయకులను బొందపెట్టి వాళ్ళ సమాధులపై కుర్చీ వేసుకొని కూర్చుని ఈరోజు కొల్చారం మండల కాంగ్రెస్ కేంద్రంలో మీ మాయ మాటలు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై దుష్ప్రచారం చేస్తున్నారు దీన్ని నరసాపూర్ నియోజక ప్రజలకు గమనిస్తూనే ఉన్నారు ఎందుకంటే మీ రాజకీయ భవిష్యత్తు కాంగ్రెస్ పార్టీ అలాంటి కన్నతల్లి పార్టీని విమర్శిస్తున్నారు .అది మీ అనుభవానికే వదిలేస్తున్నాం..

అయినా సరే గౌరవ ముఖ్యమంత్రి గారు తెలంగాణ అభివృద్ధి విషయంలో అని ఇచ్చిన ఆరు గ్యారెంటీలను చిత్తశుద్ధితో ముందు పోతూ గడిచిన తొమ్మిది నెల కాలంలో కూడా ఇచ్చిన హారుగారంటీలో కూడా 99 శాతం అమలు చేసే దిశగా అమలుపరుస్తూ మునుముందు ఇచ్చిన ఆరు హామీలను సంపూర్ణంగా అమలు చేసిన సత్త తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకే ఉంది అని చాచి చెప్పేన ఏకైక వ్యక్తి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని తెలియజేస్తూ మీ మీ టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు చేయలేకపోతున్నామని మీ గుర్తు రాలేదా. ఇచ్చిన హామీలు కూడా తుంగలో తొక్కి ఏ ఒక్క హామీ కూడా పూస్తే నెరవేర్చకుండా తొమ్మిదిళ్లు అధికార దాహంలో వేలకోట్ల అప్పులు తెలంగాణపై రుద్ది మీ కుటుంబ ఆస్తులు కల్వకుంట్ల కుటుంబ ఆస్తులు పెంచుకొని మీ కుటుంబ ఆస్తులను కాపాడుకోవడానికి కొంతమంది పార్టీ మారి పార్టీలో గెలిచి ఈరోజు కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మానుకొని అభివృద్ధికి సహకరించి గౌరవ ముఖ్యమంత్రిపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎంతటి వారైనా వదలమని తెలంగాణ కాంగ్రెస్ వాదిగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా హెచ్చరిస్తున్న జై కాంగ్రెస్..

ఈ విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్ మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవన్న గారి శేఖర్ కొల్చారం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్. కొల్చారం గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీశైలం డాక్టర్ బాలరాజ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోగిపేట విట్టల్ గౌడ్ అట్లూరి అనిల్ కుమార్ వరిగంత మాజీ సర్పంచ్ శ్రీకాంత్ .స్వామి అప్పాజీపల్లి జీ గ్రామ శాఖ అధ్యక్షులు ఫహజ్. మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరిగే కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి....

## - నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి...





**ప్రజాబలం కొల్చారం మండలం నవంబర్ 11 ప్రతినిధి** మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి , రాంపూర్ కొనుగోలు కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏ సమస్య రాకుండా నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి , కొల్చారం తాసిల్దార్ తో కలిసి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తరలించి ధాన్యాన్ని ఆరబెట్టి, తేమ శాతం వచ్చేలా, కొనుగోలు కేంద్రాలకు రైతులు సహకరించాలని ఆయన అన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తరలించి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని చేసుకోవాలని నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్చారం తాసిల్దార్ గఫర్ మియా, ఆర్ఐ ప్రభాకర్ , సిఈఓ శివకుమార్, సిసి సబిత, యాదగిరి, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# - రాంపూర్ లో వరి ధాన్యం దయనీయంగా మారిన...

## - పట్టించుకోని పౌరసరఫరాల అధికారులు....



**ప్రజాబలం కొల్చారం మండలం నవంబర్ 11 ప్రతినిధి** మెదక్ జిల్లా కొల్చారం మండలంలో రాంపూర్ గ్రామంలో చాట్ల తవుడు పోసి కుక్కలకు కొట్లాట పెట్టిన చందంగా ఉంది అధికారుల తీరు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు దయనీయంగా మారింది. రాంపూర్ గ్రామంలో మొదటగా పౌరసరఫరాల శాఖ అధికారులు సహకార సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి అని నిర్ణయించి సిబ్బందికి ట్యాబ్లు, ట్రక్ షీట్లు ఇతర సామాగ్రి అందజేశారు. కొంత మంది రైతులు, రాజకీయ నాయకులు సహకార సంఘం సిబ్బంది అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేయడంతో గ్రామంలో ఐకెపి ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నాలుగు రోజుల క్రితం ఐకెపి ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. మూడు రోజుల క్రితం ఐకెపి గ్రామైఖ్య సంఘం సభ్యులు గ్రామానికి చెందిన రైతుల వద్ద ధాన్యం తూకం వేశారు. కాగా సోమవారం సహకార సంఘం ఆధ్వర్యంలో మరో కాంట ఏర్పాటు చేసి దాన్యం తూకం వేసి వెంటనే మిల్లుకు తరలించేలా లారీని తెప్పించి ధాన్యం లోడ్ చేశారు. ధాన్యం లోడ్ చేయడంతో మహిళా సమాఖ్య సభ్యులు లారీని అడ్డుకోవడంతో కొనుగోలు కేంద్రం వద్ద గందరగోల పరిస్థితి నెలకొంది. సహకార శాఖ ఆధ్వర్యంలో రాంపూర్ సహకార సంఘానికి ట్రక్ సీట్లు , ట్యాబులు పంపిణీ జరిగినప్పటికీ, ఐకెపి కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు ఇప్పటికీ ట్రక్ షీట్లు, ట్యాబులు సరఫరా కాకపోవడంతో రైతులు ఏ కేంద్రంలో ధాన్యం విక్రయించాలో తెలియక అయోమయంలో పడ్డారు. దీంతో చాలామంది రైతులు దళారులకు ధాన్యం విక్రయిస్తున్నారు. దళారులు అందిన కాడికి రైతులను దోచుకుంటున్నారు. దళారులు క్వింటాలుకు 1900 కు మించి ధర పెట్టడం లేదు అయినా రైతులు రెండు సంఘాల మధ్య గొడవతో అయినా కాడికి అమ్ముకుంటున్నారు. దీనంతటికీ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణం అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని రాంపూర్లో కొనుగోలు కేంద్రం సజావుగా నడిచేలా చర్యలు చేపట్టాలని గ్రామానికి చెందిన రైతులు కోరుతున్నారు.

# ఎన్నదగిన వార్తా చదువరి ఏడిద గోపాలరావు

ఏడిద గోపాలరావు. అలనాటి రేడియో శ్రోతలకు సుపరిచితమైన పేరు. నేడు ఆకాశవాణి ప్రపంచము లోని అతిపెద్ద రేడియో ప్రసార వ్యవస్థలలో ఒకటి. భారత ప్రభుత్వ సమాచార , ప్రసార మంత్రిత్వశాఖ అధ్వర్యములో పని చేస్తుంది. రేడియో వార్తలు నిబద్ధతకు, విశ్వసనీయతకు తొలినాళ్ళ నుండి పేరు పొందాయి. సమాచార వ్యవస్థ పటిష్ఠంగా లేని రోజుల్లో రేడియో వార్తల కోసం జనం ఆసక్తిగా ఎదిరి చూసే వారు. ఒకప్పుడు రేడియో మాత్రమే ఒక సమాచార సాధనంగా ఉన్న పాతకాలపు మరచి పోలేని రోజులలో, ప్రజలకు వార్తలు ఎప్పటికప్పుడు తెలియచేస్తూ ప్రజలలో ఒకరిగా, అందరికీ ఆత్మీయులుగా వార్తా చదువరులు తమ తమ శైలులలో సుస్థిర స్థానం సంపాయించు కొన్నారు. ఆకాశవాణిలో వార్తా చదువరులుగా, ఎంతగానో ప్రాచుర్యం పొందిన వారిలో న్యూస్ రీడర్లుది ప్రధమ స్థానం. ఆ విధంగా తెలుగులో ఇటు ప్రాంతీయ కేంద్రాలైన విజయవాడ, హైద్రాబాదు నుండి వచ్చే ప్రాంతీయ వార్తలు, అటు హస్తిన నుండి వచ్చే జాతీయ వార్తలు ప్రజలకు కావలిసిన విశేషాలను నిర్ణీత సమయ సారిణి ప్రకారం తెలియ చెప్పేవి.ఆ రోజుల్లో ఢిల్లీ నుంచి తెలుగు వార్తలు చదివే ఒక్కొక్కరిదీ ఒక్కొక్క బాణీ. ఎవరి స్టైల్ వారిదే.ప్రముఖ సినీ నటుడు కొంగర జగ్గయ్య, కపిల, కాశీపతి, శ్రీ వాత్సవ, కొత్తపల్లి సుబ్రహ్మణ్యం, పన్యాల రంగనాధరావు, వనమాలి ప్రసాద్, జోళిపాళ మంగమ్మ, కందుకూరి సూర్యనారాయణ, తిరుమలశెట్టి ?శ్రీరాములు, అద్దంకి మన్నార్, వావిలాల రాజ్యలక్ష్మి, దుగ్గిరాల పూర్ణయ్య, ఏడిద గోపాలరావు వార్తలు చదవడంతో తెలుగువారి హృదయాలకు సన్నిహితులయ్యారు. ఇలా ఎందరో మహానుభావులు. ఎవరికి ఎవరు తీసిపోరు. వార్తలు మధ్య నుంచి విన్నా చదువు తున్నది పలానా అని చెప్ప గలిగేలా తమదయిన తరహాలో వార్తలు చదివే వాళ్ళు. ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంలో తెలుగు న్యూస్ రీడర్‌గా, సేవలందించిన తెలుగు రేడియో శ్రోతలకు చిర పరిచయస్థులు ఏడిద గోపాల రావు. "ఆకాశవాణి.. వార్తలు చదువుతున్నది ఏడిద గోపాల రావు అంటూ తెలుగు శ్రోతలకు వార్తలు వినిపించిన చిరపరిచిత స్వరం ఆయనది. విభాగ అధిపతి దుగ్గిరాల పూర్ణయ్య తో పాటు, మామిళ్లపల్లి రాజ్యలక్ష్మి, జోలిపాళ్యం మంగమ్మ, కందుకూరి సూర్యనారాయణ, అద్దంకి మన్నార్ తదితరులు ఏడిద గోపాల రావు సహచరులు. ఏడిద గోపాలరావు రంగస్థల నటుడు, దర్శకుడు, నిర్వాహకుడు, అందరితోను కలుపుగోలుగా మాట్లాడే వ్యక్తిత్వం సంతరించుకున్న స్నేహశీలి. గోపాలరావులు బాల్యం నుంచే పుట్టుకతోనే కళలు, నాటకాల పట్ల ఆసక్తితో మెండుగా ఉండేది. నాటకమే శ్వాసగా, ధ్యాసగా ఆయన నటజీవితం, తుది శ్వాస వరకు అవిరామంగా కొనసాగింది. వాళ్ళ నాన్నగారు ఏడిద సత్తిరాజుగారు ఉద్యోగ రీత్యా విజయనగరంలో వున్నప్పుడు, చిన్నప్పుడే 'రాఘవ సాటకోత్సవాల'లో నిష్ణాతులయిన నటీనటులు ప్రదర్శించిన నాటకాలు చూసి స్ఫూర్తి పొందాడు. ఆ నాటకాల వల్ల తను కూడా నటించాలని, కళామతల్లికి సేవ చేయాలనే దృఢ నిశ్చయానికి వచ్చాడు. నాటకాల విషయంలో ఆయన తొలి గురువు అన్నయ్య సినీ నిర్మాత ఏడిద నాగేశ్వరరావు, రెండవ గురువు తెలుగు నాటకానికి ఊపిరి పోసిన పద్మభూషణ్ ఎ. ఆర్.కృష్ణ. మూడవ గురువు అనేక మంది నటులను తీర్చిదిద్దిన కె. వెంకటేశ్వరరావు. ఆ తర్వాత కాకినాడలో వాళ్ళ అన్నయ్య ప్రారంభించిన 'రాఘవ కళాసమితి'లో సభ్యుడిగా చేరి, అనేక నాటకాల్లో చేరి వైవిధ్యభరితమయిన పాత్రలు పోషించాడు. "ఇన్ స్పెక్టర్ జనరల్" "కప్పలు', 'నాటకం', 'పంజరం' మొదలయిన నాటకాల్లో పాల్గొని దర్శకత్వపు మెళకువలు నేర్చుకున్నాడు. హైదారాబాద్ లో ఉద్యోగం చేస్తూనే, ఎ. ఆర్.కృష్ణ ఆధ్వర్యంలో నట విద్యాలయంలో థియేటర్ ఆర్ట్స్ లో డిప్లమా కోసం చేరి నాటకానికి సంబంధించిన అనేక విషయాలు నేర్చుకుని తోటి విద్యార్థులతో అధ్యాపకుల సాయంతో అనేక నాటకాల్లో పాల్గొన్నాడు. ఐఅజాశ్రీశీఖ అఅ ్రప్తమ్తీవ ాాతీం జవతీఅటఅమ్తీవ తీసుకున్నాడు. అయితే ఆకాశవాణిలో న్యూస్ రీడర్ గా ఎన్నిక కావడం అతని జీవితంలో ఊహించని మలుపు. ఢిల్లీలో ఎంతోమంది ప్రముఖులతో పరిచయం ఏర్పడింది. అప్పటి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియన్ నీలం సంజీవ రెడ్డి అభిమానాన్ని కూడా చూరగొన్న ఘనత గోపాల రావుది. అలాగే తెలుగు వాళ్ళెవరయినా రాజధాని వస్తే వాళ్ళకి నిస్వార్ధంగా అతిథి మర్యాదలు చేసేవాడు. ఢిల్లీలో నాటకాలు ప్రదర్శించి తెలుగు ప్రేక్షకులికి దగ్గరయ్యాడు. చినజీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఢిల్లీ కేంద్రానికి గోపాలరావు కొంత కాలం బాధ్యుడిగానూ వ్యవహరించాడు. ఆకాశవాణిలో వార్తలు బాగా చదవడం వల్ల, అతని శక్తి, సామర్థ్యాలు గుర్తించి అతన్ని ఆకాశవాణి మాస్కోకి డిప్యుటేషన్ మీద బదిలి చేసారు. అక్కడ కూడా తెలుగు కార్యక్రమాలు అనేకం నిర్వహించి మంచి పేరు సంపాదించాడు. అతను సోషలిస్టు రష్యాలోని మాస్కో రేడియోలోనూ నాలుగేళ్లు పనిచేశాడు. 12 గంటలపాటు నిర్విరామంగా ఆల్ ఇండియా రేడియోలో వార్తలు చదివి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులకెక్కాడు. రేడియో వాఖ్యాతగా పదవీ విరమణ పొందిన తరువాత హైదరా బాదులో స్థిర పడ్డాడు. పదవీ విరమణ అనంతరం "సరస నవరస" అనే సాంస్కృతిక సంస్థను నెలకొల్పి వైవిధ్య భరితమైన కార్యక్రమా లను నిర్వహించాడు. 1998లో జాతీయ నాటకోత్సవాలు నిర్వహించి ఎనలేని కీర్తిని సంపాదించాడు. అతనికి గాంధీ పాత్ర వెయ్యాలనే కోరిక వుండేది. ప్రఖ్యాత నాటక రచయిత డా. డి. విజయ భాస్కర్ కు తన కోరికని తెలిపి, తన కోసం ఒక నాటిక రాయమని కోరాడు. విజయభాస్కర్ "బాపు చెప్పిన మాట" అనే నాటికను రాసివ్వగా, అందులో గోపాల రావు గాంధీ పాత్ర పోషించి తన చిరకాల కోరిక నెరవేర్చు కున్నాడు. 50 ప్రదర్శన లిచ్చారు. ఈ నాటిక ప్రదర్శనల ద్వారా "రంగస్థల గాంధీ" గా పేరు స్థిరపడి పోయింది. నటుడిగా, దర్శకుడిగా, రచయి తగా, సేవా తత్పరుడిగా, తన సహజమయిన గంభీరకంఠంతో శ్రోతల అభిమానాన్ని పొందిన వార్తా చదువరిగా, ఆనాటి శ్రోతల ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానాన్ని దక్కించుకున్న ఏడిద గోపాల రావు తన 83 యేళ్ళ వయసులో 2020 నవంబర్ 12 న ఈ లోకాన్ని వదిలి వెళ్ళారు.

# న్యూమోనియా పట్ల అవగాహన ఏదీ?

ప్రతి సంవత్సరం నవంబర్ 12న ప్రపంచ న్యూమోనియా అవగాహన దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ రోజు ప్రధానంగా ప్రజలకు న్యూమోనియా అనే తీవ్రమైన వ్యాధి గురించి అవగాహన పెంచడం, దీని ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం, దీని నిరోధానికి, చికిత్సకు సంబంధించిన సమాచారాన్ని అందించడమే లక్ష్యంగా జరుపు కుంటారు.ఈ కార్యక్రమాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్, గ్లోబల్ కోలిషన్ అగైన్స్ట్ చైల్డ్ న్యూమోనియా వంటి అనేక అంతర్జాతీయ సంస్థలు నిర్వహిస్తాయి. ఈ దినోత్సవం వల్ల ప్రజలు న్యూమోనియాను తీవ్రమైన వ్యాధిగా గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా ప్రోత్సహిస్తారు. న్యూమోనియా ఒక తీవ్రమైన శ్వాసకోశ రుగ్మత. ఇది వైరస్, బ్యాక్టీరియా లేదా ఫంగస్ వంటి సూక్ష్మక్రిముల ద్వారా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా ఊపిరితిత్తుల లోని వాయు కుహరాలను (అల్వియోలి) ద్రవంతో నింపడం వల్ల శరీరానికి అవసరమైన ఆక్సిజన్ సరఫరా తగ్గిపోతుంది. ఫలితంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలుగుతుంది, దీని ప్రభావం తీవ్రమై ప్రాణాంతకంగా మారవచ్చు. న్యూమోనియా ప్రపంచ వ్యాప్తంగా అన్ని వయస్సుల వారిని ప్రభావితం చేయగలదు, అయితే ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు మరియు అణు రోగులు ఎక్కువగా ఈ వ్యాధికి గురవుతున్నారు. న్యూమోనియాతో ప్రతి సంవత్సరం లక్షల మంది చిన్న పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో చిన్నారుల్లో మరణాలకు న్యూమోనియా ప్రధాన కారణంగా మారింది. పేదరికం, తక్కువ రోగ నిరోధక శక్తి మరియు ఆరోగ్య సేవలు సరిగ్గా అందుబాటులో లేకపోవడం ఈ వ్యాధి వ్యాప్తిని మరింతగా పెంచుతాయి. న్యూమోనియాను పలు లక్షణాల ద్వారా గుర్తించ వచ్చు.ఉబ్బసం – ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది కలగడం, దగ్గు – కొన్నిసార్లు ముక్కులో లేదా నోటిలో నుండి మాడిన లేదా చిక్కటి ద్రవం రావడం. అధిక జ్వరం – శరీర ఉష్ణోగ్రత పెరగడం, శరీరంలో వాపు – ముఖ్యంగా ముఖం లేదా చేతులు, కాళ్లలో వాపు ఏర్పడటం, అలసట – శరీరం నిస్సత్తువగా అనిపించడం.ఈ లక్షణాలు కనిపించినప్పుడు వాంఛనీయంగా వైద్యుని సలహా తీసుకోవడం అవసరం. ముఖ్యంగా చిన్నారుల, వృద్ధుల విషయంలో వెంటనే వైద్య సలహా పొందడం కీలకం. న్యూమోనియాను నివారించేందుకు పలు చర్యలు తీసుకోవచ్చు. టీకాలు – న్యూమోనియాను నిరోధించేందుకు బహుళరకాల వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో ్రాజఎ (ప్నెనియోకాకల్ కన్జ్యుగేట్ వ్యాక్సిన్), ఎఅఎ వ్యాక్సిన్ వంటి టీకాలు ముఖ్యమైనవి. పిల్లలకు, వృద్ధులకు ఈ టీకాలు తప్పనిసరిగా అందించడం ద్వారా వ్యాధి వ్యాప్తిని తగ్గించవచ్చు.స్వచ్ఛత పాటించడం – మంచి పరిశుభ్రత పాటించడం ద్వారా న్యూమోనియాను నిరోధించవచ్చు. చేతులు కడుక్కోవడం, తక్కువగా రక్షణ కలిగిన స్థలాల్లో బయటకు వెళ్ళకపోవడం వంటి చర్యలు తీసుకోవాలి. సక్రమమైన పోషకాహారం – శరీరానికి అవసరమైన పోషకాహారాన్ని అందించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెంపొందుతుంది, ఇది శరీరానికి న్యూమోనియాను ఎదుర్కోవడంలో తోడ్పడుతుంది. మందులు – వ్యాధి తీవ్రతను బట్టి డాక్టర్ సూచించిన యాంటీబయాటిక్స్ లేదా యాంటీ వైరల్ మందులను వాడటం అవసరం. ప్రపంచ న్యూమోనియా అవగాహన దినోత్సవం ఉద్దేశ్యం ప్రజలకు ఈ వ్యాధి తీవ్రత, నిరోధకత మరియు చికిత్సా మార్గాలపై అవగాహన కల్పించడం.ఈ సందర్భంగా వివిధ శిక్షణా కార్యక్రమాలు, టీకాల పై అవగాహన సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలలో జాగ్రత్తలు తీసుకునే అలవాటు పెంచడం జరిగింది. ప్రపంచ న్యూమోనియా అవగాహన దినోత్సవం సందర్భంగా, న్యూమోనియాను వ్యాపించకుండా నిరోధించడానికి మన సమాజం, ప్రభుత్వాలు, ఆరోగ్య సంస్థలు కలిసి పని చేయడం అత్యంత అవసరం. ప్రతి ఒక్కరూ న్యూమోనియా గురించిన పూర్తి అవగాహన కలిగి ఉండి ఈ వ్యాధిని ముందుగా నిరోధించేందుకు, చికిత్సా పద్ధతులు పొందేందుకు శ్రద్ధ తీసుకోవాలి.

# వేద భారతావనిలో ప్రముఖుడు

శ్లో–వందేహం మంగళాత్మానం భాస్వంతం వేద విగ్రహమ్, యాజ్ఞవల్క్యం ముని శ్రేష్ఠం జిష్ణుం హరి హర ప్రభుమ్, శ్లో– జితేంద్రియం జితక్రోధం సదా ధ్యాన పరాయణమ్, ఆనందనిలయం వందే యోగానంద మనీశ్వరమ్, శ్లో– ఏవం ద్వాదశ నామాని త్రికాలే యః పఠే న్నరఃబీ యోగీశ్వర ప్రసాదేన విద్యావాన్ ధనవాన్ భవేత్…యాజ్ఞవల్క్య మహర్షి ప్రాచీన వేద భారతావనిలో ప్రముఖుడు. ఉపనిషత్తుల్లో ముఖ్యంగా కనిపించే యాజ్ఞ వల్క్యుడు శతపథ బ్రాహ్మణం (బృహదారణ్య కోపనిషత్తు సహా), యాజ్ఞవల్క్య సంహిత, యాజ్ఞవల్క్య స్మృతి రచించాడు. పూర్వం కురుపాంచాల దేశంలో గంగానదీ తీరాన చమత్కార పురం అనే నగరంలో ఉండే యజ్ఞవల్క్యుడు అనే మహర్షి, ఆయన భార్య సునందలకు జన్మించినవాడే యాజ్ఞ వల్క్యుడు. యాజ్ఞవల్క్యుడు భాష్కలుడి దగ్గర ఋగ్వేదాన్ని, జైమిని మహర్షి దగ్గర సామవేదాన్ని, అరుణి దగ్గర అధర్వణ వేదాన్ని నేర్చుకున్నాడు. వైశంపాయన మహర్షి దగ్గర యజుర్వేదాన్ని నేర్చుకున్నాడు. అయితే యాజ్ఞవల్క్యుడికి అహంకారం, విద్యామదం లాంటివి కలిగాయి. ఆ విషయాన్ని గురువు గ్రహించాడు. యాజ్ఞవల్క్యుడిలో నానాటికీ విద్యామదం అధికం అయింది. అది ఆత్మాభిమానమని యాజ్ఞవల్క్యుడు అనుకున్నాడు. ఓ రోజున వైశంపాయనుడు తన మేనల్లుడు అధర్మమార్గంలో సంచరిస్తున్నాడని తెలుసుకొని కోపం పట్టలేక కాలితో అతడిని తన్నాడు. బ్రాహ్మణుడిని కాలితో తన్నటం బ్రహ్మహత్యతో సమానమని ధర్మశాస్త్రాలు చెప్పిన విషయాన్ని వైశంపాయనుడు కోపం చల్లారిన తర్వాత గుర్తుకు తెచ్చుకున్నాడు. ఇక ఆ పాపాన్ని ఎవరు పోగొడతారా అని మదన పడసాగాడు. ఆ విషయాన్ని గమనించిన యాజ్ఞవల్క్యుడు గురువు దగ్గరగా వెళ్ళి ఆ పాపాన్ని పోగొట్టడం తనవల్ల తప్ప మరెవరివల్లా కాదని గర్వంగా అన్నాడు. తనపాపం పోవటం అటుంచి అంతటి కష్టకాలంలోను శిష్యుడు అంత గర్వంగా మాట్లాడటం గురువుకు కోపం తెప్పించింది. ఇక తాను ఎలాంటి విద్యలు అతడికి నేర్పబోనని, అప్పటిదాకా నేర్పిన వాటి నన్నింటినీ కక్కి (ఏవీ గుర్తుంచు కోకుండా మరిచిపోయి) వెళ్ళిపొమ్మని అన్నాడు. గురు ద్రోహానికి అదే తగిన శిక్ష అని అన్నాడు. అయితే అప్పటికి యాజ్ఞవల్క్యుడు తాను ఆత్మాభిమానం పేరున గర్వభావాన్ని కలిగివున్నానని తెలుసు కొన్నాడు. క్షమించమని గురువును వేడుకొన్నా లాభం లేకపోయింది. అయితే తనవంతు బాధ్యతగా యాజ్ఞవల్క్యుడు తన తపోబలంతో గురువుకు సంక్రమించిన బ్రహ్మహత్యా దోషాన్ని పోగొట్టి తాను నేర్చుకొన్న వేదాలను అక్కడే రక్తరూపంలో కక్కి వెళ్ళి పోయాడు. అయితే ఎంతో విచిత్రంగా యాజ్ఞవల్క్యుడు విసర్జించినదాన్ని కొన్ని తిత్తిరి పక్షులు గ్రహించి, అవి తిరిగి ఆ వేదసారాన్ని పలికిన పలుకులే తైత్తిరీయోపనిషత్తుగా ప్రసిద్ధికెక్కాయి.గురువు దగ్గర నేర్చుకున్నదంతా అక్కడే వదిలివేసిన యాజ్ఞ వల్క్యుడు ఆత్మస్థైర్యంతో సూర్య భగవానుడిని ఆరాధించి ఆయన కరుణకు పాత్రుడై శుక్ల యజు ర్వేదాన్ని నేర్చుకున్నాడు. తర్వాత సరస్వతీదేవిని ఉపాసించి సమస్త విద్యలూ అభ్యసించాడు. ఉత్తమోత్తమ విద్యాధిపతిగా యాజ్ఞవల్క్యుడు పేరుతెచ్చు కున్నాడు. కణ్వుడు లాంటి ఉత్తమ శిష్యులు ఆయనదగ్గర శిక్షణ పొందాడు. ఒకసారి జనకుడు యాగం చేస్తూ మహర్షులందరినీ ఆహ్వానించాడు. యాజ్ఞవల్క్యుడికి ఆహ్వానం వెళ్ళింది. అలా మహర్షు లందరూ రాగానే జనకుడు మీలో ఎవరు గొప్ప విద్యా వంతులైతే వారొచ్చి ఇక్కడున్న ధనరాశులను తీసుకు వెళ్ళవచ్చు అని అన్నాడు. రుషు లంతా ఒకరిముఖాలు ఒకరు చూసుకొని తామందుకు అర్హులం కామను కొంటూ ఊరకనే కూర్చున్నారు. యాజ్ఞవల్క్యుడు మాత్రం లేచి తన శిష్యులను పిలిచి ఆ ధనరాశులను తన ఇంటికి తీసుకు వెళ్ళమని ఆజ్ఞాపించాడు. యాజ్ఞవల్క్యుడి ధైర్యాన్ని చూసిన తర్వాత అతడితో శాస్త్ర విషయాల్లో పోటీకి దిగి యాజ్ఞ వల్క్యుడిని అనర్హుడిగా నిరూ పించేందుకు చేసిన ప్రయత్నం ఫలించక పోవడంతో జనకుడు ఆ రుషిని గొప్పగా పూజించి సత్కరించాడు. జనకునికి ఆయన అనేక ఆధ్యాత్మిక విషయాలను వివరించి చెప్పాడు. ఓ రోజున విశ్వావసుడు అనే గంధర్వుడు యాజ్ఞవల్క్యుడి వద్దకు వచ్చి, తత్వాన్ని ఉపదేశించమని కోరి ఎంతో నేర్చుకొని యాజ్ఞవల్క్యు దంతటి గొప్పవాడు మరొకడు లేడని ఆ మహర్షికి ప్రదక్షిణ నమస్కారాలు చేసి వెళ్ళి పోయాడు. అనంతరకాలంలో ఆ రుషి గృహస్థాశ్రమాన్ని స్వీకరించాడు. ఆ రోజుల్లో కతుడు అనే ఒక రుషి ఉండేవాడు. ఆయనకు కాత్యాయని అనే పేరున్న కూతురుండేది. ఆమెను యాజ్ఞవల్క్యుడి కిచ్చి పెళ్ళిచేశారు పెద్దలు. అయితే మిత్రుడు అనే పేరున్న ఒక బ్రాహ్మణుడి కుమార్తె, పండితురాలైన గార్గి అనే ఆమె శిష్యురాలు అయిన మైత్రేయి యాజ్ఞవల్క్యుడిని వివాహ మాడాలని పట్టుబట్టింది. అప్పటికే అతడికి కాత్యాయనితో వివాహం కావటంతో పెద్దలకు ఏంచేయాలో అర్థంకాలేదు. గార్గి ఈ సమస్యకు సమాధానాన్ని వెతికింది. మైత్రేయిని కాత్యాయనికి పరిచయంచేసి ఆ ఇద్దరూ ఎంతో స్నేహంగా ఉండేలా చేసింది. కాత్యాయని, మైత్రేయి ఒకరిని విడిచి మరొకరు ఉండలేని స్థితికి వచ్చారు. అప్పుడు గార్గి అసలు విషయాన్ని కాత్యాయనికి చెప్పింది. కాత్యాయని కూడా మైత్రేయి కోరికను మన్నించి యాజ్ఞ వల్క్యుడితో వివాహాన్ని జరిపించింది. అలా యాజ్ఞ వల్క్యుడికి ఇద్దరు భార్యల య్యారు. రుషులంతా యాజ్ఞ వల్క్యుడి లోని విద్యా వైభవాన్ని, యోగ ప్రాభవాన్ని గుర్తించి మాఘశుద్ధ పూర్ణిమ నాడు యోగీంద్ర పట్టాభిషేకం చేశారు. అతను ఋషులకు తెలియజేసిన విషయాలే యోగశాస్త్రమని యోగ యాజ్ఞవల్క్య మనీ ప్రసిద్ధికెక్కాయి. యాజ్ఞవల్క్యుడు భార్యలకు తత్వమునుపదేశించి సన్యసిం చాడు. ఆయన పేర ఒక స్మృతి ఉంది.

# మానవాళికి రక్షణ దయాగుణమే !

మానవీయ గుణాల్లో దయ, కరుణ, క్షమాగుణం లాంటివి అతి ప్రధానమైనవి. దయ చూపడం ఓ సుగుణం అని అర్థం చేసుకోవాలి. దయను పంచడం ఓ అలవాటు కాలాలి. దయకలిగిన వారిలో దైవత్వం ఉట్టిపడుతుంది. దయాగుణం కలిగిన మానవ సమాజం ప్రశాంత వాతావరణంలో సుఖశాంతులతో వర్ధిల్లుతుంది. దయ పంచని వారు కఠినాత్ములుగా పరిగణించబడతారు. ఇలాంటి అతి ముఖ్యమైన మానవీయ దయాగుణం ప్రాధాన్యాన్ని ప్రపంచ మానవాళికి గుర్తు చేయడానికి, దాని శక్తిని అవగాహన పర్చడానికి 1998 నుంచి ప్రతి ఏట 13 నవంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా "ప్రపంచ దయ దినోత్సవం(వరల్డ్ కైండ్‌నెస్ డే)" నిర్వహించడం ఆనవాయితీగా మారింది. మన దైనందిన జీవితాల్లో దయాగుణానికి పెద్ద పీట వేయబడింది. సున్నిత మనస్కుల్లో దయాగుణం ఒక శాశ్వత సుందర ఆభరణంగా నిలుస్తుందని ప్రజలకు తెలియపర్చడం, సహానుభూతిని అలవాటు చేసుకోవడం, అర్థవంతంగా జీవితాన్ని గడపడం, సమన్వయ భావనలతో ఇరుగుపొరుగుకు చేయూతనివ్వడం లాంటివి దయామయులకు మాత్రమే సాధ్యమవుతాయి. దయగల వ్యక్తులు ఉదారంగా, ప్రేమగా, సదుద్దేశ్యంతో ఉంటారు. అసంకల్పితంగా పరులకు సహాయం చేయడం, నిస్వార్థంగా అవసరార్థులకు సేవలు అందించడం, సత్కార్యాలకు పూనుకోవడం లాంటి సద్గుణాలు దయామయుడిలో కనిపిస్తాయి. దయగల వ్యక్తులు ఇతరుల జీవితాల్లో నవ్వుల వెలుగులను చూడడానికి ఉత్సాహపడతారు. దయగల మహానుభావులు సమాజంలో ఆదర్శవంతులుగా లేదా రోల్ మోడల్‌గా నిలబడతారు. దయామయులు చరిత్రలో చెరగని ముద్రను వేస్తారు. దయగల వ్యక్తుల్లో నైతికత, నీతి, నిజాయితీ, సేవాతత్పరత, నిబద్ధత, ప్రేమాభిమానాలు, విలువలతో కూడిన జీవన విధానాలు విధిగా కనిపిస్తాయి. దయగల వారు చీమకు కూడా హానిని తలపెట్టరు. "సకల జీవుల సేవయే మాధవ సేవ" అని పూర్తిగా నమ్ముతారు. దయగల వ్యక్తులు ఇతరులకు స్వచ్ఛందంగా సహాయం చేయగల మహత్తర శక్తి ఉంటుంది. దాతృత్వం, సహృదయత, విచక్షణ, మానవీయత, సహానుభూతి గుణాలు కలిగిన వ్యక్తులను దయామయుడిగా పరిగణిస్తారు. "మొక్కై వంగనిదే మానై వంగునా" అన్నట్లు చిన్నతనం నుంచే పిల్లల్లో దయాగుణాన్ని బోధించడం తల్లితండ్రుల బాధ్యతగా గుర్తించాలి. దయలేని ప్రపంచం నరకప్రాయమని అర్థం చేయించాలి. ప్రపంచ దయ దినోత్సవం వేదికగా దయా గుణాన్ని పిల్లల్లో అలవాటు చేయడం, బడి పిల్లల చేత ఇతరులకు సేవ అందించడాన్ని అలవాటు చేయడం, చిన్నారుల చేతుల మీదుగా పేదలకు సహాయం చేయించడం, వారి పుట్టిన రోజులను పేదల పిల్లల మధ్య జరుపుకోవడం, దయ గుణం ప్రాధాన్యాన్ని వివరించడం, దానధర్మాలు చేయడం, నిస్సహాయులకు చేయూత అందించడం, దయగల వ్యక్తులను సన్మానించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించవచ్చు. దయ వర్ధిల్లే ప్రపంచం స్వర్గతుల్యం. దయలేని మనిషిలో రాక్షసత్వం బయట పడుతుంది. దయాగుణంతో ప్రజల మనసులను గెలవవచ్చు. దయను ప్రదర్శించడానికి ప్రత్యేక సందర్భాలంటూ కొన్నే ఉన్నప్పటికీ, అనుక్షణం దయను చూపడం ఓ మంచి అలవాటుగా మారాలి. అనాథాశ్రమ వాసులకు సహాయం చేయడం, అవసరార్థులకు తగు చేయూతనివ్వడం మన కనీస కర్తవ్యంగా భావించి దయాగుణాన్ని నరనరాల్లో నింపుకుందాం, దయ అనే వృక్షం నీడన జీవించడం అలవాటు చేసుకుందాం.

# ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం!

ఈ రోజుల్లో పేద, మధ్య తరగతి కుటుంబాలలో విద్య, వైద్య ఖర్చులు భరించటం దుర్లభంగా మారింది. పిల్లల ప్రాథమిక విద్యను అందించటమే లగ్జరీగా మారింది. అధిక ఫీజులను నియంత్రించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గత దశాబ్ద కాలంగా వైఫల్యం చెందాయి. నిరాశా, నిస్పృహల్లో కూరుకుపోయిన ఈ వర్గాలకు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయ ప్రకటన బీడు భూముల్లో తొలకరివానలా ఈ శుభవార్త ఆనందాన్ని పంచింది. విద్యార్థులకు ఉన్నత చదువులకై ఆర్థికంగా సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఒక కొత్త పథకాన్ని తీసుకొచ్చింది. ముఖ్యంగా దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందే విద్యార్థులకు విద్యా లోన్లు ఇచ్చేందుకు ప్రధానమంత్రి (పీఎం)- విద్యాలక్ష్మి స్కీమ్‌ను తెచ్చింది. దీనికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2024–25 నుంచి 2030–31 వరకు మొత్తం రూ.3,600 కోట్లతో ఈ స్కీమ్‌ను అమలు చేసేందుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మొత్తాన్ని 2024 –25 ఆర్థిక సంవత్సరానికి గాను వర్కింగ్ క్యాపిటల్ కింద ఇవ్వనుంది. పీఎం- విద్యాలక్ష్మి స్కీమ్ కింద దేశంలోని క్వాలిటీ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ (క్యూహె. ఈఐ)లో అడ్మిషన్లు పొందే విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ గ్యారంటీ ద్వారా లోన్ లభిస్తుంది. నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ద్వారా ప్రకటించే టాప్ 860 క్యూహెచ్‌ఈఐలలో అడ్మిషన్లు పొందే స్టూడెంట్లు ఈ పథకాన్ని పొందడానికి అర్హులు.. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యాసంస్థలతో పాటు… ప్రైవేట్ విద్యాసంస్థలూ ఉంటాయి. ఈ పథకం కింద రూ.7.5 లక్షల వరకు విద్యార్థులకు రుణం ఇస్తారు. ఇందులో 75 శాతం రుణానికి బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుంది.

# రాజకీయాలపై జనసేనాని పట్టు



విజయవాడ, నవంబర్ 11,ఒకటి మాత్రం నిజం.. ఏపీ పాలిటిక్స్ ను దగ్గర నుంచి పరిశీలించిన వారికి ఇప్పుడు ఒక విషయం స్పష్టంగా తెలుస్తుంది. అదే జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉంటేనే పాలిటిక్స్ ఉంటాయి. లేదంటే లేదు అన్నట్లుగా ఏపీ రాజకీయాలు నడుస్తున్నాయి. ఇటు అధికార పక్షం గాని, అటు విపక్షం గాని పవన్ నామస్మరణ లేకుండా మాత్రం పూట గడవటం లేదు. పవన్ కల్యాణ్ ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో నెంబర్ వన్ గా నిలిచారంటే వినేవాళ్లకు అతిశయోక్తి అనిపించొచ్చు గాని.. ఆయన చేతుల మీదుగానే రాజకీయాలు నడుస్తున్నాయన్నది వాస్తవం. ఆయనతో గొడవలు పెట్టుకుంటే లాస్ అయ్యేది తమదేనన్న భావన మిగిలిన రాజకీయ పార్టీల నేతలకు బలంగా పడిపోయింది. జనసేన అధినేత పవన్ కల్యాణ్ మళ్లీ ఎన్నికలకు ముందు తరహా రాజకీయాలను ప్రారంభించినట్లే కనపడుతుంది. ఫుల్లు ఎఫెన్స్ లో కనపడుతున్నారు. నిన్నటి వరకూ తన పని ఏదో తాను చూసుకుంటూ పవన్ కల్యాణ్ పెద్దగా బయటకు కనిపించలేదు. ఆయన తనకు కేటాయించిన శాఖలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖలను ఆయన పూర్తిగా అధ్యయనం చేశారు. అధికారులతో సమీక్షలు, ఉత్తర్వులకే పరిమితమైన పవన్ కల్యాణ్ నేడు గ్రౌండ్ లోకి ఎంటర్ అయ్యారు. వచ్చీ రావడంతోనే ఇటు కూటమి ప్రభుత్వంపైనా, అటు విపక్షంపైనా విరుచుకుపడుతూ వెళ్లడం దేనికి సంకేతం అన్న చర్చ జరుగుతుంది.ఏడాది క్రితం వరకూ పవన్ కల్యాణ్ ను ఎవరూ పెద్దగా కేర్ చేసే వారు కాదు. వైసీపీ అప్పట్లో అధికారంలో ఉన్నప్పుడు పవన్ పై ఘటు విమర్శలు చేసేది. వ్యక్తిగత విమర్శలకు కూడా దిగేది. కానీ పవన్ నుంచి మౌనమే సమాధానమయ్యేది. ఇటు టీడీపీ నుంచి కూడా కొందరు నేతలు అడిగిన సీట్లు ఎందుకిస్తాం? బలహీనమైన పార్టీకి అన్ని స్థానాలు అవసరమా? అని వెటకారం చేసిన వాళ్లు కూడా లేకపోలేదు. అన్నింటినీ సహించిన, ఓర్పు వహించిన పవన్ కల్యాణ్ సమయం కోసం వేచిచూశారు. అదే టీడీపీకి తన అవసరమేంటో చెప్పకనే తెలియజెప్పారు. రాజమండ్రి జైలు ఆవరణ బయట నుంచే పొత్తు ప్రకటన చేసి సంచలనం సృష్టించారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ ను తక్కువగా చూసిన పార్టీలు కూడా ఆయనను పొలిటికల్ గాడ్ చూడటం ప్రారంభమయింది. 2019 ఎన్నికల్లో ఒక్క సీటుతో సరిపెట్టుకుని, రెండు స్థానాలలో పోటీ చేసి ఓడిపోయిన పవన్ కల్యాణ్ అదే 2024 ఎన్నికలకు వచ్చేసరికి సీన్ మొత్తం మార్చేశారు. 21 అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసి హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించారు. దీంతో పవన్ ఇమేజ్ అమాంతం పెరిగిపోయింది. పవన్ లేనిదే గెలుపు లేదన్నది మొన్నటి ఎన్నికల్లో స్పష్టంగా తెలిసింది. దీంతో పవన్ కల్యాణ్ తోడు ఉంటే చాలు అన్న సీన్ ను రాజకీయాల్లో క్రియేట్ చేయగలిగారు. దీంతో పవన్ కు పాలిటిక్స్ లో ప్రాధాన్యత పెరిగింది.ఇక పిఠాపురం నియోజకవర్గం పర్యటన తర్వా పల్నాడు ప్రాంతానికి పవన్ కల్యాణ్ చేరుకున్నారు. అక్కడ వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు సంబంధించిన సరస్వతీ పవర్ భూములను సందర్శించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అన్యాక్రాంతమైన భూముల విషయాలను పవన్ ప్రస్తావించారు. పేదల భూములను జగన్ బలంవంతంగా సొంతం చేసుకున్నారంటూ మండిపడ్డారు. జగన్ సీఎం అయిన తర్వాత ఈ కంపెనీకి భూముల లీజును యాభై ఏళ్ల పాటు పొడిగించుకున్నారన్నారు. కోడెల శివప్రసాద్ ను ఫర్నిచర్ కోసం వేధించి నాటి ప్రభుత్వం చంపేసిందంటూ పల్నాడు పర్యటనలో వ్యాఖ్యానించారు. భూములు లాక్కున్న వారికి సరస్వతీ పవర్స్ లో ఉద్యోగాలు ఇవ్వాల్సిందేనంటూ రైతుల వద్ద ఆయన డిమాండ్ చేశారు. డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గా ఉన్న పవన్ కల్యాణ్ ఇలా ఆవేశంగా మాట్లాడటం.. తన, తరతమ బేధల్లేకుండా మాట్లాడుతుండటం రాజకీయంగా చర్చకు దారితీసింది. అసలు పవన్ కల్యాణ్ మనస్సులో ఏముందన్నది ఎవరికీ అర్థం కావడం లేదు.ఢిల్లీ నుంచి ఏదైనా సిగ్నల్స్ అందాయా? అన్న చర్చకూడా ఏపీ పాలిటిక్స్ లో జరుగుతుంది. పవన్ కల్యాణ్ ఇన్నాళ్లు మౌనంగా ఉండి, చంద్రబాబు నాయుడుపై ప్రశంసలు కురిపించి కొంచెం ఇమేజ్ తగ్గడంతో తిరిగి దానిని పొందేందుకు ప్రయత్నిస్తున్నారా? అన్న అనుమానం కూడా లేకపోలేదు. పవన్ కల్యాణ్ కు కోపమొచ్చినా, ఒక మాట అనినా ఆయనను బుజ్జగించేందుకే అధికార పార్టీ తంటాలు పడుతుంది. ఆయన ఆవేశంతో అన్న మాటలుగా భావించినప్పటికీ, ఆయనను సర్దుబాటు చేసే ప్రయత్నాలను ఎప్పటికప్పుడు చేస్తుంది. అందుకే నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు సయితం పవన్ కు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు. పవన్ వ్యాఖ్యలను పెద్దగా సీరియస్ గా తీసుకోకుండా ఆయనను పిలిపించుకుని వివరణ ఇస్తున్నారంటే పవన్ కు ఏ రేంజ్ లో ప్రాముఖ్యత పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. 2029 ఎన్నికల్లో తిరిగి కలసి పోటీ చేయాలన్న ఉద్దేశ్యం బలంగా ఉండటంతోనే పవన్ కు అంత ప్రాధాన్యత దక్కుతుంది. ఆయన వెనక ఉన్న ఫ్యాన్స్, కాపు సామాజికవర్గం బలం ఆయనకు మరింతగా బలవంతుడిని చేస్తుందనే చెప్పాలి.

# ఏడాది తర్వాత మళ్లీ సాగర్ పై ఘర్షణ




గుంటూరు, నవంబర్ 11,ఏపీ, తెలంగాణ మధ్య మరోసారి నాగార్జున సాగర్ వివాదం నెలకొంది. తెలంగాణ అధికారులు కుడి కాల్వ వాటర్ రీడింగ్ నమోదు చేసేందుకు ప్రయత్నించగా, ఏపీ అధికారుల వారిని అడ్డుకున్నారు. దీంతో మరోసారి సాగర్ వివాదం తెరపైకి వచ్చింది. గతేడాది సరిగ్గా నవంబర్ లోనే సాగర్ పై ఘర్షణ తలెత్తింది.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య మరోసారి 'నాగార్జున సాగర్ వివాదం' రాజుకుంది. గత ఏడాది సరిగ్గా నవంబర్ లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజున నాగార్జున సాగర్ వద్ద యుద్ధ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. మళ్లీ నవంబర్ లోనే సాగర్ వివాదం తెరపైకి వచ్చింది. ఈసారి కుడి కాల్వ వాటర్ రీడింగ్ నమోదు వివాదానికి దారితీసింది. వాటర్ రీడింగ్ తీసేందుకు తెలంగాణ అధికారులు ప్రయత్నించారు. వీరిని ఏపీ ఇరిగేషన్ అధికారులు అడ్డుకున్నారు. దీంతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనపై కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు యాజమాన్యానికి తెలంగాణ అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ వివాదంపై కేఆర్ఎంబీ ఇరు రాష్ట్రాల అధికారులకు సర్ది చెప్పింది. ప్రతిరోజు తెలంగాణ డ్యామ్ సిబ్బంది సాగర్ రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ ను నోట్ చేసుకుంటారని తెలుస్తోంది. శనివారం కూడా తెలంగాణ అధికారులు యథావిధిగా రైట్ కెనాల్ వాటర్ రీడింగ్ కోసం వెళ్లగా...తెలంగాణ సిబ్బందిని ఏపీ డ్యామ్ సిబ్బంది అడ్డుకోవడంతో జల వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.గతేడాది నవంబర్ 28న నాగార్జున సాగర్ కుడికాల్వ నుంచి నీటిని విడుదల చేయడానికి ఏపీ ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రయత్నించారు. దీంతో ఏపీ, తెలంగాణ మధ్య తీవ్ర ఘర్షణ నెలకొంది. సాగర్ పదమూడు గేట్ల నుంచి ఏపీ ఇరిగేషన్ అధికారులు నీటిని విడుదల చేసేందుకు ప్రయత్నించారు. నీటి విడుదలను అడ్డుకునేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నించగా... ఏపీ పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో వీరి మధ్య తీవ్ర ఘర్షణ తలెత్తింది. డ్యామ్ కు ఇరువైపులా ముళ్ల కంచెలు వేసి...కొన్ని రోజులు ఎవరినీ అనుమతించలేదు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర జలశక్తి సంఘం, కేఆర్ఎంబీ అధికారులు రంగంలో దిగి పరిస్థితిని చక్కదిద్దారు. సరిగ్గా ఎన్నికల పోలింగ్ రోజున ఈ వివాదం నెలకొనడంపై అప్పట్లో అనుమానాలు తలెత్తాయి. అప్పట్లో ఏపీలో వైసీపీ, తెలంగాణ బీఆర్ఎస్ అధికారంలో ఉన్నాయి. ఇరు ప్రభుత్వాలు స్నేహపూర్వకంగా ఉన్నా జల వివాదాలు పరిష్కారం కాలేదు.2014లో ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో... కృష్ణా, గోదావరి నదీ బోర్డులు ఏర్పాటు అయ్యాయి. అప్పట్లో శ్రీశైలం జలాశయాన్ని ఆంధ్రప్రదేశ్ కు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్వహణ తెలంగాణకు కేంద్ర జల సంఘం కేటాయించింది. అయితే ఈ నిర్ణయం సరిగ్గా అమలు కాలేదు. శ్రీశైలం ప్రాజెక్టు ఎడమ విద్యుత్తు కేంద్రాన్ని తెలంగాణ నిర్వహిస్తుంది. అటుగా ఏపీ అధికారులను అనుమతించడంలేదు. అలాగే నాగార్జున సాగర్ ప్రాజెక్టులో 26 గేట్లకు 1-13 గేట్లు తెలంగాణ, 14-26 గేట్లను ఏపీ నిర్వహిస్తుంది. కుడి కాల్వ నుంచి ఏపీకి నీళ్లను తెలంగాణ అధికారులే విడుదల చేస్తున్నారు. అయితే నీళ్ల విడుదల తరచూ రెండు రాష్ట్రాల మధ్య సమస్యగా మారింది. నీటి విడుదలకు కృష్ణా బోర్డు ఆదేశాలు ఇచ్చినా తెలంగాణ అధికారులు నీళ్ల విడుదల చేయని సందర్భాలు ఉన్నాయి. ఉమ్మడి జలాశయాలను బోర్డుల పరిధిలోకి తీసుకురావాలని ఏపీ డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. దశాబ్దలా తరబడి సాగర్ డ్యామ్ వివాదం నడుస్తోంది. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం తెలంగాణకు కేటాయించిన వాటా ప్రకాటం నీటిని వినియోగించుకోవడంలో తమను అన్యాయం జరుగుతోందని తెలంగాణ వాదన. ఏపీకి కేటాయించిన వాటాతో పాటు అదనంగా నీటిని తరలించుకుపోతుందని తెలంగాణ ప్రభుత్వం ఆరోపిస్తుంది. ఉమ్మడి నల్గొండ సహా హైదరాబాద్ తాగునీటికి సాగర్ డ్యామ్ కీలకం. అత్యవసర సమయంలో సాగర్ టెయిల్ పాండ్ బ్యాక్ వాటర్ నుంచి రివర్స్ పంపింగ్ ద్వారా తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. అయితే పలుమార్లు టెయిల్ పాండ్ కుడివైపు నీటిని ఏపీ ఖాళీ చేసిందనే విమర్శలు ఉన్నాయి.కృష్ణా నదీ జల వివాదాలపై 1969లో కేంద్రం బచావత్ ట్రిబ్యునల్ ను ఏర్పాటు చేసింది. ఈ ట్రిబ్యునల్ 1976 మే నెలలో తుది తీర్పు ఇచ్చింది. కృష్ణా నది బేసిన్ లో 811 టీఎంసీల నీటిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు కేటాయించారు. ఉమ్మడి ఏపీలో రాజారావు కమిటీ సిఫార్సుల మేరకు ఏపీ, తెలంగాణకు వేర్వేరుగా నీటి కేటాయింపుల ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం మేరకు తెలంగాణకు 293.96 టీఎంసీలు, ఏపీకి 512.04 టీఎంసీలు కేటాయించారు. ఏపీ, తెలంగాణ విభజన అనంతరం కూడా నీటి కేటాయింపులు ఈ ఒప్పందం ప్రకారమే జరుగుతున్నాయి. దీనిపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. నీటి కేటాయింపులో తమకు అన్యాయం జరుగుతోందని వాదన వినిపిస్తుంది. నీటి కేటాయింపుల క్యాచ్ మెంట్ ఏరియా, కరవు ప్రాంతాలు, బేసిన్ జనాభా, సాగు విస్తీర్ణం ప్రకారం జరగాలని తెలంగాణ కోరుతుంది. బచావత్ ట్రిబ్యునల్ నికర జలాల ఆధారంగా అప్పట్లో కేటాయింపు చేసిందని ఆరోపిస్తుంది. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులపై సమీక్షించాలని కోరుతుంది

# బూమ్ రాంగ్ అవుతున్న నిర్ణయాలు

విజయవాడ, నవంబర్ 11, వైసీపీ అధినేత వైఎస్ జగన్ లో ఓటమి తర్వాత కూడా మార్పు కనిపించడం లేదు. జగన్ నేతలను కలుపుకుని వెళ్లడంలో పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు ఎలా ఉన్నారో ఓటమి తర్వాత కూడా అలాగే ఉన్నారు. జగన్ ఎక్కువ సమయం ఒంటరిగా ఉండటానికే ఇష్టపడుతున్నారు. ఆయన ఏదీ నేతలతో పార్టీ విషయాలను ముందుగా పంచుకునే ఉద్దేశ్యం లేనట్లే కనిపిస్తుంది. అసలు వైసీపీకి ఒక పార్టీ కార్యవర్గం ఉందా? అన్న అనుమానం కూడా కలుగుతుంది. ఏ పార్టీలోనైనా నాయకుడు పార్టీ నేతలతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. ప్రాంతీయ పార్టీల్లోనూ పొలిట్ బ్యూరోలు వంటివి ఉంటాయి. జగన్ అనుకున్నది అనుకున్నట్లే జరగాల్సింది. జగన్ రెండు విషయాలను ఆయన సొంతంగా తీసుకున్న నిర్ణయాలను అమలు పర్చి మరొకసారి తాను ఇంతేనని నిరూపించుకున్నారు. పార్టీలో ఇది చర్చనీయాంశంగా మారింది. తలపండిన సీనియర్ నేతలు ఎందరో వైసీపీలో ఉన్నారు. రాజకీయాల్లో డక్కామొక్కీలు తిన్న నేతలు కూడా ఉన్నారు. వారందరినీ సంప్రదించి నిర్ణయాలు తీసుకునే సంప్రదాయం మాత్రం ఫ్యాన్ పార్టీలో లేదు. అదే అనేక మంది నేతలకు రాజకీయంగా ఇబ్బందిగా మారింది. పార్టీలో ఉండకపోవడానికి కూడా అదే ప్రధాన కారణంగా చూపుతున్నారు. ఏకపక్ష ధోరణితో వ్యవహరించడం జగన్ ఇంకా మానుకోవడం లేదు. జగన్ తీసుకున్న రెండు నిర్ణయాలు ఆయనలోని ఏకపక్ష వ్యవహారశైలికి అద్దం పట్టాయి. 1. ఎమ్మెల్సీ ఎన్నికల బరి నుంచి తప్పుకోవడం. 2. అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించడం. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు గుంటూరు, కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను వైసీపీ బహిష్కరించింది. ఎందుకు బహిష్కరించిందంటే తమ కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసిందని చెప్పి తప్పుకుంది. కానీ గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన తర్వాతనే టీడీపీకి ఊపిరి వచ్చిందన్న విషయాన్ని వైసీ?పీ అధినేత మర్చిపోయినట్లున్నారు. ఎన్నికకు జగన్ సిద్ధంగా లేరన్న సంకేతాలు ఈ నిర్ణయంతో ఇచ్చినట్లయింది.అసెంబ్లీ ఎన్నికల్లో దారుణ పరాజయం ఎదుర్కొంది వైసిపి. దాని నుంచి గుణపాఠాలు నేర్చుకోవడం లేదు. ఇంకా జగన్ తప్పుడు అడుగులు వేస్తూనే ఉన్నారు. తాజాగా అటువంటి రెండు నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది వైసీపీ ఆవిర్భావం నుంచి ఎన్నడూ లేనంత క్లిష్ట పరిస్థితులను ఆ పార్టీ ఎదుర్కొంటోంది.2014లో అధికారంలోకి రాకపోయినా బలమైన పార్టీగా పునాదులు వేసుకుంది వైసిపి. ఆ పార్టీ నుంచి 23 మంది టిడిపిలోకి ఫిరాయించినా లెక్క చేయలేదు.వెన్ను చూపలేదు.అదే దూకుడుతో ముందుకు సాగింది.అధికార పక్షం పై ఫైట్ చేసింది.అంతులేని విశ్వాసంతో 2019 ఎన్నికల్లో రెండోసారి పోటీ చేసి అధికారాన్ని అందుకుంది. కానీ 2024 ఎన్నికల్లో అధికారాన్ని పదిల పరుచుకోవాలని చూసింది. కానీ నిరాశ ఎదురయింది. దారుణ ఓటమిని మూటగట్టుకుంది.అయితే గత అనుభవాల దృష్ట్యా పోరాట బాట పట్టాల్సిన జగన్.. తీసుకుంటున్న నిర్ణయాలు మాత్రం పార్టీ శ్రేణులకు మింగుడు పడటం లేదు.రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను బహిష్కరించారు జగన్.అంతటితో ఆగకుండా శాసనసభ సమావేశాలకు హాజరు కాకూడదని నిర్ణయం తీసుకున్నారు.దీనిపై పార్టీ శ్రేణుల్లో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి.ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని ఆందోళన చెందుతున్నాయి.అధినేత తీరు మారకపోతే కష్టమని పెదవి విరుస్తున్నాయ ఇక మరో నిర్ణయం అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండటం. పదకొండు మంది సభ్యులున్నప్పటికీ వారితో మాట్లాడి, చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. 2024 శాసనసభ ఎన్నికల్లో పదకొండు మంది మాత్రమే గెలిచారు. అయినా గెలిచిన వారి అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంది. వారితో ఏమాత్రం సంప్రదించకుండా ఒక ప్రెస్ మీట్ పెట్టి తాము అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉన్నామని ప్రకటించడం పార్టీలో చర్చనీయాంశమైంది. జగన్ ఎస్కేప్ అవుతున్నారని.. శాసనసభలో గత అనుభవాల దృష్ట్యా తనకు అవమానాలు ఎదురవుతాయని భావిస్తున్నారని.. అందుకే బహిష్కరిస్తున్నారని అధికార పార్టీ అనుకూల మీడియా ప్రచారం చేస్తోంది. ప్రజల్లోకి సైతం అది బలంగా వెళ్తోంది. వైసీపీ శ్రేణుల్లో ఆందోళనకు అదే కారణం అవుతోంది. అధినేత తీరుపై సొంత పార్టీలోనే ఆగ్రహం వ్యక్తం అవుతోంది.సిట్టింగ్ వైసీపీ ఎమ్మెల్యేలలో కూడా ఈ నిర్ణయం కొంత అసంతృప్తికి దారి తీసేలా ఉంది. కానీ జగన్ మాత్రం అధికారంలో ఉన్న తరహాలోనే వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# ఏపీలో రైస్ ఏటీఎంలు

కాకినాడ, నవంబర్ 11, సాంకేతికతను మరింతగా వినియోగించుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రైస్ ఏటీఎంలు ఏర్పాటు చేయాలని చూస్తోంది. ఉత్తర్ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో విజయవంతంగా అమలు అవుతున్న రైస్ ఏటీఎంల విధానం ఇక్కడకూడా అమలు చేయాలని చూస్తోంది. రైస్ ఏటీఎంలు ఏర్పాటు ద్వారా ఎప్పుడు కావాలంటే అప్పుడు రైస్ తీసుకునే వీలు కలుగుతుంది. అంతే కాకుండా రేషన్ దుకాణాల్లో క్యూలైన్లు లేకుండా కూడా చూడొచ్చు. ముఖ్యంగా సమయం ఆదా అవుతుంది. పనికి వెళ్లే వాళ్లు తమ పనులు మానుకొని రేషన్ షాపుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా పోతుంది. అన్నింటి కంటే ముఖ్యంగా అక్రమాలకు చెక్ పెట్టే వీలు ఉంటుంది. ఈ రైస్ ఏటీఎంలకు అనుగుణంగా ఉండేలా రేషన్ కార్డులు డిజైన్ చేస్తున్నారు. గతంలో జగన్ చిత్రాలతో రేషన్ కార్డులు గత ప్రభుత్వం ఇచ్చింది. ఇప్పుడు వాటి స్థానంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నారు. ఇందులో సాంకేతికత యాడ్ చేయనున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ప్రభుత్వం వెల్లడించనుంది. వచ్చే కార్డుల్లో క్యూఆర్ కోడ్తో పాటు ఆ ఫ్యామిలీ మెంబర్స్ చిత్రాలు ఉంటాయి. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చు. ఇప్పుడు రైస్ ఎంటీఎంలు ఏర్పాటు చేస్తున్నందున వాటిలో కూడా ఉపయోగపడేలా కార్డులు డిజైన్ చేస్తున్నారు. ఇప్పుడు ఉన్న కార్డుల స్థానంలో కొత్త కార్డులు ఇవ్వడమే కాకుండా అవసరమైన వారికి కూడా కార్డులు జారీ చేస్తారు. ఇప్పటి వరకు ఆరు నెలకోసారి కార్డులు ఇచ్చే పద్దతి ఉండేది. సాంకేతికత అప్డేట్ అయినందుకున పెళ్లైన జంటలకు, లేదా తల్లిదండ్రుల నుంచి వేరు పడి కార్డు కావాల్సిన వారికి రోజుల వ్యవధిలోనే కార్డులు ఇచ్చే ఏర్పాట్లు కూడా చేస్తున్నారు.

రేషన్ కార్డ్ కోసం హెల్ప్లైన్ నంబర్ ఉందా?

ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డ్పై సందేహాలు, ఫిర్యాదులు, ఫీడ్బ్యాక్ కోసం 040-23494808కి కాల్ చేయవచ్చు. జూటబ-జీజూఏనితిఇ.తినికి ఇమెయిల్ పంపవచ్చు.

ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేయడానికి అవసరమైన పత్రాలు ఏమిటి?

మీ గుర్తింపు, చిరునామా, ఆదాయానికి సంబంధించిన పత్రాలు అవసరం.

ఆంధ్రప్రదేశ్లో రేషన్ కార్డుకు అర్హత ఏమిటి

దరఖాస్తుదారులు తప్పనిసరిగా ఈ కింది విధంగా ఆదాయం ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో నెలకు 10,000, అర్బన్లో నెలకు 12,000కు మించి సంపాదించే వాళ్లు రేషన్ కార్డుకు అర్హులు కారు.

ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డ్ అప్లైచేసిన తర్వాత స్టాటస్ ఎక్కడ చూసుకోవాలి.?

మీ ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డ్ అప్లై చేసిన తర్వాత స్టేటస్ తెలుసుకోవడానికి అధికారిక వెబ్సైట్ హ్టబిబిజూబ://లిలిలి.బజూజీనిటజీనిజీ.జీజూ.ఐనీల .తిని ని సందర్శించవచ్చు.

రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత వచ్చేందుకు ఎంత టైం పడుతుంది?

ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసిన తర్వాత దాన్ని పొందేందుకు 15 రోజుల కంటే ఎక్కువ సమయం పట్టదు.

రేషన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసేటప్పుడు దరఖాస్తు రుసుము ఏదైనా ఉందా?

లేదు, ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసేటప్పుడు మీరు ఎటువంటి దరఖాస్తు రుసుమును చెల్లించాల్సిన అవసరం లేదు.

రేషన్ కార్డులో సభ్యుల పేర్లను జోడించవచ్చా లేదా తొలగించవచ్చా?

అవును, ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు జోడించవచ్చు లేదా తొలగించవచ్చు. మీరు దీన్ని వ్యక్తిగతంగా లేదా ఆన్లైన్లో చేయవచ్చు.

బియ్యం కార్డు, ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డు ఒకటేనా?

లేదు, అవి ఒకేలా ఉండవు. ఆంధ్రప్రదేశ్లో రేషన్ కార్డుల స్థానంలో బియ్యం కార్డులు వస్తున్నాయి.

నా రేషన్ కార్డుకు నా ఆధార్ను లింక్ చేయవచ్చా

అవును, మీరు మీ రేషన్ కార్డుకు మీ ఆధార్ను లింక్ చేయవచ్చు.

పెళ్లయిన జంటలు ఆంధ్రప్రదేశ్ రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేయవచ్చా? (ఒఖ ఖీజీబితినీని అజీతీట ంజూజూశ్రీఎ ాని్రశ్రీతినివ)

అవును, భార్యాభర్తలలో ఒకరు రాష్ట్ర నివాసంగా ఉంటే వివాహిత జంటలు దరఖాస్తు చేసుకోవచ్చు.

# 15 లక్షల మందికి ఆరోగ్య సేవలు

విజయవాడ, నవంబర్ 11,అమరావతి అభివృద్ధికి సంబంధించి రోజుకో అప్డేట్ వచ్చింది. ఇప్పటికే కొత్త రైల్వే లైన్, ఇన్నర్ రింగ్ రోడ్డు వంటి ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఏపీ ప్రజలకు మరో శుభవార్త చెప్పింది. దీంతో రాష్ట్రంలోని దాదాపు 15 లక్షల మంది లబ్ధి పొందే అవకాశం ఉంది.ఏపీ రాజధాని అమరావతిలో 500 పడకల ఈఎస్ఐ సెకండరీ కేర్ ఆసుపత్రి, 150 పడకల సూపర్ స్పెషాలిటీ వైద్య కళాశాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ప్రాథమికంగా సమ్మతి తెలిపింది. ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఈఎస్ఐ సూపర్స్పెషాలిటీ ఆసుపత్రి.. విభజన తర్వాత తెలంగాణకు వెళ్లిపోయింది. దీంతో అమరావతిలో ఏర్పాటు చేయాలని ఇటీవల ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనికి కేంద్రం సానుకూలంగా స్పందించింది. జాతీయ వైద్య కమిషన్ నిబంధనల ప్రకారం.. వైద్య కళాశాల ఏర్పాటుకు 25 ఎకరాలు, ఈఎస్ఐసీ నిబంధనల ప్రకారం 500 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 10 ఎకరాలు ఉండాలి. ఈ భూములను ఏపీ ప్రభుత్వం కేటాయించనుంది.ఈ ఆసుపత్రి నిర్మాణం, నిర్వహణ బాధ్యతను ఈఎస్ఐ కార్పొరేషన్కే అప్పగిస్తే.. రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి భారం ఉండదు. రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహణ బాధ్యతను తీసుకుంటే.. ఒప్పందం వ్యయంలో 1/8 వంతు భరించాల్సి ఉంటుంది. ఆసుపత్రి, వైద్య కళాశాలను అమరావతిలో ఏర్పాటు చేయాలనుకోవడానికి చాలా కారణాలు ఉన్నాయి. ఇప్పటికే అమరావతిని కలుపుతూ జాతీయ రహదారులు, రైలు మార్గాలు వస్తున్నాయి. భవిష్యత్తులో ఐటీ కంపెనీలు, హోటళ్లు, విద్యా సంస్థలు, పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉన్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా 14,55,987 మంది ఈఎస్ఐ ఉద్యోగులు ఉన్నారు. కేవలం విజయవాడ, గుంటూరు నగరాల పరిధిలో 4 లక్షలకుపైగా ఉన్నారు. వీరి సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. వీరిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర స్థాయి ఆసుపత్రిని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నారు.

# కుప్పం, హిందూపురం మున్సిపాల్టీలపై తమ్ముళ్ల గురి

అనంతపురం, తిరుపతి, నవంబర్ 11, రాయలసీమ జిల్లాల్లోని అన్ని మున్సిపాలిటీల్లో టీడీపీ జెండా రెపరెపలాడ్సిందేనంటూ తెలుగు తమ్ముళ్లు పావులు కదుపుతున్నారు. ముందుగా బావబామ్మర్దులు తమ నియోజకవర్గాల్లో అంతా సెట్ చేసి పెట్టారు. ఏ టైమ్‌లోనైనా పీఠం తమ వశం చేసుకునే అవకాశం ఉంది. సీఎం చంద్రబాబు సెగ్మెంట్‌లోని కుప్పం మున్సిపాలిటీలో పాలిటిక్స్ హాట్ హాట్‌గా మారాయి. ఛైర్మన్ పీఠం కోసం టీడీపీ..తమ సీటును నిలబెట్టుకునేందుకు వైసీపీకి ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి.కుప్పం మున్సిపాలిటీలో 25 వార్డులు ఉన్నాయి. 19 చోట్ల వైసీపీ, ఆరుచోట్ల టీడీపీ కౌన్సిలర్లు గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత కుప్పంలో పొలిటికల్ సిచ్యువేషన్స్ మారిపోయాయి. నలుగురు మున్సిపల్ కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. అందులో నుంచి మరో కౌన్సిలర్ తిరిగి వైసీపీకి లోకి వెళ్లారు. లేటెస్ట్‌గా కుప్పం మున్సిపల్ ఛైర్మన్ సుధీర్ అన్ని పదవులకు రాజీనామా చేసి టీడీపీ కండువా కప్పుకున్నారు.అయితే సుధీర్‌కు సంబంధించి మున్సిపల్ ఛైర్మన్ పదవికి రాజీనామానే పరిగణలోకి తీసుకున్నారు. కౌన్సిలర్ పదవికి రాజీనామాను మున్సిపల్ కమిషనర్ కన్సడర్ చేయలేదు. అయితే సుధీర్‌తో రాజీనామా చేయించి..గతంలో టీడీపీ మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థిగా ఉన్న నేత భార్యకు అవకాశం కల్పించాలని టీడీపీ ప్లాన్ చేస్తోంది. ఇప్పుడు కుప్పం మున్సిపాలిటీలో టీడీపీకి 11, వైసీపీకి 14మంది సభ్యుల మద్దతు ఉంది. అయితే తమ సభ్యులు చేజారిపోకుండా ఎమ్మెల్సీ భరత్, ఎంపీ మిథున్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు.ఇక హిందూపురంలో బాలయ్య ప్లాన్ వర్కౌట్ అయింది. హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో మ్యాజిక్ ఫిగర్ దాటింది టీడీపీ. క్యాంపులో 22 మంది టీడీపీ కౌన్సిలర్లు, చైర్మన్ ఎన్నిక రోజున హైదరాబాద్ నుంచి నేరుగా హిందూపురానికి రానున్నారు. హిందూపురంలో మొత్తం 38 వార్డులు ఉండగా 22 మంది కౌన్సిలర్ల మద్దతు టీడీపీకి ఉంది.ఇప్పటికే హిందూపురంలో వైసీపీ మున్సిపల్ ఛైర్మన్‌గా ఉన్న ఇంద్రజ రాజీనామా చేసి టీడీపీలో చేరిపోయారు. 22 మంది కౌన్సిలర్లు రెండు రోజుల క్రితం క్యాంప్‌కు వెళ్లారు. కొత్త మున్సిపల్ చైర్మన్ ఎన్నిక రోజున నేరుగా హైదరాబాద్ నుంచి హిందూపురంకు వచ్చి సంఖ్యాబలం నిరూపించుకుంటామని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి.హిందూపురం మున్సిపాలిటీలో మొత్తం 38 మంది కౌన్సిలర్లు ఉండగా 30మంది వైసీపీ కౌన్సిలర్లు గెలుపొందారు. ఆరుగురు టీడీపీ తరపున గెలిచారు. ఒకరు బీజేపీ, మరొకరు ఎంఐఎం నుంచి గెలిచారు. అసెంబ్లీ ఎన్నికల ముందు వరకు టీడీపీ సంఖ్యాబలం 6 ఉండగా వైసీపీ మున్సిపల్ చైర్మన్ ఇంద్రజతో పాటు మరో 9 మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. దీంతో ఎంపీ, ఎమ్మెల్యే ఓటుతో కలిపి టీడీపీ సంఖ్యాబలం 22కు చేరింది.ఈ క్రమంలోనే నలుగురు కౌన్సిలర్లు తిరిగి వైసీపీలో చేరి తమకే ఛైర్మన్ పీఠం ఇవ్వాలని వైసీపీ అధిష్టానం ముందు డిమాండ్లు పెట్టారు. ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీ అధిష్టానం పెద్దలు మున్సిపాలిటీని చేజిక్కించుకోవడానికి ఆసక్తి చూపలేదు. వైసీపీ అధిష్ఠానం సీరియస్‌గా తీసుకోకపోవడం, నెంబర్ గేమ్ ఆసక్తికరంగా మారింది. పార్టీ పవర్‌లో లేకపోవడంతో మరికొందరు వైసీపీ కౌన్సిలర్లు తమ రాజకీయ భవిష్యత్తు కోసం టీడీపీలో చేరిపోయారు. ప్రస్తుతం 22 మంది మద్దతుతో మున్సిపల్ చైర్మన్ పీఠం టీడీపీ కైవసం చేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.అటు కుప్పం..ఇటు హిందూపురం రెండు మున్సిపాలిటీల్లో పాగా వేసే ప్లాన్ చేస్తుంది టీడీపీ. రాయలసీమ జిల్లాల్లోని మున్సిపాలిటీలను కైవలం చేసుకుని..వైసీపీ షాక్ ఇచ్చేందుకు వర్కౌట్ చేస్తోంది. అందులో భాగంగా ముందు హిందూపురం..తర్వాత కుప్పం..ఆ తర్వాత మిగతా మున్సిపాలిటీల్లో పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.

# రెండు రాష్ట్రాల్లో పులి భయం



విజయనగరం, నవంబర్ 11, ఒడిశా సరిహద్దులో పులి సంచారం చేస్తుండడంతో ఆంధ్రాలో అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. గత కొన్ని రోజులుగా గంజాం, గజపతి జిల్లాల్లో మహారాష్ట్ర నుంచి దారితప్పి వచ్చిన పులిని అక్కడ అటవీశాఖ అధికారులు గుర్తించారు. దీంతో బరంపురం సమీపాన జయంతి పురం వాసులు పులిని చూడడంతో ఆ ప్రాంత వాసుల్లో భయాందోళన నెలకొంది. అక్కడి ప్రజలు పులి ఎక్కడ వచ్చి దాడి చేస్తుందోనని బిక్కుబిక్కుమంటున్నారు.కొన్ని రోజులుగా గంజాం, గజపతి జిల్లాల్లో ప్రజల్ని మహారాష్ట్ర నుంచి వచ్చిన పులి భయం వెంటాడుతోంది. నవంబర్ 3న రాత్రి జాతీయ రహదారి దాటుతున్న పులి ఓ కారులో అమర్చిన కెమెరాకు చిక్కింది. ఆ ప్రాంతం గంజాం జిల్లా గొళంత్రా ఠాణా పరిధిలోని భలియాగడ వద్ద 16వ నెంబరు జాతీయ రహదారిగా దాటుతున్న పులి సామాజిక మాధ్యమాల్లో వార్తలు వైరల్ అయ్యాయి. ఒడిశా అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. పొలాల్లో పులి పాద గుర్తుల్ని అటవీ సిబ్బంది గుర్తించారు. దీంతో భలియాగడ, పల్లి, ఝింకిపదర్, ఘాటీకాళువ తదితర గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అటవీ శాఖ సిబ్బంది ఆయా గ్రామాల్లో మైకు ద్వారా ప్రచారం నిర్వహించి, ప్రజల్ని చైతన్యపరిచారు.పశువుల్ని మేతకు బయటకు వదలొద్దని, ప్రజలు సాయంత్రం నుంచి తెల్లవారే వరకు ఇళ్ల నుంచి బయటకు ఒంటరిగా రావద్దని వారు ప్రచారం నిర్వహించారు. మరోవైపు తన మేకను పులి చంపేసిందంటూ పొన్నాడ గ్రామానికి చెందిన సంబర మల్లిక్ వాపోయాడు. వరి కోతకు వచ్చిన సమయంలో రైతులు పంటల్ని అడవి పందుల నుంచి కాపాడుకునేందుకు రాత్రుళ్లు పొలాల్లో కాపలా ఉంటుంటారని, పులి భయంతో వారెవరూ పొలాలకు వెళ్లడం లేదని కుతారసింగి ప్రాంతవాసులు వాపోతున్నారు.మ్యాటింగ్ సమయం వలన మరింత జాగ్రత్తగా ఉండాలని అటవీ అధికారులు చెబుతున్నారు. పులి సంచారం నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం సరిహద్దు వాసులను పలాస కాశీబుగ్గ రెంజ్ ఆఫీసరు మురళీ కృష్ణ అప్రమత్తం చేశారు. ఒడిశా బరంపురం ప్రాంతంలో పులి సంచరిస్తున్నందున శ్రీకాకుళం జిల్లా వైపు వచ్చే అవకాశం ఉండడంతో ముందస్తు చర్యలకు ఉపక్రమించారు. గట్టి నిఘా పెట్టామని, ప్రజలను అప్రమత్తం చేశామని మురళి కృష్ణ తెలిపారు.

# అటవీ ప్రాంత రోడ్లలో ఫ్లై ఓవర్స్...

ముంబై, నవంబర్ 11,దేశంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా కేంద్రం రోడ్లు, రైలు మార్గల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తోంది. రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా విస్తరిస్తోంది. కొత్త జాతీయ రహదారులను నిర్మిస్తోంది.కేంద్రంలో గడిచిన పదేళ్లలో జాతీయ రహదారుల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా అన్ని రాష్ట్రాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో రోడ్లు నిర్మిస్తోంది. ఇందకు వేల కోట్లు ఖర్చు చేస్తోంది. ఇక కొత్తగా నిర్మించే రహదారులపై అత్యవసర సమయంలో విమానాలు కూడా ల్యాండ్ అయ్యేలా సాంకేతిక పరిజ్ఞానం వాడుతున్నారు. జాతీయ రహదారుల నిర్మాణం కోసం వేల ఎకరాల భూసేకరణ కూడా చేస్తోంది. ఇక రహదారుల నిర్మాణం అటవీ ప్రాంతంలో చేపట్టే సమయంలో గతంలో వన్యప్రాణులు రోడ్డు ప్రమాదాల పడేవి. రోడ్ల నిర్మాణం తర్వాత కూడా చాలా వన్యప్రాణులు వాహనాలు ఢీకొని మరణించాయి. కానీ, తాజాగా కేంద్రం కొత్త రహదారులు అటవీ ప్రాంతంలో నిర్మించాల్సి వస్తే.. ఫ్లై ఓవర్స్ నిర్మిస్తోంది. జంతువుల సంచారానికి ఎలాంటి ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం వందల కోట్లు ఖర్చు చేస్తోంది. తాజాగా మహారాష్ట్రలో ప్రారంభించిన జాతీయ రహదారిపై ఇలాగే ఫ్లై ఓవర్లు నిర్మించింది. సమృద్ధి మహా మార్గ్ ఎక్స్ ప్రెస్‌వే పైన జంతువులు రోడ్లు దాటేలా ఓవర్ పాస్ రోడ్డు నిర్మించింది.ఇక మంచిర్యాల నుంచి చంద్రాపూర్ వరకు రహదారిని విస్తరిస్తోంది. ఈ పనులతో పులులు, ఇతర వన్యప్రాణులకు ఇబ్బందులు కలుగకుండా సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. వాంకిడి?మహారాష్ట్ర సరిహద్దుతోపాటు రెబ్బెన వద్ద ఓవర్ పాస్‌లు నిర్మిస్తోంది. ఈ ఎకో బ్రిడ్జితో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం ఉండదు. జంతువుల సంచారానికి కూడా ఇబ్బంది కలుగదు. రహదారి పైనుంచి జంతువులు వెళ్లేలా రోడ్డు నిర్మిస్తున్నారు. అటవీ శాఖ సహకారంతో ఈ రోడ్డు, ఓవర్ పాస్‌లు నిర్మిస్తోంది.కొత్త జాతీయ రహదారులన్నీ నేషనల్ హైవే అథారిటీతో కలిపి కేంద్రం నిర్మిస్తోంది. ఈ క్రమంలో జంతువుల సంరక్షణకు అధికా ప్రాధాన్యం ఇస్తోంది. మహారాష్ట్రలో జంతువులు, పులలల సంచారం ఎక్కువ. చంద్రాపూర్‌లోని తడోబా, అంథేరి పులుల సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. వీటి మధ్య నుంచే రహదారులు ఉన్నాయి. వాహనాల రాకపోకలతో వన్యప్రాణులు స్వేచ్ఛగా తిరగలేకపోతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రానికి లేఖలు రాశాయి. ఈ విషయమై నేషనల్ హైవే అథారిటి, వైల్డ్ లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఓ నిర్ణయానికి వచ్చాయ పులుల సంరక్షణకు ఇబ్బందులు లేకుండాడ పర్యావరణ వంతెనలు నిర్మించాలని నిర్ణయించాయి.మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లాలో ఉన్న తడోబా?అంథేరి టైగర్ రిజర్వు నుంచి తెలంగాణలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని అడవులను కలుపుతూ టైగర్ కారిడార్‌కు పులుల సంచారం కోసం కనెక్టివిటీ పెంచేందకు ప్రాణహిత నదిపై వంతెనలు నిర్మించారు. జిల్లా సరిహద్దులో 72 కిలోమీటర్లు నది ప్రవహిస్తుంది. దీంతో వంతెనల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా.. నేషనల్ వైల్డ్ లైఫ్ నుంచి అనుమతి రాలేదు. దీంతో ఎకో వంతెన నిర్మాణానికి ఓకే చెప్పింది.

# సింహాగిరిపై వెలుగుతున్న శంఖుచక్రాలు

విశాఖపట్నం సింహాచలం సింహాగిరి శిఖ రంపై సుమారు కోటి 50 లక్షల రూపాయలుతో ఏర్పాటు చేసిన శనీఖు చక్ర నామాలు భక్తులను తన్మయపరుస్తున్నాయి. సింహా చలం ఆణువంశిక ధర్మకర్త పూస పాటి అశోక్ గజపతిరాజు వేద మంత్రాలు సాక్షిగా ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా దాతలను అశోక్ గజపతిరాజు శాలువా కప్పి సత్కరించారు. ఇవీ ప్రతి రోజు రాత్రి సమయంలో వెలుగుతాయనీ తెలిపారు.

# ఆ రెండు పార్టీల మధ్య సోషల్ వార్...



గుంటూరు, నవంబర్ 11 అధికార టీడీపీ, వైసీపీ మధ్య ట్వీట్ల వార్ నడుస్తోంది. అటు సోషల్ మీడియాలో దుష్ప్రచారం, దారుణమైన పోస్టింగ్ పెట్టిన వారిపై పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. సోషల్ మీడియాలో ట్రోలింగ్, దారుణమైన ప్రచారం, వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ చేసిన పోస్టులపై ఏపీ పోలీసులు ఫోకస్ చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోం మంత్రి వంగలపూడి అనిత కూడా తాము సైతం బాధితులమేనని.. అందుకే వీటిని సీరియస్ గా తీసుకుని, బాధ్యతలపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు వైసీపీ, టీడీపీ సోషల్ మీడియా వార్ కొనసాగుతోంది.సోషల్ మీడియాలో మురికి పోస్టులు పెడితే ఊరుకునేది లేదు.. చర్యలు తప్పవు.. ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే చర్యలు మొదలవుతున్నాయి. ఇప్పటికే 1500కు పైగా సోషల్ మీడియా అకౌంట్స్‌ను వివాదాస్పదమైనవిగా గుర్తించిన పోలీసులు.. 100 మందికి పైగా ఖాతాదారుల్ని అదుపులోకి తీసుకున్నారు. కేవలం నోటీసులిచ్చి వదిలేస్తారని భ్రమపడొద్దంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అటు.. మాజీ సీఎం జగన్‌పై ఫేక్ ప్రచారం చేస్తున్నారంటూ.. విశాఖలో నిరసనకు దిగారు వైసీపీ నేతలు. కేవలం టీడీపీ-జనసేన నేతలపై పెట్టిన పోస్టుల్నే చూడ్డం తగదని, జగన్‌పై సోషల్ మీడియాలో జరిగిన అసత్య ప్రచారం సంగతేంటని రివర్స్ గేర్ వేస్తోంది వైసీపీ. వైసీపీ నేతలపై జరిగిన ట్రోలింగ్ చూశారా అంటూ ఆధారాలతో సహా గుంటూరు ఎస్పీకి ఫిర్యాదు చేశారు మాజీ మంత్రి అంబటి రాంబాబు. తమ కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని, తీవ్రవాదుల్లా హింసిస్తున్నారని ఆరోపించారు.ఎవర్నీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఏకంగా డీజీపీ నుంచే వార్నింగ్ వచ్చేసింది కనుక.. యాక్షన్ కూడా అదే రేంజ్‌లో మొదలైంది. రాష్ట్రస్థాయి ప్రముఖనేతల పర్సనల్ అసిస్టెంట్లకు సైతం నోటీసులు వెళ్లాయి. ఈ మొత్తం వ్యవహారాన్ని హోం మంత్రి అనిత దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. హైకోర్టులో వరుస కేసులు రిజిస్టర్ కావడంతో.. ముఖ్యమంత్రి సైతం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుని రివ్యూ చేస్తున్నారు.సోషల్‌మీడియాలో అసభ్య పోస్టులు పెట్టే వాళ్లకు మరోసారి సీఎం చంద్రబాబు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టేది లేదన్నారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రౌడీలు రాజకీయ ముసుగులో ఉన్నారు.. వాళ్ల ముసుగులు తీస్తామన్నారు. లాలూచీ పడే అధికారులపైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా తప్పుడు ధోరణితో ఉంటే.. ఇప్పటికైనా మానుకోండి.. మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటామంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఫేక్ అడ్రస్‌లతో పోస్టులు పెట్టే వాళ్లను వదిలిపెట్టమని.. వైసీపీ నేతల కుటుంబాలపై పోస్టులు పెట్టినా వదిలిపెట్టమంటూ వార్నింగ్ ఇచ్చారు.నిక్కర్ మంత్రి లోకేష్, నువ్వు మంత్రివి ఎలా అయ్యావు? సీఎం కార్యాలయంలో పెన్నులు, పేపర్ల కోసం కోట్లు దుర్వినియోగం అంటూ దుష్ప్రచారం చేస్తున్న నిన్ను ఏ జైల్లో పెట్టాలి? నీకు ఏ శిక్ష వేయాలని వైసీపీ ఎక్స్ ఖాతాలో ప్రశ్నించింది. నీ బతుకంతా కూడా వైయస్ జగన్ పై, గత వైసీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడమేనా? నిక్కర్ మంత్రీ.. ప్రతిసారీ నీ అజ్ఞానాన్ని ఇలా బయటపెట్టుకోవడానికి సిగ్గుగా లేదా? అని లోకేష్ ట్వీట్ కు వైసీపీ ఘాటు రిప్లై ఇచ్చింది. ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం అంటే అక్కడే ఐదారుగురు ప్రిన్సిపల్ సెక్రటరీలు.. వాళ్ల దగ్గర స్టాఫ్ ఉంటారు. వారు రాష్ట్ర పరిపాలనను పర్యవేక్షిస్తుంటారు.ఏపీ మంత్రి నారా లోకేష్ ను నిక్కర్ మంత్రి అని వైసీపీ అధికారిక ఎక్స్ ఖాతాలో చేసిన పోస్ట్ దుమారం రేపుతోంది. మాజీ సీఎం జగన్ ను అసెంబ్లీ అంటే భయపడే పులివెందుల పిల్లి అని, కట్ డ్రాయర్ ఎమ్మెల్యే అంటూ టీడీపీ సైతం అదే స్థాయిలో బదులిచ్చింది. నీకు ఆత్రం ఎక్కువ తప్ప, ఏమి చెప్తున్నావో నీకే అర్థం కావటం లేదు.. ఒక పక్క పెన్నులు, పేపర్ల కోసం కోట్లు ఖర్చు పెట్టలేదు అని జగన్ అంటాడు, ఇంకో పక్క స్టాఫ్ ఎక్కువ ఉన్నారు కాబట్టి ఖర్చు పెట్టాను అంటావ్. బుర్రలో గుజ్జు పెంచుకునే మాత్రలు వాడాలని, రూ.9.84 కోట్లతో కొన్న పెన్నులతో స్క్రిప్ట్ ఎలా రాయాలో నేర్చుకోవాలంటూ టీడీపీ పోస్ట్ చేసింది. ఏపీ మంత్రి నారా లోకేష్ చేసిన ట్వీట్ తో టీడీపీ వర్సెస్ వైసీపీ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఇంతకీ నారా లోకేష్ ఏమన్నారంటే.. ఏపీ విద్యార్థులకు ఓ ప్రశ్న. మీరు వాడే పెన్ను ధర ఎంత ఉంటుంది చెప్పాలని లోకేష్ ప్రశ్న అడిగారు. వైఎస్ జగన్ అయితే తాడేపల్లి ప్యాలెస్ లో పేపర్లు, పెన్నులకు ఏకంగా రూ.98,400,000 (రూ.9 కోట్ల 84 లక్షలు) ఖర్చు చేశారు. ఈ మొత్తాన్ని సరిగ్గా ఖర్చు చేసింటే ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్ కు బాటలు పడేవని లోకేష్ ట్వీట్ చేశారు.ఏపీ సీఎంఓలో స్టేషనరీ, నాన్ స్టేషనరీ ఖర్చులు కలిపి మొత్తం రూ.9.84 కోట్లు ఖర్చు చేశారంట, వైఎస్ జగన్ నిజంగానే పెన్నుతో రాస్తున్నారని భావిస్తున్నారా అని లోకేష్ ఏపీ విద్యార్థులను అడుగుతూ మాజీ సీఎంపై సెటైర్లు వేశారు. ఈ ట్వీట్ వైసీపీ శ్రేణులకు ఆగ్రహం తెప్పించడంతో సోషల్ మీడియాలో ట్వీట్ వార్ మళ్లీ మొదలైంది.

# వైసీపీ నేతలపై వేటు తప్పదా..



కడప, నవంబర్ 11, కూటమి ప్రభుత్వం ఏర్పటి నిండా అయిదు నెలలు కాలేదు. అప్పుడే ఎన్నికలు దగ్గరపడ్డట్లు .. మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనని అప్పుడు అందరి లెక్కలు తేలుస్తామని జగన్ హెచ్చరిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలా వ్యవహరించారలో ఇప్పుడు కూడా అదే ఒంటెద్దు పోకడ పోతూ సొంత పార్టీ వారి నుంచే విమర్శలు మూటగట్టుకుంటున్నారు. వరుసగా అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోతే అనర్హత వేటు పడుతుందని తెలిసి కూడా తన పార్టీ అసెంబ్లీని బాయ్‌కాట్ చేస్తుందని ప్రకటించి వైసీపీ ఎమ్మెల్యేలను ఉలిక్కిపడేలా చేశారు.వైసీపీ అధ్యక్షుడు జగన్ లో ఓటమి తర్వాత కూడా మార్పు కనిపించడం లేదు. ఘోర పరాజయం తర్వాత కూడా సొంత పార్టీ వారికి కనీస వాల్యూ ఇవ్వడం లేదు. అధికారంలో ఉన్నప్పుడు ఎలా ఉన్నారో ఓటమి తర్వాత కూడా అలాగే ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారన్న విమర్శలు వైసీపీలోనే వినపడుతున్నాయి. జగన్ ఎక్కువ సమయం ఒంటరిగా ఉండటానికే ఇష్టపడుతున్నారు. ఆయనకు పార్టీ విషయాలను, నిర్ణయాలను నేతలతోపంచుకునే ఉద్దేశ్యం లేనట్లే కనిపిస్తుంది. ఏ పార్టీలోనైనా నాయకుడు పార్టీ నేతలతో చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు. ప్రాంతీయ పార్టీల్లోనూ పొలిట్ బ్యూరోలు వంటివి ఉంటాయి. వైసీపీలో ఇవేమీ కనిపించవు. ముందు నుంచి అంతే. జగన్ అనుకున్నది అనుకున్నట్లే జరగాలి. తాజాగా ఆయన తీసుకున్న రెండు నిర్ణయాలు మరోసారి ఆయన వైఖరిని స్పష్టం చేస్తున్నాయి. అదే వైసీపీలో చర్చనీయాంశంగా మారింది. తలపండిన సీనియర్ నేతలు ఎందరో వైసీపీలో ఉన్నారు. వారందరినీ సంప్రదించి నిర్ణయాలు తీసుకునే సంప్రదాయం మాత్రం వైసీపీలో లేదు. అదే అనేక మంది నేతలకు రాజకీయంగా ఇబ్బందిగా మారిందంటున్నారు . పలువురు సీనియర్లు పార్టీని వీడి పోతున్నా.. జగన్ ఏకపక్ష ధోరణి మాత్రం మానుకోవడం లేదు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నట్లు జగన్ ప్రకటించారు. ఇక అసెంబ్లీ సమావేశాలను తనతో పాటు ఎమ్మెల్యేలు కూడా బహిష్కరిస్తారని పేర్కొన్నారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు గుంటూరు, కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను వైసీపీ బహిష్కరించింది. అందుకు కార్యకర్తల అరెస్టులను కారణంగా పేర్కొంది. అయితే గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచిన తర్వాతనే టీడీపీకి ఊపిరి వచ్చిందన్న విషయాన్ని వైసీపీ అధ్యక్షుడు మర్చిపోయారు. ఆ క్రమంలో జగన్‌కు ఓటమి భయం పట్టుకుందని స్పష్టమైందంటున్నారు.ఇక అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండాలని జగన్ ఫిక్స్ అయ్యారు. 2024 శాసనసభ ఎన్నికల్లో వైసీపీ నుంచి పదకొండు మంది మాత్రమే గెలిచారు. వారితో ఏమాత్రం సంప్రదించకుండా ఒక ప్రెస్ మీట్ పెట్టి తాము అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉన్నామని ప్రకటించడం పార్టీలో చర్చనీయాంశమైంది. సిట్టింగ్ వైసీపీ ఎమ్మెల్యేలలో కూడా ఈ నిర్ణయం కొంత అసంతృప్తికి దారి తీస్తుంది. కానీ జగన్ మాత్రం అధికారంలో ఉన్న తరహాలోనే వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి.అసెంబ్లీలో ప్రతిపక్ష పార్టీగా తాము తప్ప వేరే వారు లేరని.. తమను ప్రతిపక్షంగా ఎందుకు గుర్తించడం లేదని వైసీపీ అధినేత జగన్ ప్రశ్నించారు. తమను ప్రతిపక్షంగా గుర్తించనపుడు అసెంబ్లీకి వెళ్లి లాభమేంటన్నారు. తనను ప్రతిపక్ష నేతగా గుర్తించడం లేదంటే.. మైక్‌ను ఇవ్వబోమని అధికార పక్షం చెప్పినట్లేనని జగన్ చిత్రమైన లాజిక్ వినిపిస్తున్నారు. ప్రశ్నిస్తామనే భయంతోనే తమను ప్రతిపక్షంగా గుర్తించడం లేదని విమర్శిస్తున్నారు.అసెంబ్లీలో కనీసం పది శాతం సీట్లు ఉన్న పార్టీకే ప్రతిపక్షహోదా ఇస్తారు. ముందు నుంచి అదే సంప్రదాయం కొనసాగుతుంది. ఆ లెక్కన వైసీపీకి హోదా కావాలంటే కనీసం 18 మంతి ఎమ్మెల్యేలు ఉండాలి. కాని అయిదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ మాత్రం ఆ విషయం తెలియనట్లు మంకుపట్టు పడుతూ విమర్శల పాలవుతున్నారు.మరోవైపు జగన్ చెల్లెలు షర్మిల సైతం జగన్ నిర్ణయాన్ని తప్పుపట్టారు. అసెంబ్లీకి వెళ్లనివారు ఎవరైనా రాజీనామా చేయాల్సిందేనని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ అయినా, వైసీపీ ఎమ్మెల్యేలైనా రాజీనామా చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదని జగన్ ప్రకటించడంపై షర్మిల తీవ్రంగా ఫైర్ అయ్యారుబాయ్‌కాట్ నిర్ణయంపై అటు సొంత ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నా.. ఇతర పక్షాలు ఎన్ని విమర్శలు చేస్తున్నా జగన్ పట్టించుకునే పరిస్థితి కనపడదు. అయితే ఆయన ఇక్కడ చిన్నలాజిక్ మిస్ అవుతున్నారు. అసలు ఈ టర్మ్‌లో అసెంబ్లీకే రామని ఆయన ప్రకటించారు. నిర్దిష్ట గడువులోగా ఏ ఎమ్మెల్యే అయినా అసెంబ్లీకి హాజరు కాకపోతే చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కి ఉంటుంది. సరైన రీజన్ చూపించకుండా ఎగ్గొడితే అనర్హత వేటు వేస్తారు. అందుకే పక్క రాష్ట్రంలో అసెంబ్లీకి ముఖం చాటేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరు నెలలు తిరిగే సరికి బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు సభలో ప్రత్యక్షమయ్యారు. మరి ఆ విషయం తెలియనట్లు జగన్ బాయ్‌కాట్ నిర్ణయం ప్రకటించారు. తనతో పాటు మిగిలిన పది మంది ఎమ్మెల్యేలను కూడా రిస్క్‌లో పడేస్తున్నారు. మరి అనర్హత వేటు భయంతో ముున్ముందు అసెంబ్లీకి హాజరైతే అప్పుడేం సమాధానం చెప్తారో చూడాలి

# సౌత్ లో యూత్ పాలిటిక్స్....

దక్షిణాది రాజకీయాలు దేశంలోనే ప్రత్యేకం. ఎందుకంటే జాతీయ పార్టీలకు ఇక్కడ ప్రాధాన్యం ఉండదు. అన్ని చోట్లా ప్రాంతీయ పార్టీలే కీలకంగా వ్యవహరిస్తూ ఉంటాయి. ఈ ప్రాంతీయ పార్టీల నాయకత్వం సహజంగానే కుటుంబాల చేతుల్లో ఉంటుంది. ఒకరి తర్వాత ఒకరు ఆ కుటుంబం నుంచే వారసులుగా వస్తూంటారు. ఈ సారి దక్షిణాది రాష్ట్రాల్లో ఈ వారసులు ఉదయించడం కాస్త ఎక్కువగా ఉండనుంది. సీనియర్ నేతలంతా రిటైర్మెంట్ వయసు దగ్గర పడటంతో వారసుల్ని యువనేతల్ని ప్రోత్సహించబోతున్నారు. తెలంగాణలో రాజకీయాలు ఇప్పటికే స్పష్టమైన మార్పులు వస్తున్నాయి. రాజకీయాల్లో సూపర్ సీనియర్ అయిన కేసీఆర్ ఇక తెర వెనుకనే ప్రధాన పాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయి. మరో నాలుగేళ్ల తర్వాత వచ్చే జమిలీ ఎన్నికల నాటికి ఆయన నేరుగా ఫీల్డ్ లోకి వచ్చే అవకాశాలు తక్కువగానే ఉండవచ్చు. మొత్తం బాధ్యత కేటీఆర్, కవితలకే అప్పగించవచ్చు. అందుకే ఇప్పటికే వారికి పూర్తి స్థాయిలో ప్రతిపక్ష పాత్ర పోషించేందుకు అవకాశం ఇస్తున్నారు. తను సలహాలకే పరిమితమవుతున్నారు. ముందు ముంద కొన్ని సార్లు ప్రజల ముందుకు వచ్చినా కీలక పాత్ర కేటీఆర్‌దే అవుతుంది. కాంగ్రెస్ పార్టీలోనూ రేవంత్ హవా కొనసాగనుంది. బీజేపీలో బండి సంజయ్ వంటి వారే కీలక పాత్ర పోషిస్తారు. అంటే సంప్రదాయ సీనియర్ నేతలు తెర వెనక్కి వెళ్లిపోయినట్లే.ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడు నాలుగు దశాబ్దాలుగా రాజకీయం చేస్తున్నారు. అప్పట్నుంచి ఆయనకు పోటీగా చాలా మంది వచ్చారు. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇలా ప్రత్యర్థులు వస్తూనే ఉన్నారు. మరో వైపు చంద్రబాబు మాత్రమే ఉంటున్నారు. తాను మొదటి సారి సీఎం అయినప్పుడు జగన్ నిక్కర్లేసుకుని ఆడుకుంటూ ఉంటారని చంద్రబాబు సెటైర్లు వేస్తూంటారు. చంద్రబాబు రాజకీయాల్లో మాస్టర్. కాలానికి తగ్గట్లుగా యువతతో పోటీ పడుతూ ఆయన ఎప్పటికప్పుడు బౌన్స్ బ్యాక్ అవుతూనే ఉన్నారు. కానీ ఆయన వచ్చే ఎన్నికల నాటికి ఎంత యాక్టివ్ గా ఉంటారో చెప్పడం కష్టం. ఆయన వయసు అప్పటికి ఎనభై దరిదాపుల్లోకి చేరుతుంది. ప్రత్యక్ష రాజకీయాల్లోనే ఉన్నా.. ఇప్పటిలా ఆయన నేరుగా క్షేత్ర స్థాయి రాజకీయాలు చేయలేకపోవచ్చు. ఆ బాధ్యతను నారా లోకేష్ తసుకుంటున్నారు. ఇక వైఎస్ వారసుడిగా తెరపైకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి .. ఇప్పటికే ఓ సారి సీఎంగా చేశారు. ముప్ఫై ఏళ్లు నిరాటంకంగా సీఎంగా ఉండాలని ఆయన అనుకన్నారు కానీ .. మొదటికే మోసం వచ్చింది. పవన్ కల్యాణ్ కూడా ఇప్పుడు రేసులో ఉన్నారు. కూటమిలో ఉన్నారు కాబట్టి ఆయన సీఎం పదవిపై ఏమీ చెప్పకపోవచ్చు కానీ రాజకీయాల్లో ఎవరి లక్ష్యమైన ఉన్నతమైన పదవే. అందుకే.. వచ్చే ఎన్నిల నాటికి చంద్రబాబు..తెర వెనుక కీలక పాత్ర పోషిస్తే..తెర ముందు మాత్రం లోకేష్, జగన్, పవన్ లే పోటీ పడనున్నారు. అంటే ఏపీలోనూ యూత్ రాజకీయం నడుస్తుందన్నమాట. తమిళనాడులో వారసత్వ రాజకీయాలకు చాలా ప్రత్యేకత ఉంది. జయలలితకు వారసులు లేకపోడవంతో అన్నాడీఎంకేకు యువనేతల కొరత వచ్చింది. కానీ కరుణానిధి వారసుడిగా స్టాలిన్ తెరపైకి వచ్చారు. ఇప్పుడు స్టాలిన్ వారసుడిగా ఉదయనిధి కూడా వచ్చేశారు. సినీ నిర్మాతగా, హీరోగా తమిళ సినీ పరిశ్రమలో మంచి పేరు తెచ్చుకున్న ఉదయనిధి తాత, తండ్రి వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని భవిష్యత్ డీఎంకే యువనేతగా ఎదుగుతున్నారు. మొదట డీఎంకే యువత విభాగానికి నాయకత్వం వహించారు. గత ఎన్నికల్లో అసెంబ్లీకి ఎన్నికయ్యారు. మంత్రి పదవి కూడా వచ్చింది. ఇప్పుడు ఏకంగా డిప్యూటీ సీఎం పోస్టులోకి వెళ్లిపోయారు. తన వారసుడిగా ఉదయనిధిని స్టాలిన్ అనధికారికంగా ఖరారు చేసినట్లే అనుకోవాలి. స్టాలిన్‌కు ఇప్పటికే వయసు 70 దాటిపోయింది. తమిళ రాజకీయాల్లోకి కొత్తగా దళపతి విజయ్ వస్తున్నారు. దళపతి విజయ్ సీనియర్ హీరో. ఆయనకు తమిళనాడు వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. ఆయన భవిష్యత్ లో కీలక నేతగా ఎదిగే అవకాశం ఉంది. ఎందుకంటే.. తమిళనాట వ్యక్తి ప్రాధాన్య రాజకీయాలు ఎక్కువే. అలాగే ఉదయనిధి స్టాలిన్‌కు రాజకయంగా ఫాలోయింగ్ ఉంది. సినిమాల్లోనూ ఆయన మంచి పేరు తెచ్చుకున్నారు.కానీ విజయ్ లాగా మాస్ ఇమేజ్ వచ్చే సినిమాలు చేయలేదు. కానీ అనుచరులకు మాత్రం లోటు లేదు . అందుకే తమిళనాడులో వచ్చే రాజకయం అంతా ఈ ఇద్దరి మధ్య హోరాహోరీ పోరుతోనే ఉంటుంది. అంటే తమిళనాడులోనూ యువ రాజకియమే నడవనుంది. దక్షిణాదిలో ఎంతో మంది సీనియర్లు దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు వారిలో చాలా మంది యాక్టివ్ గా ఉన్నట్లే. చంద్రబాబు నాయుడు, కేసీఆర్ , స్టాలిన్ వంటి వారు వచ్చే ఎన్నికల నాటికి క్షేత్ర స్థాయిలో ఇప్పుడున్నంత చురుకుగా పని చేయలేకపోవచ్చు. కానీ యువనేతలు మాత్రం రాజకీయ రంగాన్ని దున్నేయగలరు. వారసులే కాదు.. సొంతంగా రాజకీయాల్లోకి ఎదిగిన వారు కూడా తమదైన ముద్ర వేసే అవకాశం ఉంది.

## రేవంత్‌కు సవాల్ విసరబోతున్న కేసీఆర్..



హైదరాబాద్, నవంబర్ 11, కేసీఆర్ కార్యకర్తలతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే తాను ఫీల్డులోకి వస్తున్నట్లు కేసీఆర్ చెప్పారు. భూపాలపల్లిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని, ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు తప్పకుండా వస్తానని వారికి హామీ ఇచ్చారు.చాలా కాలం తరువాత కేసీఆర్ ఫొటో పేపర్లలో కనిపించింది. కేసీఆర్ మాటలు మీడియాలో వినిపించాయి. కేసీఆర్ వ్యాఖ్యలు పేపర్లలో ప్రచురితమయ్యాయి. కొన్ని నెలల తరువాత కేసీఆర్ కార్యకర్తలతో మాట్లాడుతున్నట్లు వీడియోలు, ఫొటోలు బయటకు రావడంతో ఆయన అభిమానుల్లో సంతోషం కనిపించింది. నిన్న పాలకుర్తి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కేసీఆర్ భేటీ అయ్యారు. అయితే.. ఒకప్పుడు సింహంలా మీడియా ముందుకు వచ్చి మాట్లాడే కేసీఆర్‌ను నిన్న చాటుమాటుగా వీడియో తీస్తూ పోస్ట్ చేశారు. అయితే.. ఎవరో ఓ కార్యకర్త చాటుమాటుగా ఈ వీడియో తీసి పోస్ట్ చేసినట్లుగా కనిపించింది.కేసీఆర్ కార్యకర్తలతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే తాను ఫీల్డులోకి వస్తున్నట్లు కేసీఆర్ చెప్పారు. భూపాలపల్లిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడని, ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు తప్పకుండా వస్తానని వారికి హామీ ఇచ్చారు. అంతేకాకుండా.. కూల్చేందుకే ప్రజలు కాంగ్రెస్ అధికారాన్ని ఇచ్చారా అని నిలదీశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఈ టైమ్ పాస్ ముచ్చట్లు ఏందని నిలదీశారు. బీఆర్ఎస్ కార్యకర్తలెవరూ కేసులకు భయపడవద్దని, జైళ్లకూ బెదరవద్దని పిలుపునిచ్చారు. లోపలేస్తాం.. కూలగొడతాం.. ప్రభుత్వంలో వారు మాట్లాడే మాటలు ఇవేనా అని ప్రశ్నించారు. 'మేం తిట్టలేమా.. మేం తిట్టడం స్టార్ట్ చేస్తే ఈ రోజు మొదలు పెడితే రేపటివరకూ తిట్టగలం' అని హెచ్చరించారు. అయితే.. ప్రజల్లోకి వస్తానని కేసీఆర్ చెప్పడంతో ఇక బీఆర్ఎస్ ఫ్యామిలీలో ఒక్కసారిగా ఆనందం వెల్లివిరిసింది. మరోవైపు.. కేసీఆర్ వ్యాఖ్యల వెనుక ఉన్న మర్మం కూడా వేరే అన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే రేవంత్ తన దూకుడును పెంచారు. రోజురోజుకూ పెంచుతూనే ఉన్నారు. అటు కేటీఆర్‌ను సైతం అరెస్టు చేస్తారన్న ప్రచారం మరింత జోరందుకుంది. మరోవైపు రేవంత్ దూకుడు ముందు కేటీఆర్, హరీశ్ ఏమాత్రం ప్రభావం చూపలేకపోతున్నారని టాక్ ఉంది. కేటీఆర్ రేవంత్ రెడ్డికి తగిన స్థాయిలో కౌంటర్ ఇవ్వడంలో ఫెయిల్ అయ్యారనే టాక్ ఉంది. ఈ క్రమంలో కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తారా లేదా అన్న ఆసక్తి కూడా నెలకొంది. ఒకవేళ కేటీఆర్‌ను అరెస్ట్ చేసే అవకాశాలు ఉండడంతోనే కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారా అన్న అభిప్రాయాలూ వ్యక్తం అవుతున్నాయి.చాలా సందర్భాల్లో కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాళ్లు విసిరారు. అసెంబ్లీకి రావాలని తొడగొట్టారు. కానీ.. కేసీఆర్ మాత్రం ఏనాడూ అసెంబ్లీకి వచ్చిందిలేదు. దాంతో బీఆర్ఎస్ రేవంత్‌తో పోటీపడలేకపోయిందన్న వాదనలూ వినిపించాయి. అయితే.. రేవంత్‌కు ఇక నుంచి అలాంటి అవకాశం ఇవ్వొద్దనే కేసీఆర్ ఈ నిర్ణయానికి వచ్చారని తెలుస్తోంది. మరోవైపు.. శీతాకాల అసెంబ్లీ సమావేశాలకు ఆయన హాజరయ్యే అవకాశాలు సైతం ఉన్నట్లుగా ప్రచారం వినిపిస్తోంది. ఇప్పటివరకు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కేటీఆర్ కన్నా హరీశ్ రావే యాక్టివ్‌లో ఉన్నారు. అయితే.. ఇన్ని రోజులు కేటీఆర్‌కు చాన్స్ ఇవ్వడానికే కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు పరిమితం అయ్యారని, ఇప్పుడు బయటకు రావాల్సిన పరిస్థితి వచ్చిందని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నారు. సంక్రాంతి తరువాత కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## టెలికాం ఆపరేటర్లపై ట్రాయ్ కొరడా...


ముంబై, నవంబర్ 11, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా టెలికాం ఆపరేటర్లు తమ సిమ్ కార్డ్ వినియోగదారుల డేటాను భద్రపరచడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తోంది దేశంలో సైబర్ మోసాల కేసులు శరవేగంగా పెరుగుతున్నాయి. ప్రజలను మోసం చేసేందుకు సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త టెక్నిక్ లను అవలంభిస్తున్నారు. ప్రభుత్వం కూడా ఈ మోసాలను అరికట్టేందుకు అనేక కార్యాచరణ ప్రణాళికలు అమలు చేస్తూ వాటి నుంచి బయటపడేందుకు నిరంతరం ప్రయత్నిస్తోంది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా టెలికాం ఆపరేటర్లు తమ సిమ్ కార్డ్ వినియోగదారుల డేటాను భద్రపరచడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో టెలికాం కంపెనీల కస్టమర్లు మోసగాళ్ల నుండి తప్పించుకోవడం సులభం కానుంది. సిమ్ కార్డులకు సంబంధించిన నిబంధనలు అమల్లోకి వచ్చాయి. ఫేక్ కాల్స్, మెసేజ్‌ల నివారణకు నిబంధనలు మార్చిన ప్రభుత్వం.. ఫేక్ కాల్స్ నియంత్రించాలని టెలికాం ఆపరేటర్లకు ఆదేశాలను సైతం జారీ చేసింది. సైబర్ కేటుగాళ్లు ఫేక్ కాల్స్, మెసేజ్ ల ద్వారా ప్రజలను మోసం చేసి వారి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. కొత్త నిబంధనల ప్రకారం ఫోన్‌కి వచ్చే కాల్స్, మెసేజ్‌లను టెలికాం ఆపరేటర్లు ముందే స్క్రీనింగ్ చేస్తారు. ఈ నంబర్లలోని కొన్ని కీలకపదాలను గుర్తించడం ద్వారా, ఆ సందేశాలు, కాల్‌లు వెంటనే బ్లాక్ చేయబడతాయి. సిమ్ కార్డ్ వినియోగదారులు ఫిర్యాదు చేసినా ఆ మెసేజులు, కాల్ నంబర్లు బ్లాక్ చేయబడతాయి. మోసాన్ని నిరోధించడంలో ఈ దశలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి.అంతే కాకుండా మొబైల్ యూజర్లకు ట్రాయ్ మరో హెచ్చరికను కూడా జారీ చేసింది. ప్రస్తుతం పెద్ద సమస్యగా తయారైన సైబర్ క్రైమ్స్ విషయంలో మొబైల్ యూజర్లు చాలా జాగ్రత్తగా ఉండాలని 'టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా' హెచ్చరికలు జారీ చేసింది. సైబర్ నేరగాళ్లు బాధితులను మోసం చేయడానికి రకరకాల ఎత్తుగడలు వేస్తుంటారు.

కొన్ని సందర్భాల్లో ఇంటర్నెట్ కనెక్షన్ నిలిపేస్తామని బెదిరిస్తారు. బాధితుడు చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడుత ాన్నాడంటూ పేర్కొంటారు. దీంతో కొందరు అమాయకులు కొందరు భయపడి నేరగాళ్లు చెప్పినట్లు వింటారు, భారీగా డబ్బు ముట్ట జెప్పుతుంటారు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా(ట్రాయ్).. షేర్ చేసిన ఒక వీడియోలో ఇలాంటి స్కామ్‌కు సంబంధించిన సంఘటనను చూడవచ్చు. ప్రతి ఒక్క మొబైల్ యూజర్ తెలియని నంబర్స్ నుంచి వచ్చే కాల్స్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని.. సంచార్ సాథీ పోర్టల్‌ని ఉపయోగించి ఏవైనా అనుమానాస్పద కాల్‌లను నివేదించాలని ట్రాయ్ పేర్కొంది.2024 జనవరి నుంచి ఏప్రిల్ వరకు డిజిటల్ అరెస్ట్ స్కామ్ కారణంగా బాధితులు సుమారు రూ. 120.3 కోట్లు నష్టపోయినట్లు ప్రభుత్వం ప్రకటించింది. అక్టోబర్ 27న మన్ కీ బాత్ 115వ ఎపిసోడ్ సందర్భంగా ప్రధాని మోదీ ఈ సమాచారాన్ని ప్రజలతో పంచుకున్నారు. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ 2024 మొదటి మూడు నెలల్లో దాదాపు 7.4 లక్షల సైబర్ క్రైమ్ ఫిర్యాదులు అందుకున్నట్లు ప్రకటించింది. డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు లేదా సైబర్ నేరగాళ్లు బాధితులకు ఫోన్ చేసి డ్రగ్స్ కు సంబంధించిన నేరంలో మీ ప్రమేయం ఉందని భయపెడతారు. టెక్నాలజీను ఉపయోగించి వీడియో కాల్స్ ద్వారా నకిలీ కోర్టులను, న్యాయమూర్తులను ఏర్పాటు చేస్తున్నారు.

అరెస్టు లేదా చట్టపరమైన చర్యలు తీసుకోకుండా ఉండాలంటే డబ్బు చెల్లించాలని.. భారీ మొత్తంలో దండుకుంటున్నారు. కాబట్టి ఇలా మోసం చేసేవారు మీకు ఎప్పుడైనా ఫోన్ చేసి బెదిరిస్తే.. తప్పకుండా సమీపంలోని పోలీసులకు ఫిర్యాదు చేయాలి. సంచార్ సాథీ పోర్టల్‌ని సందర్శించాలని ట్రాయ్ పేర్కొంది.

## విశాఖ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2024

## మొదటి విడత స్క్రీనింగ్ ప్రదర్శన




హైదరాబద్ లో ఈ నెల 16వ తేదీన సుందరయా విజ్ఞానా కేంద్రం నందు అత్యంత ఘనసీయంగా ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అస్సోసియేషన్ వారు డిసెంబర్ 29 న విశాఖపట్టనమందు అల్లూరి సీతారామరాజు విజ్ఞానా కేంద్రంన నిరవహిస్తున్న 2వ విశాఖ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2024 మొదటి విడత స్క్రీనింగ్ ప్రదర్శన జరగబడుతున్నది.

స్క్రీనింగ్ లో

సాయంత్రం 06:00 గం" లకు In the leef (malayalam)

6:30 ని" లకు Dead Eng ( telugu )

7: 00 గం" లకు Sumam ( kannada )

7:30 ని" లకు %Queserasera ( telugu )

8:00 గం" లకు %In the leef ( hindi )

8:30 ని" లకు %Sagaravasi ( telugu )

మొదలగు చిత్రాలు ప్రదర్శమింపబడుతున్నవి

ఈ కార్యక్రమానికి

గౌరవ ముఖ్య అతిధులుగా

రచయత,నటుడు,దర్శకుడు శ్రీ : తనికెళ్ల భరణి గారు

దాశరధి పిల్మ్ సొసైటీ ప్రెసిడెంట్

శ్రీ : వినయ్ కుమార్ గారు

నటుడు మరియు దాశరధి పిల్మ్ సొసైటీ సెక్రటరీ

శ్రీ : సత్యనారాయణ గారు

సీనియర్ దూరదర్శన్ అనౌన్సర్

శ్రీమతి : విజయదుర్గ గారు

కాగా జ్యూరి సభ్యులు

రచయత్రి శ్రీమతి : జాలాది విజయగారు

హింది చిత్ర దర్శకులు శ్రీ : కపిల్ జోన్ధాలే

డిస్టిబ్యూటర్ శ్రీ : ఎమ్ . శ్రీనివాస్ గారు హాజరు కానున్నారని ఇండియన్ పిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ : పులగం రామచంద్రారెడ్డి గారు అధికారికంగా మీడియాకు తెలియజేసారు

## విద్యకు పేదరికం అడ్డు కాదు

### ప్రభుత్వమిచ్చే అవకాశాలతో ఉన్నత స్థాయికి ఎదగాలి

### పేదింటి బిడ్డలకు పెద్దన్నగా... మనసున్న మారాజు మా సామేలన్న

### పేద విద్యార్థికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మందుల సామేల్



విద్య,వైద్యం విషయంలో అన్నా అంటే.. తానున్నా అని ఆదుకునే మంచి మనసున్న నాయకుడు ఆయన. సమస్య ఏదైనా తన దృష్టికి వచ్చిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ప రి ష్ క రి ం చ డ ం లో ముందుంటున్నాడు మన ఎమ్మెల్యే మందుల సామెల్. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొండగడుపుల మహేశ్వరి అనే నిరుపేద దళిత బిడ్డ

### నష్టపోయాం... ఆదుకోండి... ముఖ్యమంత్రికి ఈ జి ఎం ఎం కాంట్రాక్టు ఉద్యోగుల వినతి




హైదరాబాద్ :ఉద్యోగ భద్రత, పదోన్నతులు కల్పించాలని ఉపాధి కల్పన, మార్కెటింగ్ మిషన్ (ఈజీఎంఎం) కాంట్రాక్టు ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు పంచాయతీరాజ్, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కను ఈజీఎంఎం కాంట్రాక్టు ఉద్యోగులు శ్రీనివాస్, రాజమౌళి, సాయికిరణ్, కిరణ్, బాల్రాజ్ తది తరులు కలిసి వినతిపత్రం సమర్పించారు. హెచ్‌ఆర్ విధానం, సరైన జీతభత్యా లు, పదోన్నతులు లేక తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రాజీవ్ యువకిరణాలు, రాజీవ్ ఉద్యోగశ్రీ అమలు చేసిన ఈజీఎంఎం ఉద్యోగులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో తీవ్రంగా నష్టపోయామని వివరించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ పథకాలైన రాజీవ్ యువ కిరణాలు, రాజీవ్ ఉద్యోగ శ్రీ అమలు పరిచిన ఉద్యోగులు, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటంతో తీవ్రంగా నష్టపోయామని ఈ ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యోగ భద్రత, పదోన్నతులు కల్పించాలని ముఖ్యమంత్రి కి వేడుకోన్నారు.

# బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడు

# పండిత్ మదన్ మోహన్ మాలవ్యా

## -నేడు ఆయన వర్ధంతి

### -దేశానికి ఈయన చేసిన సేవలకు భారతరత్నతో గౌరవించిన కేంద్ర ప్రభుత్వం




పండిత్ మదన్ మోహన్ మాలవ్యా భారతీయ విద్యావేత్త, రాజకీయవేత్త, భారతీయ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న సమరయోధుడు. ఆయనను గౌరవంగా "పండిట్ మదన్ మోహన్ మాలవీయ"గా కూడా పిలుస్తారు. "మహాత్మా"గా కూడా గౌవరింపబడ్డాడు. మాలవ్యా బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడు. ఈయన వారణాసిలో ఈ విశ్వవిద్యాలయాన్ని 1915 లో స్థాపించాడు. ఇది ఆసియాలోనే అతిపెద్ద రెసిడెన్షియల్ విశ్వవిద్యాలయం , ప్రపంచంలోనే పెద్ద విశ్వవిద్యాలయం. ఇందులో 12,000 లకు పైగా విద్యార్థులు కళలు,విజ్ఞానశాస్త్రము, ఇంజనీరింగ్ , టెక్నాలజీ లలో విద్యనభ్యసిస్తున్నారు. మాలవ్యా ఆ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్సలర్ గా 1919 నుండి 1938 వరకు పనిచేశారు. మాలవ్యా భారత జాతీయ కాంగ్రెస్ కు అధ్యక్షునిగా నాలుగు సార్లు (1909, 1913,1919,1932) పనిచేశారు. ఆయన 1934లో కాంగ్రెస్ ను విడిచిపెట్టారు. ఆయన హిందూ మహాసభలో ముఖ్యమైన నాయకునిగా కూడా ఉన్నారు. మాలవ్యా "భారతీయ స్కౌట్స్ , గైడ్స్"కు ఒక వ్యవస్థాపకుడు. ఆయన 1909 లో అలహాబాదు నుండి వెలువడుతున్న ఆంగ్ల పత్రిక లీడర్ పత్రికను స్థాపించారు. ఆయన 1924 నుండి 1946 వరకు హిందూస్థాన్ టైమ్స్కు చైర్మన్ గా ఉన్నారు. ఆయన సేవలు 1936 లో హిందీ ఎడిషన్ ప్రారంభానికి ఉపయోగపడ్డాయి.మాలవ్యా భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక అవార్డు అయిన భారతరత్నకు డిసెంబర్ 24,2014 న ఎంపికైనారు. ఈ అవార్డును ఆయన 125 వ జన్మదినం ముందుగా పొందారు.మాలవ్య 1861, డిసెంబర్ 25న అలహాబాదులో ఒక నిష్ఠలైన హిందూ కుటుంబములో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు మూనాదేవి , బ్రిజ్ నాథ్ లు. వారి పూర్వీకులు మధ్యప్రదేశ్ లోని మాల్వా నుండి వచ్చారు. అందువలన వారు "మాలవీయ"గా పిలువబడతారు. అందువల్ల వారి యింటిపేరు "వ్యాస్"గా అయింది. మాలవ్యాలు బెనార్స్ లోని అగర్వాల్ వర్తకులకు ఇంటి పురోహితులుగా యున్నారు. ఆయన తండ్రి సంస్కృత గ్రంథములను అభ్యసించేవాడు. ఆయన శ్రీమద్భాగవతమును చెప్పి ధనం సంపాదించేవాడు. మాలవ్యా సంప్రదాయకంగా రెండు సంస్కృత పాఠశాలలో విద్యాభ్యాసం చేశాడు. ఆ తరువాత ఆయన ఆంగ్ల పాఠశాలలో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించాడు. మాలవ్యా తన విద్యాభ్యాసాన్ని హరదేవా ధర్మ జ్ఞానోపదేశ పాఠశాలలో కొనసాగించాడు. అచట ఆయన ప్రాథమిక విద్యను పూర్తిచేశాడు.ఆ తరువాత ఆయన వైద వర్ధిని సభ నదుపుతున్న పాఠశాలలో చేరాడు. ఆ తరువాత అలహాబాదు జిల్లా పాఠశాలలో చేరారు. అచట ఆయన "మకరంద్" అనే కలం పేరుతో కవిత్వం వ్రాయడం ప్రారంభించాడు. ఆ కవితలు వివిధ జర్నల్స్, మ్యాగజెన్లలో ప్రచురితమైనాయి. మాలవ్యా 1879 లో ముయిర్ సెంట్రల్ కాలేజీ నుండి మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. ఆ కళాశాల ప్రస్తుతం అలహాబాదు విశ్వవిద్యాలయంగా ప్రసిద్ధి చెందినది.హారిసన్ కాలేజి ప్రిన్సిపాల్ మాలవ్యాకు నెలసరి ఉపకార వేతనాన్ని అందించేవారు. మాలవ్యా కలకత్తా విశ్వవిద్యాలయం నుండి బి.ఎ.లో పట్టభద్రులైనారు. ఆయన సంస్కృతంలో ఎం.ఎ చేయాలనుకున్నప్పటికీ ఆయన కుటుంబ పరిస్థితులు సహకరించలేదు. ఆయన తండ్రి ఆయనను కూడా తన వృత్తిలోనికి సహాయకునిగా తీసుకుని వెళ్ళేవాడు. జూలై 1884 లో మదన్ మోహన్ మాలవ్యా తన ఉద్యోగ జీవితాన్ని అలహాబాదు ఉన్నత పాఠశలలో ఉపాధ్యాయునిగా చేరి ప్రారంభించారు. బ్రిటిష్ రాజ్యంలో భారత భవిష్యత్తును నిర్థారించడానికి ఏర్పాటైన సైమన్ కమీషన్ను వ్యతిరేకించడానికి లాలా లజపతి రాయ్, జవహర్ లాల్ నెహ్రూ ఇంకా ఇతర స్వాతంత్ర్య సమరయోధులతో కలిశాడు. 1931లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మహాత్మా గాంధీతో కలిసి కాంగ్రెసు పార్టీకి ప్రాతినిధ్యం వహించాడు. 1922-23 లో హిందు మహాసభ అధ్యక్షుడుగా చేశారు"సత్యమేవ జయతే" అనే నినాదాన్ని వ్యాపింపచేసాడు. అతడు గొప్ప విద్యావేత్త, కర్మయోగి, భగవద్గీతను పాటించెను. సమకాలిక నాయకుల వలే కులమత భేదములను పోగొట్టడానికి ప్రయత్నించాడు. జీవితకాలం మొత్తం బ్రహ్మచారిగానే గడిపిన మాలవ్య 12 నవంబర్ 1946లో మరణించారు. దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డును కేంద్ర ప్రభుత్వం మదన్ మోహన్ మాలవ్యాకు 2014లో ప్రకటించి గౌరవించింది. ఈయనతో పాటు భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు వాజ్‌పేయికి సైతం భారతరత్న ప్రకటించింది.

# పోలీసుల అదుపులో దొంగ నోట్ల ముఠా



తిరుపతి తిరుపతికి చెందిన దొంగ నోట్ల తయారీ ముఠాను పుత్తూరు పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ రవికుమార్ ఈ కేసుకు సంబంధించి న వివరాలను మీడియాకు వెల్లడిం చారుతిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లిలోని తులిప్ రెసిడెన్సీ వద్ద గల రమేష్ తన ఇంటిలోని భార్య సంధ్య కూతురు నిషా స్నేహితుడు మునికృష్ణారావు లతో కలిసి దొంగ నోట్లు తయారు చేస్తున్నారు. యూట్యూబ్ ఛానల్ ద్వారా దొంగ నోట్లు ఎలా తయారు చేసే విధా నాన్ని నేర్చుకొని అందుకు తగిన పరికరాలను సమకూర్చుకున్నారు. మూడు నెలలు పాటు దొంగ నోట్లు తయారీని ప్రాక్టీస్ చేశారు. తర్వాత గత మూడు నెలల్లో 500 నోట్లను సుమారు 10 లక్షల మేరకు తయా రుచేశారు. వీటిని తిరుపతి శ్రీకాళ హస్తి, నెల్లూరు, వెంకటగిరి, చిత్తూ రులో చలామణి చేశారు. చివరగా పుత్తూరులో పట్టుబడ్డారు. వీరి వద్ద నుంచి 192 వంద రూపాయలు నోట్లు, 156 500 నోట్లను పోలీసు లు స్వాధీనం చేసుకున్నారు అలాగే నోట్లు తయారీకి అవసరమైన 29 రకాల పరికరాలతో పాటు వోక్స్ వాగన్ కారును స్వాధీనం చేసు కున్నారు, పుత్తూరులోని నిర్మల ప్రొవిజనల్ స్టోరీ యజమాని కె.కుప్పయ్య శెట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. అరెస్టు చేసిన నలుగురిని పుత్తూరు కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు పుత్తూరు డీఎస్పీ తెలిపారు.

# కేసీఆర్ సర్వే రిజల్ట్స్ ఎక్కడ,,,

వరంగల్, నవంబర్ 11, ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పేరిట తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతోంది. కులాలవారీగా.. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి స్థితిగతులపై ఈ సర్వేలో సమాచారాన్ని సేకరించనుంది. దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ చాలాకాలంగా డిమాండ్ చేస్తోంది. అయితే, అందుకు కేంద్రం సుముఖంగా లేకపోవడంతో.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని ఆ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ ప్రకటించారు. ఈ క్రమంలోనే రాష్ట్ర పౌరులకు సంబంధించి కులాలవారీగా సమగ్ర వివరాలు సేకరించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపరచడమే కులగణన ముఖ్య ఉద్దేశం. కులాల వారీగా తగిన ప్రణాళికలు రూపొందించి అమలుచేయడమే ఈ సమగ్ర సర్వే ప్రధాన లక్ష్యమని ప్రభుత్వం ప్రకటించింది. ఈ సర్వే ద్వారా కుటుంబ వివరాలతో పాటు, కులగణన కూడా చేయడం కూడా సులభం అవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీలు ప్రజలకు అంధించడంలో మార్గం సుగమమం అవుతుంది. అయితే దీన్ని ఓర్వలేని బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై, సర్వేపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.సమగ్ర కుటుంబ సర్వే జరిపేందుకు ప్రశ్నల జాబితాను ప్రభుత్వం ముందే ప్రకటించింది. దానికి ఎలాంటి డాక్యుమెంట్లు ఇవ్వాల్సిన పనిలేదని అధికారులు, మంత్రులు స్పష్టం చేశారు. అయితే సర్వేకు వెళ్లిన ఎన్యూమరేటర్లు.. సులువుగా తమ పని జరగడం కోసం, రికార్డుల ఎంట్రీ ఈజీ అవడంకోసం డాక్యుమెంట్లు చూపించాలని కోరారు. అయితే దాన్ని తప్పుగా అర్థం చేసుకున్న జనాలు ఎన్యూమరేటర్లను ప్రశ్నిస్తున్నారు. దీన్నే అదునుగా చేసుకున్న బీఆర్ఎస్ నేతలు.. దాన్ని వీడియోలు తీసి సోషల్ మీడియాలో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు.నిజానికి 2015లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వే తరహాలోనే ఇప్పుడు సర్వే జరుగుతుంది. దాదాపుగా అప్పుడు అడిగిన ప్రశ్నలే.. ఇప్పుడూ అడుగుతున్నారు. ప్రస్తుతం చేస్తున్న సర్వే ద్వారా కులగణన, హామీల అమలుకేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇలాంటి సర్వేనే చేసి.. కుటుంబాల వివరాలన్నీ సేకరించారు. కానీ ఆ సర్వే ఏమైందో? ఆ వివరాలతో ఏం చేశారో.. రికార్డులు ఎక్కడ పొందుపరిచారో మాత్రం ఎవరూ చెప్పడం లేదు. అయితే కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్‌కు కౌంటర్ ఇస్తున్నారు. ఇప్పుడు ప్రభుత్వాన్ని ట్రోల్ చేస్తున్న వారు.. తమ హయాంలో చేసిన సర్వే వివరాలతో ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.


# గ్రూప్-3 పరీక్షకు జిల్లాలో సర్వం సిద్ధం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 11**: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్-హైదరాబాద్ పరిధిలో ఈ నెల 17, 18 తేదీలలో జరుగనున్న గ్రూప్-3 పరీక్ష నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 17వ తేదీ ఉదయం, మధ్యాహ్నం,18వ తేదీ ఉదయం 3 విడతలలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని,పరీక్ష నిర్వహణ కొరకు 48 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,15 వేల 38 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు.పరీక్షకు నోడల్ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్,పోలీస్ నోడల్ అధికారిగా సుందర్,బెల్లంపల్లి ఎ.ఆర్.ఎ.సి.పి., ప్రాంతీయ సమన్వయకర్తగా నరేందర్రెడ్డిలను నియమించడం జరిగిందని,ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు,శాఖ అధికారులు, ఐడెంటిటీ,బయో మెట్రిక్ వెరిఫికేషన్, రూట్,జాయింట్ రూట్,ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల నియామకం జరిగిందని,ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య, పోలీసు సిబ్బంది, త్రాగునీరు, మూత్రశాలలు, కనీస వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 8.30 గంటలు, మధ్యాహ్నం 2 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని,పెన్ను, పెన్సిల్,హాల్టికెట్, ఎక్సామ్ ప్యాడ్ తీసుకురావాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకూడదని, హాల్టికెట్ వెరిఫికేషన్ కొరకు మహిళ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12.30 గంటల వరకు,మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్ష కేంద్రంలోనే ఉండాలని, పరీక్ష ప్రశ్నాపత్రాలను తీసుకువెళ్ళవచ్చని తెలిపారు.

# బస్తీ దవాఖానా మెడికల్ ఆఫీసర్ తొలగింపు



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 11: బస్తీ దవాఖానా, మోడల్ మార్కెట్, గాజులరామారం, మెడ్చల్-మల్కాజ్గిరి జిల్లా లో మెడికల్ ఆఫీసర్ గా ఉన్న డాక్టర్ జి. ప్రణీత్ తన విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించారని మరియు పలు సార్లు హెచ్చరించిన, తన విధులు నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, బాధ్యత మరియు నిబద్ధత లోపించినట్లు గుర్తించబడింది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి ఆకస్మిక తనిఖీ జరపగా, డాక్టర్ ప్రణీత్ నియమిత సెలవుల మంజూరు లేకుండా గైర్హాజరు అయినట్లు మరియు సదరు దవాఖానాలో పరిపాలనా నియమాలు పాటించలేదని , ఈ నిర్లక్ష్యం కారణంగా రోగులకు, ముఖ్యంగా రెగ్యులర్ చెక్-అప్స్ మరియు టి-డయాగ్నస్టిక్స్ కోసం వచ్చే రోగులకు తీవ్ర అసౌకర్యం కలిగింది. ప్రజా ఆరోగ్యాన్ని కాపాడడానికి, నిరంతర వైద్య సేవల అందుబాటును నిర్ధారించడానికి ఈ నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. దీంతో, డాక్టర్ జి. ప్రణీత్ ను మెడికల్ ఆఫీసర్ పదవి నుండి తక్షణమే తొలగిస్తున్నట్టు ఆదేశాలు జారీ చేశారు మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, వైద్య సేవల్లో పనిచేసే డాక్టర్లు మరియు సిబ్బంది అందరూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని డాక్టర్ రఘునాథ్ స్వామి ఆదేశించారు. ప్రజలకు సేవల అందించడంలో ఏదైనా లోపం ఉంటే, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతం

అన్నదానం ప్రారంభ కార్యక్రమంలోడీసీసీబీ డైరెక్టర్ కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్



ఇల్లందు ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాబలం) ఎంతో దీక్షతో నిష్టతో అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం పూర్వజన్మ సుకృతమని ఎంతో నిష్టతో, అన్ని దీక్షలు కంటే అయ్యప్ప దీక్ష చాలా కఠినమని డీసీసీబీ డైరెక్టర్, కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. సోమవారం నాడు కామేపల్లి లో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా అయ్యప్ప స్వాములకు మంద్రు పుల్లయ్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన నిత్య అన్నదాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు మల్లి బాబు యాదవ్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ దైవ సంకల్పం లేనిది మానవుడు వల్ల ఏమి జరగదని, ఎవరి ద్వారానో ఏదో ఒక రూపంలో పుణ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వాహకులైన 32వ పడి గురుస్వామి మంద్రు పుల్లయ్య స్వామి ని మల్లి బాబు యాదవ్ తో పాటు అయ్యప్ప స్వాములు ఘనంగా సత్కరించారు. మకర జ్యోతి స్వరూపమైన అయ్యప్ప ఆశీస్సులతో గ్రామాలు పాడిపంటలతో పచ్చగా కళకళలాడాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం రమేష్, మురళి రామారావు హనుమంతు బిక్షం,శీలం పుల్లయ్య కొర్ర రాములు అర్జున్, చిన్న అభిరాం నాగరాజు, చరణ్ మరియు తదితర అయ్యప్ప స్వాములు భారీ ఎత్తున పాల్గొన్నారు

# హత్య కేసులో నిందితుడి అరెస్టు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గం రిపోర్టర్ నవంబర్ 11 :** మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ మండలం ముత్తారావుపల్లి గ్రామంలో వ్యక్తిని హత్య చేసిన నిందితుడు భూమయ్య(31)ను అరెస్టు చేసినట్లు జైపూర్ ఏసీపీ తెలిపారు.జాడి భూమయ్య భార్య సౌందర్య అదే గ్రామానికి చెందిన మల్లయ్య కుమారుడు రాజశేఖర్ వివాహేతర సంబంధం పెట్టుకొని హైదరాబాద్లో నివాసం ఉంటున్నారు.దీంతో భూమయ్య వారిపై కోపం పెంచుకున్నాడు. శనివారం మల్లయ్య బహిర్భూమికి వెళ్లగా కొడవలితో అతడిపై దాడి చేసి హతమార్చినట్లు ఏసిపీ వెల్లడించారు.

# విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలి

## అలరించిన విద్యార్థుల నృత్యాలు

**ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ నవంబర్ 11:** విద్యార్థులం నిర్దిష్టమైన లక్ష్యాన్నించుకొని ముందుకు సాగాలని దానికి యాజమాన్యం తోడ్పాటు అందిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రం లోని వివేకవర్ధిని డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆద్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలని సోమవారం సాయి మిత్ర గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు.

కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం మొదటగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. కళాశాల కరస్పాండెంట్ డా. చంద్రమోహన్ గౌడ్ ఉదారి మాట్లాడుతూ గత 24 సంవత్సరాల క్రితం స్వర్గీయ గౌని హన్మంతరావు ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఉద్దేశ్యం తో స్థాపించబడిన విద్య వ్యవస్థ నేడు వారి ఆశయాలకు అనుగుణంగానే ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను



అందిస్తున్నామన్నారు. విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించేవిధంగా తోడ్పాటు అందిస్తున్నామన్నారు. తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర ముఖ్య సలహాదారు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ యువత డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని , తల్లిదండ్రుల కళలను సాకారం చేసే విధంగా ఉన్నత లక్ష్యాలను ఏర్పాటుచేసుకొని అవి సాధించేవిదంగా ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ని వెంటనే విడుదల చేసి బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉండే విధంగా చూడాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాపోలు విష్ణువర్ధన్ రావు, జిల్లా అధ్యక్షులు సిద్దయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్ వేణు , మండల అధ్యక్షులు ఉప్పలయ్య , విద్యార్థులు , అధ్యాపకులు షరీనా, చైతన్య, తిరుమల, చిరంజీవి, తాజ్, శ్రీలేఖ, వంశీ, సతీష్, శ్రీనివాస్ , రాజేష్, సమీర్ విద్యార్థులు పాల్గొన్నారు.

సినిమా





# 'మట్కా' 14న థియేటర్స్ లో దుమ్ము దులపబోతోంది.

# ఈసారి గట్టిగా కొడుతున్నాం:

# గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో వరుణ్ తేజ్




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'మట్కా'. కరుణ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వైర ఎంటర్‌టైన్‌మెంట్స్, రాఖీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి హై బడ్జెట్ తో నిర్మించారు. మీనాక్షి చౌదరి, నోరా ఫతేహి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ మూవీ టీజర్, ట్రైలర్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్ కంపోజ్ చేసిన మట్కా ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మట్కా' నవంబర్ 14న ప్రేక్షకులు ముందుకు రానుంది. ఈ సందర్భంగా వైజాగ్ లో ప్రీరిలీజ్ ఈవెంట్ ని ఘనంగా నిర్వహించారు. భారీగా హాజరైన అభిమానులు సమక్షంలో ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. ఈ వేడుకకు హీరో వరుణ్ తేజ్ వైఫ్ లావణ్య త్రిపాఠి హాజరయ్యారు. ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేశారు.

గ్రాండ్ గా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఇక్కడికి వచ్చి ఇంతగా అద్భుతంగా సపోర్ట్ చేసిన ప్రేక్షకులు, అభిమానులందరికీ పేరుపేరునా థాంక్యూ సో మచ్. బర్మా నుంచి వైజాగ్ కి శరణార్థిగా వచ్చిన వాసు అనే కుర్రాడు కథ ఇది. వాసు చిన్నప్పటి క్యారెక్టర్ లో కార్తికేయ నటించాడు. చాలా అద్భుతంగా చేశాడు. తనకు చాలా మంచి భవిష్యత్తు ఉంటుంది. అవినాష్ నాకు తమ్ముడు క్యారెక్టర్ చేశాడు. తనకి ఆల్ ది బెస్ట్. ఈ సినిమాలో పనిచేసిన మీనాక్షి చౌదరి గారికి, నోరా గారికి, జాన్ విజయ్, నవీన్ చంద్ర, సత్యం రాజేష్ అందరికీ థాంక్యూ. నవీన్ చంద్ర ఫెంటాస్టిక్ యాక్టర్. ఈ సినిమాకి ప్రాణం పెట్టి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. డిఓపి కిషోర్ వర్క్ గురించి సినిమా రిలీజ్ అయిన తర్వాత అందరూ మాట్లాడుకుంటారు. విజువల్ గా సినిమాని ఇంత గ్రాండ్ గా చేసిన కిషోర్ కి థాంక్యూ. ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ అద్భుతంగా వైజాగ్ ని క్రియేట్ చేశారు. ఈ సినిమాకి కిరణ్ చాలా పెద్ద ఎసెట్. ఎడిటర్ గారికి, మా డైరెక్షన్ టీం కి, మా ప్రొడక్షన్ టీం కి, మా నిర్మాతలకు థాంక్యూ సో మచ్. నిర్మాతలు విజయేంద్ర గారు, రామ్ తాళ్లూరి గారు ఈ సినిమాని డే వన్ నుంచి చాలా పాషనేట్ గా వర్క్ చేశారు. రిలీజ్ తర్వాత ఈ సినిమా మీకు చాలా డబ్బులు తీసుకురావాలని కోరుకుంటున్నాను. ఒక మాస్ సినిమా చేద్దాం, అందరికీ నచ్చే సినిమా చేద్దామని భావిస్తున్నప్పుడు కరుణ కుమార్ గారు మట్కా కథతో వచ్చారు. తను అద్భుతమైన మేకర్. మంచి సెన్సిబిలిటీస్ ఉన్న డైరెక్టర్. ఆయనతో వర్క్ చేయడం నిజంగా నాకు అదృష్టంగా అనిపించింది. నాలోని యాక్టర్ ని ఆయన పట్టుకున్నారనిపించింది. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్. రిలీజ్ తర్వాత అందరూ కరుణ కుమార్ గారి వర్క్ గురించి మాట్లాడుకుంటారు. ప్రతి సినిమా రిలీజ్ ముందు ఒక టెన్షన్ ఉంటుంది. అలా టెన్షన్ పడుతున్నప్పుడు రామ్ చరణ్ అన్నయ్య నుంచి మొన్న మార్నింగ్ ఫోన్ వచ్చింది. అన్నయ్య ఎప్పుడు ఒక ఎమోషనల్ సపోర్ట్ గా వుంటారు థాంక్స్ చరణ్ అన్న. మా బాబాయ్. పెదనాన్న ఎప్పుడు గుండెల్లో ఉంటారు. నవంబర్ 14న ఈ సినిమా మీ అందరి ముందుకు వస్తుంది. టార్గెట్ రెండు సార్లు మిస్ అయింది. ఈసారి మాత్రం గట్టిగా కొడతాను. నేను మామూలుగా మాటలు చెప్పే వ్యక్తిని కాదు. కానీ ఈసారి సినిమా చూసి నమ్మకంతో చెప్తున్నాను. మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. మీ అందరిని అలరిస్తుంది. నా లైఫ్ లోని హీరోయిన్, నా వైఫ్ లావణ్య ఈవెంట్ కి రావడం చాలా ఆనందంగా ఉంది. తను ఎప్పుడు నాకు సపోర్ట్ చేస్తుంటుంది. అందరికీ పేరుపేరునా బిగ్ థ్యాంక్స్. నేను మాటలు ఆడడం కంటే నా సినిమా మాట్లాడాలని భావిస్తాను. నా టీమ్ అందరికీ పేరుపేరునా థాంక్స్. మట్కా 14న వస్తుంది. థియేటర్స్ లో దుమ్ము దులపపోతుంది. ఇది మాత్రం గ్యారెంటీ. ఈ సినిమాలో ఒక డైలాగ్ ఉంటుంది. విశాఖపట్నం అంటే సముద్రం గుర్తుకు రావాలి, లేదా ఈ వాసు గాడు గుర్తుకు రావాలి. వాసు గాడు రేపు థియేటర్లో మిమ్మల్ని ఒక మంచి ఎమోషనల్ జర్నీలోకి తీసుకెళ్లబోతున్నాడు. వాడితో పాటు ట్రావెల్ అవుతారు. ఒక మంచి సినిమా మీకు ఇవ్వాలనే ఉద్దేశంతో మా టీమంతా హార్డ్ వర్క్ చేసి మీ ముందుకు తీసుకొచ్చాం. మమ్మల్ని ఆశీర్వదించి ఈ సినిమాని పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్యు' అన్నారు.

నిర్మాత రామ్ తాళ్ళూరి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. విజయేందర్ రెడ్డి గారితో కలిసి సినిమా నిర్మించడం చాలా ఆనందంగా ఉంది. వరుణ్ తేజ్ గారు చాలా కూల్ పర్సన్. పవన్ కళ్యాణ్ గారికి వరుణ్ బాబు గారికి 100% మ్యాచింగ్ ఉంది. మట్కా తర్వాత వరుణ్ తేజ్ గారు వన్ ఆఫ్ ది బిగ్గెస్ట్ మాస్ హీరో ఇన్ ది తెలుగు ఇండస్ట్రీ అవుతారు. ఇందులో వరుణ్ తేజ్ గారి పెర్ఫామెన్స్ చూసాను. మార్కెట్లో ఫైట్ చూసినప్పుడు గూస్ బంప్స్ వచ్చాయి. ఈ సినిమా కోసం టీమ్ అంతా చాలా కష్టపడ్డారు. వైజాగ్ ని రీ క్రియేట్ చేశారు. దాని వెనక చాలా కృషి ఉంది. డైరెక్టర్ గారు ఎంతో రీసెర్చ్ చేసి కథను రాసుకున్నారు. టీం చేసిన హార్డ్ వర్క్ కి డెఫినెట్ గా నవంబర్ 14 ఈ మూవీ మంచి విజయం సాధిస్తుందని నమ్ముతున్నాను. ఈ వేడుకకి విచ్చేసిన లావణ్య గారికి థాంక్యూ సో మచ్' అన్నారు

డైరెక్టర్ కరుణ కుమార్ మాట్లాడుతూ...అందరికీ నమస్కారం. గుడ్ ఈవెనింగ్ వైజాగ్. నేను వైజాగ్ అల్లుడిని. దొండపర్తి మా అత్తగారి ఊరు. నా గ్రోత్ ని ప్రత్యక్షంగా చూసినవాళ్లు ఈ వేడుకలో ఉన్నారు. వాళ్ళందరికీ నమస్కారం. నిర్మాతలు నా మీద పెట్టుకున్న నమ్మకానికి కృతజ్ఞతలు. మీడియా మిత్రులు అందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. వైజాగ్ కి చాలా పెద్ద చరిత్ర ఉంది. ఆ చరిత్రలో కొంత పార్ట్ ని ఈ సినిమాగా చూపిద్దాం అనుకున్నాను. ఒక చిన్న మత్స్యకార గ్రామంగా మొదల వైజాగ్ ఈరోజు ప్రపంచ పటంలో ఒక పవర్ హౌస్ గా నిలిచింది. ఇంత దూరం వచ్చిందంటే దీని వెనక చాలామంది మనుషులు ఉన్నారు. వైజాగ్ లో పుట్టి పెరిగిన వారి జీవితాలు చాలామందికి తెలియదు. ఆ జనరేషన్ ని మళ్ళీ ఒకసారి క్రియేట్ చేద్దామనుకున్నాను. మట్కా వైజాగ్ లో ఒకప్పుడు జరిగిన కథ. వైజాగ్ లో నైట్ క్లబ్లు ఉండేవి క్యాబ్రీలు ఉండేవి. అప్పటి మనుషులు అప్పుడు వాళ్ళు చేసిన గొప్ప గొప్ప ఎచీవ్మెంట్లు అన్నీ చూపించాలనుకున్నాను. ఇది ఒక ఫిక్షనల్ స్టోరీ. వైజాగ్ లో సామ్రాజ్యాల స్థాపించిన వాళ్ళు ఉన్నారు. వాళ్లందరి ఇన్స్పిరేషన్ గా తీసుకొని మట్కా చేయడం జరిగింది. కథ చెప్పిన ఫస్ట్ మీటింగ్ లోనే వరుణ్ గారు ఓకే చేశారు. ఇప్పుడు నవంబర్ 14 కి మీ ముందుకు వస్తుంది. మీరంతా చూసి ఈ సినిమాని ఆశీర్వదించాలి. ఈ సినిమా గ్రోత్ గురించి మాట్లాడుతుంది. మనిషిలోని మంచి చెడు గురించి మాట్లాడుతుంది. నా విజయాన్ని నా విజన్ కి తెరరూపం ఇచ్చిన మా డిఓపి కిషోర్ కి కృతజ్ఞతలు. అప్పటి వైజాగ్ ని క్రియేట్ చేసిన ఆర్ట్ డైరెల్టార్ కిరణ్ కుమార్ గారికి కృతజ్ఞతలు. ప్రొడక్షన్ టీం కి కృతజ్ఞతలు. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. నా మొట్టమొదటి ఇన్స్పిరేషన్ మెగాస్టార్ చిరంజీవి గారు. చిన్నప్పటి నుంచి నేను మెగా ఫ్యాన్ ని. ఒక మెగా అభిమానిగా నేను ఈరోజు అదే ఫ్యామిలీ నుంచి వచ్చిన మెగా ప్రిన్స్ ని డైరెక్ట్ చేయడం నా సక్సెస్ లో ఒక మైల్స్టోన్ అనుకుంటున్నాను. మెగా ఫ్యామిలీలో నెక్స్ట్ జనరేషన్ వరుణ్ బాబు గారు. ఆయన సెట్స్ లో ఎలా ఉంటారో అనే ఆలోచన వుండేది. కానీ రెండో రోజే ఆ ఆలోచనలన్నీ పోయాయి. వరుణ్ తేజ్ గారికి శుభ్రత అంటే ఇష్టం. కానీ అలాంటి వ్యక్తి నేల మీద కూర్చోమంటే కూర్చున్నారు. బురదలో పడుకోమంటే పడుకున్నారు. వర్షంలో తడవమంటే తడిసారు. ఎలాంటి పరిస్థితుల్లో కూడా ఆయన ఒక్కరోజు కూడా కంప్లీట్ చేయకుండా వర్క్ చేశారు. ఈ సినిమాకి ఆయన పెట్టిన ఎఫర్ట్ నా భూతో నా భవిష్యతి. ఇది నా ఆత్మ విశ్వాసంతో చెప్తున్నాను. వరుణ్ గారిని మీరు ఎలా చూడాలనుకుంటున్నారో, ఎలా ఆయన స్క్రీన్ మీద కనిపిస్తే మీరంతా ఆనందపడతారో, ఆయన ఎలాంటి ఫైట్లు డాన్సులు చేయాలనుకుంటున్నారో, అంత అద్భుతంగా ఈ సినిమా ఉంటుంది. ఇందులో సింగిల్ షాట్ లో ఒక సీన్ ఉంటుంది. అది తెలుగు సినిమాలో నిలబడి పోయే సీన్ అవుతుంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన నిర్మాతలకు హీరో గారికి కృతజ్ఞతలు. ఈ సినిమాకి జీవి ప్రకాష్ నెక్స్ట్ లెవెల్ మ్యూజిక్ ఇచ్చాడు. ఫస్ట్ ఫ్రైమ్ నుంచి లాస్ట్ ఫ్రేమ్ మిమ్మల్ని కట్టిపడేస్తుంది. మీనాక్షి నోరా జాన్ విజయ్ వీళ్ళ అందరి పెర్ఫార్మన్స్ లో మిమ్మల్ని ఆకట్టుకుంటాయి. అందరికీ నా కృతజ్ఞతలు. నవంబర్ 14న సినిమాని థియేటర్లో చూడండి. విజయవంతం చేయండి' అన్నారు

నిర్మాత రజినీ తాళ్లూరి మాట్లాడుతూ.. ముందుగా విజయ్ గారికి థాంక్ యూ. ఆయన దగ్గర నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. డిఓపి కిషోర్ గారు హీరో గారిని చాలా అద్భుతంగా చూపించారు. టెక్నీషియన్స్ అందరికీ థాంక్యూ సో మచ్. మీనాక్షి. నోరా చాలా అద్భుతంగా పెర్ఫాం చేశారు. డైరెక్టర్ కరుణకుమార్ మా ఫ్యామిలీ ఫ్రెండ్స్. ఆయనకి 24క్రాఫ్ట్ మీద గ్రిప్ ఉంది. ఆయన టీం చాలా కష్టపడి వర్క్ చేసింది. హీరో వరుణ్ గారు చాలా సపోర్ట్ చేశారు. కాకినాడలో చేసిన క్లైమాక్స్ షూట్ లో డే అండ్ నైట్ కష్టపడి ఎక్కడా బ్రేక్ లేకుండా పనిచేశారు. థాంక్యూ వరుణ్ గారు. రామ్ గారికి థాంక్ యూ. అందరికీ థాంక్యు సో మచ్'అన్నారు

నిర్మాత డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల మాట్లాడుతూ.. గుడ్ ఈవెనింగ్ వైజాగ్. మా బ్యానర్ లో జరిగిన ఫస్ట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ హాయ్ నాన్నకి వైజాగ్ వచ్చాము. మీరు గొప్పగా ఆదరించారు. మట్కా సినిమా నిన్ననే చూశాను. వరుణ్ తేజ్ గారు ఈ సినిమాకి ప్రాణం పోశారు. చరిత్రలో నిలిచిపోయే సినిమా ఇది. మెగా ఫాన్స్ తొడగొట్టి చెప్పొచ్చు. వాసు క్యారెక్టర్ జీవితాంతం గుర్తుండిపోతుంది. కరుణ్ కుమార్ గారు చాలా అద్భుతంగా ఈ సినిమాను తీశారు. మనసుపెట్టి ఈ సినిమాని చేశారు, నోరా, మీనాక్షి, మిగతా యాక్టర్స్, టెక్నీషియన్స్ అందరికీ థాంక్ యూ. ప్రేక్షకులు నవంబర్ 14న ఈ సినిమాను చూసి ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను.

యాక్టర్ నవీన్ చంద్ర మాట్లాడుతూ.. వైజాగ్ కి నాకు చాలా మంచి అనుబంధం ఉంది. గేమ్ ఛేంజర్ షూటింగ్ టైంలో మీరు చేసిన హడావిడి నా జీవితంలో మర్చిపోలేను. నేను చేసిన సినిమాలు, పాత్రలని ఆదరించినందుకు థాంక్యూ సో మచ్. ఈ సినిమాలో నాకు అవకాశం ఇచ్చింది వరుణ్ తేజ్ గారు, కరుణ కుమార్ గారు. వరుణ్ గారు గని సినిమాలో నాకు ఒక ముఖ్యమైన పాత్ర ఇచ్చారు. మట్కాలో ఈ పాత్రని బాగా చేస్తాని నమ్మి కరుణ కుమార్ గారు అండ్ టీం ఈ అవకాశం ఇచ్చారు. ఈ పాత్రకు నేను న్యాయం చేశానని నమ్ముతున్నాను. నిర్మాతలకు టీమ్ అందరికీ థాంక్యూ. మట్కా లో వరుణ్ తేజ్ గారు మూడు డిఫరెంట్ లుక్స్ లో కనిపిస్తారు. ఒక యాక్టర్ కి అది అంత ఈజీ కాదు. వరుణ్ గారు చాలా అద్భుతంగా పెర్ఫాం చేశారు. ఈ కథ ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. కరణ కుమార్ గారు అద్భుతంగా తీశారు. చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఇచ్చే సినిమా ఇది. నవంబర్ 14న ఈ సినిమాని మిస్ కావద్దు' అన్నారు.

యాక్టర్ జాన్ విజయ్ మాట్లాడుతూ.. నా వర్క్ ని అప్రిషియేట్ చేస్తున్న తెలుగు ఆడియన్స్ కి థాంక్యూ సో మచ్. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ కరుణ కుమార్ గారికి థాంక్యూ సో మచ్. డైరెక్టర్ గారు ఈ సినిమాలో నాకు చాలా న్యూ లుక్ ఇచ్చారు. నిర్మాతలకు థాంక్యూ. వరుణ్ తేజ్ పర్ఫెక్ట్ జెంటిల్మెన్. చాలా అద్భుతమైన నటుడు. తప్పకుండా ఈ సినిమా చాలా పెద్ద విజయాన్ని సాధిస్తుంది. ఆడియన్స్ అందరికీ థాంక్యూ సో మచ్'అన్నారు.

యాక్టర్ కార్తికేయ మాట్లాడుతూ.. ఈ మూవీలో నాకు అవకాశం ఇచ్చిన డైరెక్టర్ కరుణ కుమార్ గారికి థాంక్యూ. ఈ సినిమాలో నాకు ఒక క్రేజీ సీన్ ఉంటుంది. వాసు క్యారెక్టర్ కి చిన్నప్పుడే అలాంటి సీన్ ఉంటే వరుణ్ అన్నకి ఇంకెలాంటి అద్భుతమైన సీన్స్ ఉంటాయో అనే ఎక్సైట్ మెంట్ ఉంది. ఈ సినిమా కోసం చాలా ఈగర్ వెయిట్ చేస్తున్నాను. సినిమా తప్పకుండా ఒక కొత్త ఎక్స్పీరియన్స్ ఇస్తుంది' అన్నారు

యాక్టర్ అవినాష్ మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఇది నా మొదటి సినిమా. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ కరుణ కుమార్ గారికి, నిర్మాతలకు థాంక్యూ సో మచ్. వరుణ్ అన్న దగ్గర నుంచి నేను చాలా విషయాలు నేర్చుకున్నాను. థాంక్యూ సో మచ్ అన్న. మా మూవీ నవంబర్ 14 రిలీజ్ అవుతుంది. అందరూ థియేటర్స్ కి వెళ్లి వాచ్ చేయండి. థాంక్యూ సో మచ్' అన్నారు.

యాక్టర్ సత్యం రాజేష్ మాట్లాడుతూ.. వైజాగ్ ప్రజలందరికీ నమస్కారం. మట్కా ఆడియన్స్ ఊహించి దానికంటే చాలా బాగుంటుంది. యాక్షన్, ఫైట్స్ పక్కా వైజాగ్ మాస్. సినిమా అంతా గోల గోలగా ఉంటుంది. కరణ కుమార్ గారికి నాకు ఎప్పటినుంచో పరిచయం. నిర్మాతలు విజయేందర్ రెడ్డి గారికి , రామ్ తాళ్ళూరి గారి కంగ్రాజులేషన్స్. ఈ సినిమా సూపర్ హిట్ అయి నిర్మాతలకు బాగా డబ్బులు రావాలని కోరుకుంటున్నా. వరుణ్ తేజ్ గారిని కలిసినప్పుడు నాకెందుకో పవన్ కళ్యాణ్ గారిని కలిసినట్టే ఉంటుంది. మట్కా కచ్చితంగా సూపర్ హిట్ అవుతుంది. ఆడియన్స్ అందరూ చూసి సూపర్ హిట్ చేయాలని కోరుకుంటున్నాను. థాంక్యూ సో మచ్' అన్నారు.

సత్యానంద్ మాస్టర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నా అదృష్టం ఏంటంటే గ్రేట్ హీరోస్ అందరూ నా స్టూడెంట్స్. అందులో ప్రత్యేకమైన స్టూడెంట్ ఎవరంటే మా వరుణ్ బాబు. వరుణ్ నాకు చాలా చిన్నప్పటి నుంచి తెలుసు. నా దగ్గర నటన నేర్చుకునేటప్పుడు ఒక చిన్న పిల్లాడికి నేర్పిస్తున్న ఫీలింగ్ కలిగేది. చాలా కష్టపడి చాలా ఏకాగ్రతతో నేర్చుకున్నాడు. తను ఎంత పెద్ద యాక్టర్ అవుతాడు అనేది నాకు మాత్రమే తెలుసు. ముకుంద ఫంక్షన్లో ఆయన చాలా పెద్ద యాక్టర్ అవుతానని చెప్పాను. అప్పుడు చాలామంది ఏమిటి ఇంత నమ్మకంగా చెప్తున్నారు అనుకున్నారు. తర్వాత ఆయన చేసిన కంచె, ఫిదా, గద్దల కొండ గణేష్.. ఇవన్నీ వరుసగా చూసుకుంటూ వస్తుంటే చాలా ఎదుగుదల కనిపించింది. వరుణ్ ఇంకా ఎదగాలని, ఎదుగుతారని నమ్ముతున్నాను కరుణ కుమార్ గారు మట్కా చిత్రానికి వరుణ్ బాబు నిన్ను కోవడం నా అదృష్టం. నా అదృష్టం కొద్ది ఆయనకి ఆ క్యారెక్టర్ వచ్చింది. చాలా సైకలాజికల్ గా పెర్ఫార్మన్స్ ఇవ్వాలి. ఆ క్యారెక్టర్ ని వరుణ్ బాబు చాలా అద్భుతంగా చేశాడని నేను నమ్ముతున్నాను. ఈ సందర్భంగా కరుణ్ కుమార్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. టీమ్ అందరికీ నా హృదయపూర్వక అభినందనలు.



# క్రీడలు



## గెలిచే మ్యాచ్లో ఓటమి..

## కెప్టెన్ సూర్య కుమార్ రియాక్షన్ ఇదే?



టీమిండియాకు అసలు ఏమైంది.. మొన్నటి వరకు మూడు ఫార్మాట్లలో కూడా అద్భుతమైన విజయాలు సాధించిన టీమిండియా.. ఇప్పుడు ఎందుకు తడబడుతుంది. మొన్నటికి మొన్న సొంత గడ్డపై న్యూజిలాండ్ చేతిలో క్లీన్ స్వీప్ అయింది టీమ్ ఇండియా.కనీసం ప్రస్తుతం సౌత్ ఆఫ్రికా తో జరుగుతున్న టి20 సిరీస్లో అయినా గెలిచి కాస్త అభిమానులకు ఉపశమనాన్ని కలిగిస్తుందని అందరూ అనుకున్నారు. అనుకున్నట్లుగానే మొదటి మ్యాచ్ లో ఘనవిజయాన్ని అందుకుంది టీమిండియా. కానీ రెండో మ్యాచ్లో ఏకంగా గెలవాల్సిన మ్యాచ్లో ఓడిపోయింది. 125 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కాపాడుకునే ప్రయత్నంలో డీలా పడిపోయింది. దీంతో అభిమానులు అందరూ కూడా మరింత నిరాశ పడిపోయారు. టీమిండియాకు ఏమైంది అనే ప్రశ్న ప్రతిచోట కూడా వినిపిస్తుంది. అయితే ఇటీవల సౌత్ ఆఫ్రికా తో జరిగిన రెండవ టి20 మ్యాచ్ లో ఓటమిపై కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ స్పందించాడు. బ్యాటింగ్ వైఫల్యం వల్లే భారత జట్టు ఓడిపోయింది అంటూ చెప్పుకొచ్చాడు. బౌలర్లు అద్భుత ప్రదర్శన కనబరిచారూ అంటూ ప్రశంసలు కురిపించాడు.మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి అసాధారణ బౌలింగ్ తో జట్టును విజయ తీరాల వైపుకు నడిపించేందుకు ప్రయత్నించాడు. టీ20లలో 125, 140 స్కోర్లతో గెలవడం కష్టమే. కానీ మా బౌలర్ల పోరాట పటిమని చూసి గర్వపడుతున్నాం. 125 పరుగుల లో స్కోరింగ్ లక్ష్యాన్ని కాపాడుకునే క్రమంలో ఒకే బౌలర్ ఐదు వికెట్లు తీయడం నిజంగా గొప్ప విషయం. వరుణ్ చక్రవర్తి అది సాధించి చూపించాడు. ఈ మ్యాచ్ లో ఓడిపోయినప్పటికీ మరో రెండు మ్యాచ్లు ఉన్నాయి. వాటిని గెలిచే ప్రయత్నం చేస్తాం. అయితే ముందుగా బ్యాటింగ్ చేసిన టీమిండియా 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 124 పరుగులు మాత్రమే చేసింది. హార్దిక్ పాండ్యా అక్షర్ పటేల్ పరవాలేదు అనిపించగా.. మిగతా అందరు బ్యాట్స్మెన్లు విఫలమయ్యారు. తర్వాత లక్ష్య చేదనలో కాస్త తడబడినట్లు కనిపించిన సౌత్ ఆఫ్రికా.. ఆ తర్వాత పుంజుకుని అద్భుత విజయం సాధించింది.

## బిసిసిఐపై కేసు పెట్టబోతున్న పాక్..?



ఇండియా, పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు ఎలా ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సాధారణ సమయాల్లో కూడా ఏకంగా యుద్ధ వాతావరణం నెలకొంటూ ఉంటుంది. యితే ఇలాంటి పరిస్థితుల్లో క్రీడల్లో కూడా కొనసాగుతూ ఉన్నాయి . ఏకంగా ఇండియా, పాకిస్తాన్ మధ్య క్రీడా సంబంధాలపై కూడా నిషేధం కొనసాగుతూ ఉంది అన్న విషయం తెలిసిందే. దీంతో ఇరుజట్ల మధ్య క్రికెట్ మ్యాచ్లు జరగడం అస్సలు చూడలేం. అయితే గత కొంతకాలం నుంచి ఐసీసీ టోర్నీలో పాకిస్తాన్ వేదికగా జరుగుతూ ఉండడంతో ఇక భారత జట్టు అక్కడికి వెళ్లేందుకు నిరాకరిస్తూ వస్తుంది. మొన్నటికి మొన్న ఆసియా కప్ నిర్వహణ సమయంలో కూడా తాము పాకిస్తాన్ వెళ్లే ప్రసక్తే లేదని.. కాదు కూడదు అంటే టోర్నీ నుంచి తప్పుకుంటామని.. లేదంటే తటస్థ వేదికపై భారత్ ఆడే మ్యాచ్ లో నిర్వహించాలని ప్రతిపాదన పెట్టగా.. ఇందుకు ఎసిసి కూడా అంగీకరించి ఇక తటస్థ వేదికపై మ్యాచులు నిర్వహించింది. కాగా వచ్చే ఏడాది పాకిస్తాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ జరగబోతుంది. అయితే ఈ ఐసీసీ టోర్నీకి కూడా పాకిస్తాన్ వెళ్లేందుకు అటు బీసీసీఐ ఇప్పటికే నిరాకరించింది. తటస్థ వేదికపై మ్యాచులు నిర్వహిస్తేనే తాము ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొంటాము అంటూ తేల్చేసింది. అయితే ఇక ఈ విషయంపై పాకిస్తాన్క్రికెట్ బోర్డు ఆగ్రహంతో ఉంది. ఇలా పాకిస్తాన్లో ఛాంపియన్స్ ట్రోఫీకి వెళ్లేందుకు బీసీసీఐ నిరాకరించిన నేపథ్యంలో తమ మ్యాచ్లను దుబాయిలో ఆడేలా హైబ్రిడ్ షెడ్యూల్ ను పిసిబికి బీ సీ సీ ఐ ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే దీంతో ఆర్బిటేషన్ కోర్టును ఆశ్రయించాలని పాకిస్తాన్ నిర్ణయించుకుందట. తమ దేశంలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీలోని ఒక్క మ్యాచ్ ను కూడా ఇతర వేదికలకు తరలించే ప్రసక్తే లేదు అంటూ ఇప్పటికే పాకిస్తాన్క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహసిన్ నక్వి తేల్చి చెప్పారు. ఏం జరగబోతుందో చూడాలి మరి.

## మలేసియాతో భారత్ తొలి పోరు



రాజ్గిర్: భారత మహిళల హాకీ జట్టుకు సవాల్! ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో టైటిల్ నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో బరిలో దిగుతున్న సలీమా బృందం.. సోమవారం తొలి మ్యాచ్లో మలేసియాతో తలపడనుంది. పారిస్ ఒలింపిక్స్కు అర్హత సాధించడంలో విఫలమైన భారత్..ఈ ఏడాది హాకీ ప్రొ లీగ్లో 16 మ్యాచ్ల్లో 13 ఓడిపోయింది. ఈ నేపథ్యంలో ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీతోనైనా విజయబాట పట్టాలని సంకల్పంతో ఉంది. కానీ ప్రస్తుతం ఉన్న ఫామ్లో ఆసియా టైటిల్ నిలబెట్టుకోవడం భారత జట్టుకు పెద్ద పరీక్షే. ఒలింపిక్ రజత పతక విజేత చైనా, జపాన్, కొరియా, మలేసియా, థాయ్లాండ్ లాంటి బలమైన జట్లు ఈ టోర్నీ బరిలో ఉన్నాయి. 2016లో తొలిసారి ఆసియా టైటిల్ సాధించిన భారత్.. చాలా ఏళ్ల విరామం తర్వాత 2023లో మళ్లీ ట్రోఫీ నెగ్గింది. "పారిస్ ఒలింపిక్స్కు అర్హత సాధించకపోవడం తీవ్ర నిరాశను కలిగించింది. ఈ విషయాన్ని మరిచిపోయి ముందుకెళ్లడం ముఖ్యం. మళ్లీ మొదటి నుంచి మొదలుపెట్టాలి. ఫిట్నెస్ విషయంలో మెరుగుపడాలి" అని కెప్టెన్ సలీమా టెట్ చెప్పింది.

## పాంటింగ్కు గంభీర్ కౌంటర్!



ఆస్ట్రేలియా పర్యటనకు దాదాపు పది రోజుల ముందే టీమ్ఇండియా బయల్దేరింది. ఈసందర్భంగా నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్లో గౌతమ్ గంభీర్ కీలక విషయాలను వెల్లడించాడు. ఆసీస్ చేతిలో ఓటమి తప్పదని.. సీనియర్లు రోహిత్, విరాట్ ఫామ్పై చేస్తున్న విమర్శలను గౌతమ్ కొట్టిపడేశాడు. కుర్రాళ్లకు ఎప్పుడూ తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశాడు. పెద్దగా ఫామ్లో లేని కేఎల్ రాహుల్ పైనా గంభీర్ స్పందించాడు. ఆస్ట్రేలియాతో సవాల్కు తాము సిద్ధమని వెల్లడించాడు. "ఆస్ట్రేలియాలో పరిస్థితులు చాలా కఠినం. భారత్తో పోలిస్తే చాలా విభిన్నం. అది సపోర్ట్ స్టాఫ్కైనా.. ప్లేయర్లకైనా ఒక్కటే. భారత జట్టు ఇప్పటికే చాలాసార్లు ఆసీస్లో పర్యటించిన అనుభవం ఉంది. అది తప్పకుండా ఉపయోగపడుతుంది. ఈ సిరీస్లో తొలి బంతి నుంచే దూకుడు ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తాం. సవాళ్లకు సిద్ధంగా ఉంటాం. న్యూజిలాండ్తో టెస్టు సిరీస్ తర్వాత రోహిత్, తన మధ్య దూరం పెరిగిందనే వార్తలూ వచ్చాయి. కివీస్తో అద్భుతంగా పోరాడాం. కానీ, లక్ కలిసిరాలేదు. రోహిత్తో నా అనుబంధం గొప్పగా ఉంది. ఆస్ట్రేలియాలో అనుభవమూ కీలక పాత్ర పోషిస్తుంది. అందుకే, కేఎల్ రాహుల్ వైపు మేనేజ్మెంట్ మొగ్గు చూపింది. టాప్, మిడిలార్డర్లో అతడు బ్యాటింగ్ చేయగలడు. వికెట్ కీపింగ్ చేసే సామర్థ్యమూ ఉంది. ఓపెనర్గానూ వస్తాడు. ఒకవేళ రోహిత్ అందుబాటులో లేకపోతే తొలి టెస్టులో కేఎల్నుఆడించే అవకాశమూ లేకపోలేదు. అయితే, ఇప్పుడే దాని గురించి చెప్పలేను. ఇటీవల కేఎల్ ఫామ్లో లేడనేది వాస్తవమే. ఒక్కసారి కుదురుకుంటే భారీ ఇన్నింగ్స్లు ఆడగలడు. ఇక రోహిత్, విరాట్ కోహ్లీ ఫామ్ గురించి మాకేమీ ఆందోళన లేదు. భారత క్రికెట్తో పాంటింగ్కు ఏం పని? అతడు ఆస్ట్రేలియా జట్టు గురించి చూసుకుంటే బెటర్. రోహిత్-విరాట్ ద్వయం భారత క్రికెట్కు ఎంతో సేవ చేశారు.

## టీమిండియాతో సిరీస్కి ముందు..

## ఆస్ట్రేలియా చెత్త రికార్డు?



టీమిండియా మరికొన్ని రోజుల్లో ప్రతిష్టాత్మకమైన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడబోతుంది. వరల్డ్ లోనే బెస్ట్ టీమ్స్ గా కొనసాగుతున్న ఆస్ట్రేలియా, టీం ఇండియా మధ్య పోరు చూడటానికి క్రికెట్ ప్రపంచం మొత్తం సిద్ధమైంది.అయితే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని అటు టీమిండియా ఇటు ఆస్ట్రేలియా జట్లు ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటూ ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ఈ సిరీస్లో ఇరు జట్ల ప్రదర్శన ఎలా ఉంటుంది అనే విషయంపై ఇప్పటికే ఎంతోమంది క్రికెట్ విశ్లేషకులు రివ్యూలు ఇచ్చేస్తున్నారు.కాగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు టీం ఇండియాకు ఒక చేదు అనుభవం ఎదురయింది అన్న విషయం తెలిసిందే. సొంత గడ్డపై ఏకంగా న్యూజిలాండ్ చేతిలో టెస్టు సిరీస్లో క్లీన్స్వీప్ అయింది టీమ్ ఇండియా. కొన్ని ఏళ్ల తర్వాత ఇలాంటి చెత్త రికార్డును మూటగట్టుకుంది అన్న విషయం తెలిసిందే. దీంతో ఇలాంటి చెత్త ప్రదర్శన చేసిన టీమ్ ఇండియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఎలా రాణిస్తుందో అనే విషయంపై కూడా అనుమానాలు నెలకొన్నాయి. అయితే ఇక ఇప్పుడు టీమిండియా లాగానే ఆస్ట్రేలియా కూడా ప్రతిష్టాత్మకమైన టెస్టు సిరీస్ కి ముందు ఒక చెత్త రికార్డును నమోదు చేసింది. పాకిస్తాన్తో జరుగుతున్న 3 వన్డేలా సిరీస్ లో ఆస్ట్రేలియా చెత్త రికార్డు మూటగటుకుంది. ఈ సిరీస్లో ఆస్ట్రేలియా నుంచి ఒక్కరంటే ఒక్కరు కూడా అర్ధ సెంచరీ చేయలేకపోయారు. 53 ఏళ్ల వన్డే చరిత్రలో ఆస్ట్రేలియ ప్లేయర్లు ఇలాంటి పేలవ ప్రదర్శన చేయడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఆస్ట్రేలియా బ్యాట్స్మెన్లు ఘోరంగా విఫలమవడంతో.. ఇక చివరికి సిరీస్ కోల్పోయే ప్రమాదంలో పడిపోయింది. ఇలా మొన్న టీమిండియా.. ఇక ఇప్పుడు ఆస్ట్రేలియా ప్రత్యర్థుల చేతుల్లో చావు దెబ్బతిని బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడేందుకు సిద్ధమవుతున్నాయి. మరి ఇరు జట్లలో ఎవరు పైచేయి సాధిస్తారో చూడాలి.

## అతడిని తీసుకోకపోతే ఘోర తప్పిదమే



దక్షిణాఫ్రికా - భారత్ నాలుగు టీ20ల సిరీస్లో రెండు మ్యాచ్లు ముగిశాయి. ఇరు జట్లూ చెరో విజయంతో సమంగా నిలిచాయి. కేవలం రెండు మ్యాచుల్లోనే టీమ్ఇండియా బౌలర్ వరుణ్ చక్రవర్తి 8 వికెట్లు పడగొట్టి అద్భుతమనిపించాడు. దూకుడుగా ఆడే సఫారీ ఆటగాళ్లకు కళ్లెం వేసేందుకు ప్రయత్నించాడు. రెండో టీ20లో ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. ఇలాంటి క్రికెటర్కు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని మాజీ ఆటగాడు దినేశ్ కార్తిక్ అభిప్రాయపడ్డాడు. షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సిఉంది. అయితే, ఇటీవల వార్తలను బట్టి ఆ టోర్నీ రద్దయ్యే అవకాశాలూ ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ట్రోఫీ నిర్వహణ సాధ్యమైతే మాత్రం.. భారత జట్టులోకి వరుణ్ చక్రవర్తిని తీసుకోవాల్సిందేనని డీకే స్పష్టంచేశాడు. అలాంటి నిర్ణయం తీసుకోకపోతే అదే ఘోర తప్పిదంగా మారే అవకాశం ఉందన్నాడు. "ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ విషయంలో సందిగ్ధత కొనసాగుతోంది. అదేమీ మన చేతుల్లో లేదు. కానీ, జరిగితే మాత్రం భారత్ తప్పకుండా పాల్గొంటుంది. అప్పుడు వరుణ్ చక్రవర్తి వంటి మిస్టరీ స్పిన్నర్కు అవకాశం ఇవ్వాలి. లేకపోతే టీమ్ఇండియా, మేనేజ్మెంట్ చేసిన ఘోర తప్పిదం అదే అవుతుంది" అని డీకే (Dinesh Karthik) పోస్టు పెట్టాడు. పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న ఛాంపియన్స్ ట్రోఫీ అక్కడ జరిగితే జట్టును పంపేదే లేదని బీసీసీఐ స్పష్టం చేసిన

# ఫ్యూచర్ సిటీకి జర్నలిస్టుల విజిట్

- డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధుల ప్రత్యేక సందర్శన
- అక్కడ ఇంటి స్థలానికి ఆసక్తి చూపిన పాత్రికేయులు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు... ఆరు నెలల్లో ఇవ్వాలని విన్నపం




డెక్కన్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ (డీజేహెచ్ఎస్) సభ్యులు వందలాదిమంది ఆదివారం ఫ్యూచర్ సిటీ (ఫోర్త్ సిటీ)ని ప్రత్యేకంగా సందర్శించారు. ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో డీజేహెచ్ఎస్ సభ్యులు అక్కడ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఫోర్త్ సిటీలో ఇళ్ల స్థలాలు ఇస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అందుకోసం చొరవ చూపిన సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఫోర్త్ సిటీని సందర్శించిన జర్నలిస్టులు అక్కడి వాతావరణం పట్ల ఆసక్తి చూపించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డీజేహెచ్ఎస్ అధ్యక్షులు బొల్లోజు రవి, ఉపాధ్యక్షులు మరిపాల శ్రీనివాస్, కోశాధికారి చిలుకూరి అయ్యప్ప, డైరెక్టర్లు దండ రామకృష్ణ, దేగ కుమార్, నాగరాజు మాట్లాడారు. ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వీలైనంత త్వరగా ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి నిర్ణయం తమకు ఆమోదయోగ్యమని స్పష్టం చేశారు. ఆరు నెలల్లోగా ఇచ్చేలా కసరత్తు చేయాలని ముఖ్యమంత్రికి డీజేహెచ్ఎస్ అధ్యక్షులు బొల్లోజు రవి సూచించారు. హైదరాబాద్ కు ఇది నాలుగో సిటీగా అభివృద్ధి అవుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే అక్కడ అమెజాన్ డేటా సెంటర్ ఉందన్నారు. స్కిల్ యూనివర్సిటీ, వరల్డ్ ట్రేడ్ సెంటర్ రాబోతున్నాయన్నారు. నెట్ జీరో వల్ల కాలుష్య రహిత ప్రాంతంగా ఉంటుందన్నారు. హైటెక్ సిటీ, గచ్చిబౌలి తదితర ప్రాంతాలకు ధీటుగా ఇది అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తుందన్నారు. అందువల్ల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అక్కడ ఇస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు మార్గం కూడా రానున్నందున ప్రయోజనం ఉంటుందన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో జర్నలిస్టులంతా ఐకమత్యంతో ఉండాలని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున దాన్ని సాధించుకునేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# అధికారాన్ని దుర్వినియోగ పరచవద్దని వినతి



రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 11 నవంబర్ 20241948 సెన్సస్ చట్టం ప్రకారం భారత కేంద్ర ప్రభుత్వానికి, పార్లమెంటుకు మాత్రమే జనాభా లెక్కల అధికారాన్ని కలిగి ఉన్నదనీ కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రస్తుతం తలపెట్టిన కుల గణన సర్వేకు చట్టబద్ధత లేదని, దళిత గిరిజన వెనుక బడిన తరగతులకు లబ్ధి చేకూరులా వ్యవహరిస్తే ఒక బీ.సీ బిడ్డగా స్వాగతిస్తానని ఆశను వ్యక్తపరుస్తు ఉండగా, విస్తృతమైన ప్రశ్నావళితో తెలంగాణా పౌరుల గోప్యతా హక్కును ప్రభావితం చేస్తు భయ భ్రాంతులను కలిగించే విధంగా అడిగే ప్రశ్నలకు సరియగు జవాబులు చెప్పని యెడల క్రిమినల్ చర్యలతో పాటు కేసులు పెట్టిస్తామని బీ.సీ కమిషన్ చైర్మన్ నిరంజన్ పత్రికా ముఖంగా తెలియ జేయడం అతని విజ్ఞతకే వదలడం అయినదని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు తన వ్యక్తిగత అభిప్రాయంగా తెలియ పరుస్తూ, తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన 6 గ్యారంటీల ఊసెత్తకుండ ప్రజల దృష్టి మరల్చుడానికే కుల గణన కుటుంబ సర్వే పేరిట రాష్ట్ర ప్రజలను అయోమయానికి గురి చేయడం తప్ప మరేమిలేదని, ఒక వేళ బీ.సీ కమిషన్ చైర్మన్ హెచ్చరించిన విధముగా చట్టపర చర్యల కేసులు పెట్టిస్తే అధికార దుర్వినియోగ పరచినట్టు, రాజ్యాంగ బద్దంగా ఆర్టికల్ 21 ప్రకారం భారత దేశ పౌరులకు కలిగిన హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించిన వారు అవుతారని అందుకు తగిన ప్రతిఫలం ప్రజలచే అందుకోవలసి ఉంటుందని తెలియ జేసిన కౌన్సిల్ సభ్యుడు అందె లక్ష్మణ్ రావు.

# మీరు భయపడకండి.. ధైర్యంగా ఉండండి.. వెంటనే మమ్మల్ని సంప్రదించండి...




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 11 :** రామగుండం కమీషనరేట్ పోలీసు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉమెన్ సేఫ్టీ వింగ్ వారిచే రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీమ్ విభాగానికి జారిచేయబడిన టీజింగ్,ర్యాగింగ్,వర్క్ ప్లేస్ హరస్మెంట్,సోషల్ మీడియా హరస్మెంట్, తల్లితండ్రులు పిల్లలపై దృష్టి అవగాహన సంబందించిన గోడ పత్రికలను రామగుండం పోలీస్ కమీషనర్ ఐపిఎస్ ఐజీ ఎం.శ్రీనివాస్ అధికారులు,షీ టీమ్ సిబ్బంది తో కలిసి పోస్టర్స్ ని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... ఎవరైనా మిమ్మల్ని ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ స్నాప్ చాట్ టెలిగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా వేధింపులకు,లైంగిక వేధింపులకు గురిచేసిన, మిమ్మల్ని బ్లాక్ మెయిల్ చేసిన,మీరు పని చేస్తున్న ప్రదేశంలో ఎవరైనా మీ వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించిన వెంటనే షీటీమ్స్ వారిని సంప్రదించాలని మీరు పని చేసే ప్రదేశాలలో స్వేచ్ఛగా సురక్షితంగా పనిచేయడం ఒక మహిళ ఉద్యోగిగా మీ హక్కు అని,పిల్లల విద్యార్థినిల యువతుల,మహిళల రక్షణే ప్రధాన లక్ష్యం అని మీరు ఎవరివలనైనా ఇబ్బందికి గురైతే భయపడకండి.ధైర్యంగా ఉండండి.వెంటనే దయాల్ 100,స్థానిక పోలీస్ అధికారులను, రామగుండం పోలీస్ కమీషనరేట్ షీ టీమ్స్ వాట్సాప్ 6303923700,ఫేస్బుక్ : Sheteam Ramagundam,ట్విట్టర్ : Sheteamrgm, ఇంస్టాగ్రామ్: sheteamrgm ల ద్వారా సంప్రదించండి,మీ రక్షణ కోసమే-మేమున్నాం అని తెలిపారు.తల్లిదండ్రులు రోజు కాసేపు మీ పిల్లలతో మాట్లాడండి,సరదాగా సమయం కేటాయించాలి. సమాజంలోని మంచి చెడుల గురించి అర్థమయ్యేలా వారికీ చెప్పండి, పిల్లలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ ల గురించి పూర్తి అవగాహన కలిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, మంచిర్యాల జోన్ సిటీ ఇన్చార్జి ఎస్సై హైమ, పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధి షీ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మందమర్రిలో గ్రూప్ 3 పరీక్షా కేంద్రాల సందర్శన



**ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ నవంబర్ 11 :** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గల సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల, శ్రీ చైతన్య హై స్కూల్ లో ఈ నెల 17, 18 న జరగనున్న గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలను మంగళ వారం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ లు సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. గ్రూప్ 3 పరీక్షలకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా ఏర్పాట్లు నిర్వహించాలని సంబంధిత యాజమాన్యాలకు సూచించారు.

# పశుగణన సమర్థంగా నిర్వహించాలి జె డి ఈ.శంకర్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 11 :** మంచిర్యాల జిల్లా జిల్లాలో వ్యాప్తంగా నిర్వహిస్తున్న

జాతీయ పశుగణనను సమర్థవంతంగా నిర్వహించాలని పశు వైద్య పశుసంవర్ధక అధికారి డాక్టర్ ఈ శంకర్ తెలిపారు. అదేవిధంగా పశువులకు గాలి కుంటు నివారణ టీకాలను లక్షెట్టిపేట మండలంలో ఇటిక్యాలలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి డాక్టర్ భూమయ్య,పశు వైద్య సహాయకులు గంగ మల్లు గోపాల మిత్ర అభి రైతులు తదితరులు,పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న వెల్గనూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కి సన్మానం



**ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ నవంబర్ 11 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని వెల్గనూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా గత 8 సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళు తున్న సత్తయ్య ని వెల్గనూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గోపతి రాజయ్య ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా గోపతి రాజయ్య మాట్లాడుతూ... సత్తయ్య సార్ పంచాయతీ కార్యదర్శి గత 8 సంవత్సరాలు వెల్గనూరు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజలకు ఎన్నో సేవలు అందించారు.వారి సేవ మేము ఎప్పటికీ మరువలేము,బదిలీపై వెళ్తున్న సత్తయ్యకు మా గ్రామం తరపున సేవలు చేసినందుకు ఎందుకనో వారికి మా గ్రామం రుణపడి ఉంటుందని తెలిపారు.రాబోయే రోజుల్లో వారు మళ్లీ ఉన్నంత పదవి తీసుకొని మా గ్రామానికి సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండారు మల్లేష్,మాజీ మాజీ ఎంపీటీసీ చుంచు లక్ష్మనారాయణ ,తాజా మాజీ సర్పంచ్ బిల్లకూరి శంకరయ్య, మాజీ సర్పంచులు లింగాల తిరుపతి, కొప్పుల మల్లేష్, తాజా మాజీ ఉప సర్పంచ్ కంద్రపు లక్ష్మణ్ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, సత్తయ్య,కారుబారి శ్రీనివాస్,తులసి గడ్డం లక్ష్మణ్,గౌరీశెట్టి సంతోష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ అసిస్టెంట్ సురేష్ కు శ్రద్ధాంజలి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

**నవంబర్ 11:** సహ ఉద్యోగి సురేష్ కు శ్రద్ధాంజలి ఘటించిన మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ స్టాఫ్ మరియు అదనపు కలెక్టర్ రెవిన్యూ విజయేందర్ రెడ్డి ఈ రోజు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో మత్స్య శాఖ లో జూనియర్ అసిస్టెంట్ గ పని చేస్తున్న సురేష్ నిన్న సాయంత్రం మరణించడం జరిగినందున, ఆయనకి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏ.ఓ.రామ్ మోహన్ మాట్లాడుతూ, సురేష్ చాల మంచి వ్యక్తి అని తమ వృత్తి పట్ల మంచి పేరు సంపాదించుకున్నడు, అలాగే మన అందరం కూడా తమ తమ వ్యక్తిగత ఇబ్బందులు ఎన్ని ఉన్న ఉద్యోగంలో ఒత్తిడి ఉన్న,ఎవరికీ వారు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎప్పటికప్పుడు హెల్త్ చెకప్ చేపించుకొని జాగ్రత్తగా ఉండాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో డి ఎం సివిల్ సుప్లిఎస్ ఎల్ సుగుణ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలనా అబుల్ కలాం ఆజాద్ కు చంద్రబాబు నివాళులు

అమరావతి దేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధులు, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతి సందర్భంగా పుష్పాంజలి ఘటించిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్. ప్రసన్న కుమార్, అసెంబ్లీ సిబ్బంది తదితరులు..

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

## ఎస్ ఎస్ యువసేన, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి




**ప్రజా బలం ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 11:** యువతతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎస్ ఎస్ యువసేన, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి సూచించారు. నాచారం వైజయంతి వద్ద సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో ఓటు నమోదు, సవరణలు సంబంధించి ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో కీలకమైందని, ప్రతీ ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకొని మంచి ప్రజా నాయకులను ఎన్నుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని పేర్కొన్నారు.

జి కృష్ణా రెడ్డి, ఎం రాజా రెడ్డి, ప్రకాష్ రెడ్డి, రమాకాంత్ లోకే, లోకేందర్ రెడ్డి, శంకర్, రమేష్ పటేల్, లక్ష్మా రెడ్డి, వి వీరేంద్ర, కృష్ణ కిషోర్ రెడ్డి, అబ్దుల్ కుదూస్ ఖాన్, మధు ముదిరాజ్, సునీల్ రెడ్డి, విజయ్ కుమార్ సింగ్, గురు, షబ్బీర్, కరుణాకర్, సాయి చంద్, శ్రీధర్, సురేందర్, ఆలేటి శ్రీకాంత్, వివాన్ ఆకాష్, సయ్యద్ ఫరూక్ నవాబ్ ఈ కార్యక్రమంలో పాల్గోనడం జరిగింది

# పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం

## -కార్మెల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫాదర్ రెక్స్





**ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ నవంబర్ 11:** కార్మెల్ హై స్కూల్ లో చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాలకు సేవ చేయడం అభినందనీయమని కార్మెల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫాదర్ రెక్స్ అన్నారు. మందమర్రి పట్టణంలోని కార్మెల్ హై స్కూల్ లో విద్యనభ్యసించిన 1998 - 99 బ్యాచ్ ఇంగ్లీష్ మీడియం పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ సందర్భంగా 8 లక్షలతో కంప్యూటర్ ల్యాబ్ ను పాఠశాలలో ఏర్పాటు చేయగా ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మెల్ స్కూలు లో విద్యనభ్యసించిన 1998 - 99 బ్యాచ్ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నతంగా ఎదిగి ఉద్యోగాలలో స్థిరపడినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వారంతా చిన్నతనంలో చదువుకున్న స్కూల్ కి ఏదో ఒకటి చేయాలని మంచి మనసుతో పూర్వ విద్యార్థులు ఇప్పుడు ఉన్న విద్యార్థులకు కంప్యూటర్లో మంచి చదువును విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో ఈ కంప్యూటర్ ల్యాబ్ ని అందించినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. స్కూల్ నుంచి వెళ్లిన విద్యార్థులు వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఇలాంటి సామాజిక కార్యక్రమాలు ఎన్నో చేపట్టాలని కోరారు.

# జిల్లా యువత కొరకు నూతన శిక్షణ కేంద్రం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 11 మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగ యువత కొరకు నూతన ఉపాధి కల్పన,శిక్షణ శాఖ అధునాతన శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తో కలిసి నూతన ఉపాధి కల్పన,శిక్షణ శాఖ అధునాతన శిక్షణ కేంద్రం భవన నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నిరుద్యోగ యువతకు పారిశ్రామిక రంగంలో వివిధ రకాల కోర్సులను అందించి నైపుణ్యత పెంపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్,సంబంధిత అధికారులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత

## అపన్న హస్తం అందించిన వి. మధుసూదన్ రెడ్డి




**ప్రజాబలం మందమర్రి మండల రిపోర్టర్ నవంబర్ 11:** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం మల్కేపల్లి గ్రామంలోని ఆదివాసి తెగకు చెందిన విజయ్ ప్రమాదం జరిగి ఇంటి వద్ద ఉంటున్న ఇతని కుటుంబానికి జిల్లా స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధి లయన్ మధుసూదన్ రెడ్డి చేయూతనందించారు. విజయ్ బీఎస్సీ చదువుతున్న సమయంలో పాఠశాల బిల్డింగ్ పైన నిద్రిస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి వెన్నెముకకు గాయం కాగా గాంధీ ఆస్పత్రిలో శస్త్ర చికిత్స పొందాడు. అనంతరం మంచానికే పరిమితమై భోజనానికి కూడా ఇబ్బంది పడుతున్నా విషయాన్ని తెలుసుకున్న లయన్ మధుసూదన్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించిన రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను వారి తల్లిదండ్రులకు అందజేశారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ మంచిర్యాల అధ్యక్షులు లయన్ బాలమోహన్, సీనియర్ లయన్ మెంబర్స్ లయన్ కొత్త సురేందర్, లయన్ ఎస్. నాగేందర్, లయన్ రామాంజనేయులు, పెద్దనపల్లి మాజీ సర్పంచ్ లయన్ వేముల కృష్ణ లు పాల్గొన్నారు.

# ముగిసిన జోనల్ స్థాయి వాలీబాల్ పోటీలు

## మొదటి బహుమతి ఆదిలాబాద్

## రెండవ బహుమతి మంచిర్యాల



**ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ నవంబర్ 11 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని తాళ్లపేట జడ్పి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జోనల్ స్థాయి వాలీబాల్ పోటీల్లో అత్యద్భుతంగా రాణించి ఆదిలాబాద్ జట్టు మొదటి బహుమతి,రెండవ బహుమతి మంచిర్యాల జట్టు విజయం సాధించిన జట్లకు బహుమతి ప్రదానం చేశారు.అలాగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ వైస్ ఎంపిపి ఆకుల రాజేందర్,మాజీ ఉప సర్పంచ్ పుట్టపాక తిరుపతి,ఎస్ జీ ఎఫ్ కన్వీనర్ ఫణిరాజా, టోర్నీ కన్వీనర్ సిరంగి సుదర్శన్,పీడీ రోజావర కుమారి ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మర్సుకొల్ల లచ్చు పటేల్,మాడదయాకర్,కంది రవి,ఇమ్రాన్ ఖాన్, బోడకుంట మహేష్,ఆఫ్రోజ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం జోనల్ లెవెల్ క్రీడలు ప్రారంభం

## గురుకులాల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తుందని

## గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి








**ప్రజాబలం లక్షెట్టిపేట మండల రిపోర్టర్ నవంబర్ 11 :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయము లక్షెట్టిపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నదని ఇందులో భాగంగానే మంచిర్యాలలో స్టేడియం నిర్మాణానికి ఎమ్మెల్యే కృషి చేయడం జరుగుతుందని, గురుకుల పాఠశాలలో క్రీడల కోసం తమ ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నదని..గురుకులాల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నదని, ఇందులో భాగంగా ఇటీవలనే లక్షెట్టిపేట పరిసరాలలో సమీకృత గురుకుల విద్యాలయానికి ప్రారంభోత్సవం చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి పేర్కొన్నారు. సోమవారం లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ గురుకులంలో సోమవారం రోజున అట్టహాసంగా ప్రారంభమైన పదవ జోనల్ లెవెల్ కాలేశ్వరం జోన్ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన కార్పొరేషన్ చైర్మన్ కొట్నాక తిరుపతి ముఖ్యఅతిథిగా హాజరైనారు లక్షెట్టిపేట గురుకుల కళాశాలలో నేటి నుండి నాలుగు రోజులపాటు జరగనున్న జోనల్ లెవెల్ క్రీడా పోటీలను ఒలింపిక్ క్రీడాజ్యోతి వెలిగించడంతో ముఖ్య అతిథి ప్రారంభించారు.విశిష్ట అతిథులుగా వచ్చిన మునిసిపల్ చైర్మన్ నల్మస్ కాంతయ్య ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన బియ్యాల తిరుపతి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి, స్థానిక వార్డు కౌన్సిలర్ రాందేని సత్తెమ్మ ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ రాందేని పెద్ద వెంకటేష్ పేరెంట్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్,విజయ్, తిరుపతి,సరిత,అఖిలింగన్న,మురళిమహేందర్, కమలాకర్,ఇతర పేరెంట్ కమిటీ సభ్యులు, నాయకులు పెరుగు తిరుపతి,హాజరైనారు. కళాశాల ప్రిన్సిపల్ కె రమా కల్యాణి అధ్యక్షతన జరిగిన క్రీడా పోటీల ప్రారంభోత్సవ వేడుకలలో జోనల్ ఆఫీసర్ హెచ్ అరుణ కుమారి,డి సి వో లు నాగేశ్వర రావు, దేవసేన ప్రిన్సిపల్స్ గిరిజ,శారద,యుగంధర లక్ష్మి,బీ.రమేష్ బాబు కె.మోహన్,వి.సంతోష్,పి ఆర్ నిరుపమ బివి ప్రేమ రాణి,రమాదేవి,రేణుకహాజరైనారు.అతిథుల ఆహ్వానముతో ప్రారంభమైన కార్యక్రమము దీపారాధన,వందేమాతరం గీతాలాపన,రాష్ట్ర ప్రభుత్వ కళాకారుల స్వేచ్ఛ గేయం - గీతాలాపన15 పాఠశాలల విద్యార్థుల యొక్క మార్చ్ ఫాస్ట్-గౌరవ వందనం,విశిష్ట అతిథిలచే నిర్వహించబడిన ఒలింపిక్ జ్యోతి ప్రజ్వలన,క్రీడా పోటీలను ప్రారంభిస్తున్నట్టుగా డిక్లరేషన్ జోనల్ స్పోర్ట్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లిక రిపోర్టు,ప్రిన్సిపల్ కె రమా కళ్యాణి పాఠశాల రిపోర్టు, ముఖ్య అతిథుల సత్కారము.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... కార్యక్రమాలతో ఈనాటి వేడుకలు కొనసాగినవి. కాళేశ్వరం జోన్ లోని పెద్దపల్లి,భూపాలపల్లి, ములుగు,మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలలోని15 పాఠశాలల నుండి నుండి వచ్చిన 1275 మంది క్రీడాకారులు,సుమారు 30 మంది పీడీలు పాల్గొన్న జోనల్ లెవెల్ క్రీడా పోటీలకు ఆతిథ్య పాఠశాల అన్ని రకాలైనటువంటి ఏర్పాట్లను చేయడం జరిగింది.కళాశాల వైస్ ప్రిన్సిపల్ కే మహేశ్వర్ రావు,జూనియర్ వైస్ ప్రిన్సిపల్ కె శ్రీలత,ఓవరాల్ స్పోర్ట్స్ ఇన్చార్జి,సట్ల శంకర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం మల్లిక,గురుకుల కళాశాల పిడి రమాదేవి పి ఈ టి మమత ఈ ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఆటల సమయంలో విద్యార్థినులకు అవసరమైన ప్రథమ చికిత్స అందించడానికి ప్రత్యేకమైన వైద్య బృందాలను కూడా ఈ సందర్భంగా ఏర్పాటు చేశారు.సోమవారం రోజు నుండి 14 వ తారీకు వరకు అండర్ 14 అండర్ 17 అండర్ 19 విభాగాలకు సంబంధించిన పది రకాలైన ఆటల పోటీలను నిర్వహించనున్నట్టు ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాందేని చిన్న వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిని కఠినంగా శిక్షించాలి

## అర్హులైన పేదలకు ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వాలి

## కోనో కార్పస్ చెట్లను తొలగించాలి

## సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం






**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి నవంబర్** పేరుకే స్మార్ట్ సిటీగా ఉన్న కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో అనేక సమస్యలు ఉన్నాయని స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలోని డివైడర్లలో పెట్టిన కోనో కార్పస్ చెట్ల మూలంగా శ్వాసకోశ వ్యాధులు ప్రభలు తాయని క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని జీవశాస్త్ర నిపుణులు హెచ్చరిస్తున్నప్పటికీ చెట్లను తొలగించకపోవడం సిగ్గుచేటు అన్నారు. నగరంలో వీధి కుక్కలు కోతులు పందుల బెడద విపరీతంగా ఉందని పలుమార్లు మున్సిపల్ మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని అయినప్పటికీ చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా వీధి కుక్కలు, కోతులను నియంత్రించాలని అన్నారు. గత 20 సంవత్సరాల నుండి కరీంనగర్ పట్టణంలో డంపింగ్ యార్డ్ వర్షానికి నానుతూ నగర ప్రజలకు దుర్వాసన వెదజల్లుతుందని, ఎండాకాలంలో అగ్ని మంటలు లేచి దట్టమైన పొగ విస్తరించడం మూలంగా నగర ప్రజలు శ్వాస పీల్చుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే డంపింగ్ యార్డ్ ను ఇతర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ చుట్టుపక్క ప్రాంతాలలోని ప్రభుత్వ శిఖం భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు యదేచ్ఛగా కబ్జాలు చేసి ఆక్రమించుకుంటున్నారని అన్నారు. స్థానిక బొమ్మకల్ శివారులోని గోపాల్ చెరువు శికం భూమి కల్వర్టును కుదించి పర్మినెంట్ కట్టడాలు నిర్మించారని వాటి పైన రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే జరిపించి అక్రమార్కులను కఠినంగా శిక్షించే ప్రభుత్వ భూములను రక్షించాలని అన్నారు. వామపక్షాల ఆధ్వర్యంలో పేదలకు ఇంటి స్థలాలు కావాలని గతంలో గోపాల్ చెరువు లో గుడిసెలు వేస్తే అక్రమ కేసులు బనాయించిన రెవెన్యూ అధికారులు పోలీసులకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి నిర్మించిన ఇండ్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నగరంలో రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్య ఉందని వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. నగర సుందరీకరణ పేరుతో హైలాండ్స్ ను సరైన ప్రణాళిక లేకుండా ఒకసారి కుదించడం, మరోసారి వెడల్పు చేయడం మూలంగా ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని అన్నారు. సుందరీకరణ చేసిన హైలాండ్స్ (కూడలిలా) చుట్టూ రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు కడుతూ వారాల తరబడి ఉంచిన మున్సిపల్ అధికారులు తీయకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా నగర మేయర్ మున్సిపల్ కమిషనర్ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్ కి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు గాజుల కనకరాజు, నాయకులు కొంపెల్లి అరవింద్, కండె రాజు,డబిల్కర్ శ్రీకాంత్, రేణిగుంట అవినాష్,రాము శ్రీనివాస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో అబ్దుల్ కలం అజాద్ గారి జయంతి వేడుకలు



**మెదక్ ప్రజాబలం ప్రతినిధి:** అబ్దుల్ కలం అజాద్ గారి జయంతి వేడుకలు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు క్యాంపు కార్యాలయం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం లో అయన మాట్లాడుతూ అబ్దుల్ కలం అజాద్ గారు భారత స్వాత్రంత్ర ఉద్యమం లో పోరాటం చేసారని, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లో సీనియర్ లీడర్ అని, భారత దేశానికి తొలి కేబినెట్ లో తొలి విద్యా శాఖ మంత్రి గా పనిచేసారు, పేద విద్య తులకు విద్యను అందించాడైనికి ఎడ్యుకేషన్ ఫాండేషన్ స్థాపించడం లో కీలక పాత్ర వహించారు, కాబట్టి అయన పుట్టినరోజు సందర్బంగా ఈ రోజు మనం ఎడ్యుకేషన్ దినం గా జరుపుకొంటామని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమం లో మేకల రవి, అశోక్ రెడ్డి ముజీబ్ సలీం సుఫీ, సిరాజ్ దేవులా నాగిరెడ్డి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి - ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 11 :** ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని ప్రత్యేక అధికారి కృష్ణ ఆదిత్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ లతో కలిసి మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని 5,27 వార్డులలో సర్వే తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ... సామాజిక,ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో భాగంగా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి అయిందని, ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యుల సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్లలో పూర్తి స్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు నిర్ణీత నమూనాలో స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. సర్వే ముందు రోజు ఏ ప్రాంతంలో సర్వే నిర్వహిస్తున్నారో సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని,ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయండి - పోట్ల శ్రీనివాసరావు




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాబలం)** ఖమ్మం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ సాయి గణేష్ నగర్ బాధితులు పోట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ పెంతల మధు రెడ్డి భర్త శోభ రాణి కి శ్రీ సాయి గణేష్ నగర్ నెంబర్ 14 లో షాప్ నిమిత్తము రోడ్ సైడ్ కి షట్టర్ కిరాయికి ఇవ్వడం జరిగిందని . దానిలో వారు గత రెండు సంవత్సరాలు నుండి షాప్ నడుపుకుంటున్నారు 4-07-2024 న పైన కిరాయికి ఉంటున్న రేణుక ఆడుకుంటున్న పిల్లవాణ్ణి పిలిచి కోతులను అల్లించమని కోరింది ఆ పిల్లవాడు 5 ఇంచుల ఐరన్ రాడ్ ను తీసుకువచ్చి కోతులను తరిమే క్రమంలో కరెంటు తీగలకు తగలడంతో ప్రమాదం జరిగిందని అన్నారు వాస్తవానికి కరెంటు తీగలు ఇంటికి దూరంగా ఉన్నాయి . పొడవాటి రాడ్డు తో కొట్టడం ద్వారా ఈ విధంగా జరిగిందని తెలియజేశారు మేము ఆరోజు మహబూబాద్ ఉన్నాము వారి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా బాబు నానమ్మ కోరిక మేరకు మా కాలనీ గ్రూపులో ఒక మెసేజ్ పెట్టి బాబుకు సహాయం అందించ వలసిందిగా కోరినాము దానికి స్పందించిన దాతలు వారికి తోచిన విధంగా సహాయం చేశారు వచ్చిన మొత్తాన్ని బాబు చికిత్స పొందుతున్న హాస్పిటల్ కి వెళ్లి వారికి అందజేయడం జరిగింది, తర్వాత మరల 54000 రూపాయలు కూడా వచ్చాయి దానికి నేను ఒక 50,000 బాబును పిలిచినందుకుగాను రేణుక ఒక లక్ష రూపాయలు కలిపి ఇద్దామని అనుకున్నాము మధు రెడ్డి వాళ్లు మాకు ఆ మొత్తం అవసరం లేదు, మేము కేసు పెట్టుకుంటాము అని తెలిపారు ఇప్పుడు ఏమైందో తెలియదు కానీమా మీద అసత్య ప్రచారాలు చేస్తూ,మాకు ఇబ్బంది కలిగించే విధంగా మా దగ్గర డబ్బులు ఉన్నాయి వాటిని ఇవ్వవలసిందిగా ఒక్కోచోట ఒక్కోరకంగా మాట్లాడుతూ వారు కాలనీ గ్రూపులో 1 లక్ష రూపాయలు ఉన్నాయని , ఏసీపి దగ్గర వెళ్లి 2 లక్షలు అని , సిఐ దగ్గరికి వెళ్లి 5 లక్షలు అని , విలేకరుల సమావేశంలో 10 లక్షలు అని చెప్పి ఈ విధంగా రకరకాలుగా ప్రచారం చేసి మమ్మల్ని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు తరువాత షట్టర్ గురించి మేము కూడా మానవత్వంతో వారి ఆరోగ్య ఆర్థిక పరిస్థితిని అర్థంచేసుకుని రెండు నెలలు ఆగాము ఆ తర్వాత మీరు షాప్ నడుపుతారా లేదా కాళీ చేస్తారా అని అడగగా వారి నుండి ఎటువంటి స్పందన రాలేదు కానీ మాకు జీవనాధారం ఆ షట్టర్ అలాగే నా భార్య ఆరోగ్య పరిస్థితి కూడా బాగాలేదు స్టెంత్ వేశారు వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్నామని వారికి పలుమార్లు చెప్పిన కానీ ఎటువంటి స్పందన లేదు . కావున మూడు రోజుల క్రితం వారికి తెలియజేసే సామాన్లు బయట పెట్టడం జరిగింది . వాటిలో 20 తుళ్లల్లో బంగారం ఉందని పోయిందని అబద్ధాలు చెబుతున్నారు . కొందరి వ్యక్తుల ప్రోత్సాహంతో నాతో సంబంధం లేని వ్యక్తుల పేర్లను ప్రసావిస్తూ మా పరువు ప్రతిష్టకు బంగం కలిగే విధంగా చేస్తున్నారని న్యాయ స్థానానికి వెళ్లి చట్టపరంగా వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 11 :** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కోటపల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన చల్ల సత్తయ్య తనకు ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూమిని తనకు తెలియకుండా అక్రమంగా పట్టా మార్చుకుని రుణమాఫీ పొందిన విషయంపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.నెన్నెల మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన దుగుట వెంకట స్వామి తనకు గ్రామ శివారులో భూమి ఉందని, కొంతమంది అక్రమంగా తప్పుడు పత్రాలు సృష్టించి రైతుబంధు డబ్బులు పొందారని, ఈ విషయంపై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలానికి చెందిన వసుంధర మండల సమాఖ్య సభ్యులు జన్నారం ఆర్.టి.సి.బస్టాండ్ సమీపంలో గల ప్రభుత్వ భూమిలో అమ్మ క్యాంటీన్ నిర్వహించుకునేందుకు అనుమతించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం లంబడితండా (కె) గ్రామానికి చెందిన బానోత్ ఈశ్వరి, కున్నోత్ మోతి, అజ్మీర రాజిలి,అజ్మీర జమున తమకు బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి శివారులో భూమి ఉందని,కె.కె. 2 ఓపెన్ కాస్ట్ సర్వే సమయంలో తమ భూమి సర్వే చేయలేదని, ప్రస్తుతం సింగరేణి సంస్థ పైప్లైన్ వేయడంతో పంట నష్టం జరుగుతుందని, ఈ విషయమై తగు విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన ముత్యం మొగిలి తాను రిజిస్టర్ డాక్యుమెంట్ ద్వారా కొనుగోలు చేసిన భూమి ధరణి పోర్టల్లో తనకు విక్రయించిన వారి పేరిట చూపుతోందని,దీనిని అవకాశంగా తీసుకొని అతని కుమారుడు విరాసత్ చేయించుకున్నారని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. పి.డి.ఎస్.యు. విద్యార్థి సంఘం ప్రతినిధులు వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు, వార్డెన్లకు బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు





**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** భారతరత్న,కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్,అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఇతర జిల్లా అధికారులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.దేశానికి అందించిన సేవలను వక్తలు గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,దేశ విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. 11 ఏళ్లు విద్యాశాఖ మంత్రిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించి,జాతీయ విద్యా విధానం అమలు చేశారన్నారు. రచయితగా,కవిగా, తత్వవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా అనేక సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అబుల్ కలాం ఆజాద్ అని కీర్తించారు. ఆయన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలను సైతం ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. మహనీయుల జయంతి,వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ద్వారా భవిష్యత్ తరాలకు మహనీయుల చరిత్రను అందించిన వారిమవుతామన్నారు. సేవలకు గుర్తింపుగా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రతీ సంవత్సరం నవంబర్ 11వ తేదీన ప్రభుత్వం జాతీయ విద్యా దినోత్సవం నిర్వహిస్తోందని అన్నారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా జిల్లాలోని పాఠశాలల్లో వ్యాసరచన,క్విజ్ పోటీలు నిర్వహించడంతోపాటు విజేతలకు బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ పథకాలను మైనార్టీలు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్,సిపిఓ జీవరత్నం,జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రాంగోపాల్,మెప్మా పీడీ సుభాష్, మైనారిటీ సంఘాల నాయకులు, అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 11 :** భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగంలో ఎన్నో వినూత్న ఆవిష్కరణలతో విద్యాభివృద్ధికి కృషి చేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరితో కలిసి హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...దేశ విద్యా వ్యవస్థకు ఆజాద్ అందించిన సేవలను గౌరవించుకుంటూ ఆజాద్ జయంతి రోజున జాతీయ విద్యా దినోత్సవం, జాతీయ మైనార్టీ దినోత్సవాలను జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యావ్యవస్థను పటిష్టం చేస్తూ ఐ.ఐ.టి.లు, పాఠశాలలు, విశ్వవిద్యాలయాల స్థాపనకు విశేష కృషి చేశారని,జాతిపిత మహాత్మాగాంధీ వెంట నడిచిన ముఖ్యులలో ఒకరైన ఆజాద్ 35 సంవత్సరాల వయస్సులోనే ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పదవి నిర్వహించారని అన్నారు.హిందూ-ముస్లిం మధ్య శాంతియుతంగా ఒకతాటిపైకి తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించారని అన్నారు.మహనీయుల ఆచరించి చూపిన సన్మార్గాలను యువత అనుసరిస్తూ దేశాభివృద్ధికి దోహదపడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com